RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,277 | పేజీలు -12 | ఆదివారం - 01 - నవంబర్ - 2026 | వెల రూ.2/-

తెలంగాణకు ఐదు రోజుల వర్ష సూచన.. పలు జిల్లాలకు ఎల్లో వార్నింగ్

- అల్పపీడన ప్రభావంతో తెలంగాణలో ఐదు రోజుల వర్ష సూచన
- నేటి నుంచి నవంబర్ 4 వరకు వానలు కురిసే అవకాశం
- హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం

ముంపు లెక్కలు తప్పని, పరిహారం ఇవ్వలేదని ఆక్షేపించారు..

డిసెంబర్ 9లోగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ

- తుమ్మిడిహెట్టి విషయంలో గత ప్రభుత్వం నిబద్ధతతో పనిచేయలేదని మహారాష్ట్ర సీఎం అన్నారు
- 152 మీటర్ల ఎత్తు వల్ల ముంపు, భూ అవసరాలపై తామే సొంతంగా సర్వే చేస్తామని చెప్పారు
- కాళేశ్వరం బరాజ్‌ల పునరుద్ధరణ చేయక తప్పదన్న ముఖ్యమంత్రి
- పోలవరం--బనకచర్ల ప్రాజెక్టుకు అడ్డుడు కేసీఆరే అని ఆరోపణ

న్యూఢిల్లీ: గోదావరి జలాల గరిష్ట వినియోగం లక్ష్యంగా చేపట్టిన తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మాణ విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తీవ్రంగా తప్పుపట్టారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. బరాజ్ నిర్మాణంతో మహారాష్ట్ర ప్రాంతంలో ముంపునకు గురయ్యే భూముల లెక్కలు తప్పని, పరిహారం విషయంలో నిబద్ధతతో మిగతా 2 లో

ప్రభుత్వ బ్యాంకును ప్రైవేటుకు అప్పగిస్తారా? ఐడీబీఐ డీల్‌పై కేటీఆర్ ఫైర్

- బ్యాంకు ఆస్తుల విలువను ఉద్దేశపూర్వకంగా తగ్గిస్తున్నారని ఆరోపణ
- రిజర్వ్ ధర కంటే తక్కువకు బిడ్లు వస్తే నిబంధనలు మార్చడంపై ప్రశ్నలు
- ఉద్యోగుల ఆందోళనలను కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదని మండిపాటు

విద్యార్థినిపై దాడి అమానుషం.. నిందితుడిని వదలొద్దు: పవన్ కల్యాణ్

- రాప్తాడులో విద్యార్థినిపై దాడి ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆవేదన
- నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఆదేశం
- బాధితురాలి ఆరోగ్య పరిస్థితిపై అనంతపురం కలెక్టర్‌తో ఆరా
- విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా

అనంతపురం: అనంతపురం జిల్లా రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన దాడి ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. తరగతి గదిలోకి చొరబడి మిగతా 2 లో



కాంగ్రెస్ హయాంలో పటేల్‌కు దక్కాల్సిన గౌరవం దక్కలేదు.. అమిత్ షా తీవ్ర ఆరోపణలు

- ప్రజల జ్ఞాపకాల నుంచి పటేల్ ను చెరిపేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని ఆరోపణ
- దేశ సమైక్యతకు పటేల్ కృషి చేశారన్న అమిత్ షా
- అవిభాజ్య భారతదేశ నిర్మాణానికి పునాది వేశారని వ్యాఖ్య
- పలువురు నాయకులు కలిసి జీవితకాలంలో సాధించలేని పనులను పటేల్ తక్కువ సమయంలోనే పూర్తి చేశారన్న షా

ఏపీ వ్యాప్తంగా ప్రారంభమైన ఎన్నికల సామగ్రి పంపిణీ.. నేడు పోలింగ్

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డీజీపీ హెచ్చరిక

- మొత్తం 6,669 మంది అభ్యర్థులు బరిలో నిలవగా, 4,372 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు
- నేడు జరగనున్న ఏపీ మున్సిపల్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి
- నవంబర్ 1న పోలింగ్, నవంబర్ 3న ఓట్ల లెక్కింపు
- రాష్ట్రంలోని 13 నగరపాలక సంస్థలు, 87 పురపాలక, నగర పంచాయతీలతో సహా మొత్తం 100 పట్టణ స్థానిక సంస్థల్లో నేడు పోలింగ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. నేడు జరగనున్న పోలింగ్ కోసం ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా నియమించిన పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పంపిణీ కేంద్రాలకు చేరుకుని బ్యాలెట్ బాక్సులు, ఇతర సామగ్రిని అందుకుంటున్నారు. రాష్ట్రంలోని 13 నగరపాలక సంస్థలు, మిగతా 2 లో

ఐదో టీ20కి దినేశ్ కార్తీక్ కొత్త ప్లాన్.. సంజూ, వైభవ్ ఇద్దరికీ చోటు!

- వైభవ్ కోసం సంజూను తప్పించొద్దన్న కార్తీక్
- అభిషేక్‌కు విశ్రాంతినివ్వాలని సూచన
- అక్షర్‌ను కొనసాగించాలని అభిప్రాయం
- అర్ష్‌దీప్‌కు బ్రేక్ ఇవ్వొచ్చని సూచన
- మయాంక్, ప్రిన్స్‌కు అవకాశం కల్పించాలని సలహా

స్థానిక ఎన్నికల్లో చంద్రబాబు దుర్మార్గాలు చేస్తున్నారు: పేర్ని నాని

- మున్సిపల్ ఎన్నికల వేళ అధికార కూటమిపై పేర్ని నాని విమర్శలు
- తప్పుడు మార్గాల్లో ఏకగ్రీవాలు చేసుకుంటున్నారని మండిపాటు
- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శ

ఏపీలో భారీ నుంచి అతి భారీ వర్షాలు

బంగాళాఖాతంలో నేడు సాయంత్రానికి తుపాను..



- బంగాళాఖాతంలో మరింత బలపడిన అల్పపీడనం
- నేడు తుపానుగా మారే అవకాశం
- సోమ, మంగళవారాల్లో ఏపీలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు
- తీరం వెంబడి బలమైన ఈదురు గాలులు వీచే సూచన
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని ప్రభుత్వ హెచ్చరిక

ఇస్రో శాస్త్రవేత్తలకు జగన్ అభినందనలు

- జీఎస్ఎల్వీ-ఎఫ్18 ప్రయోగం విజయవంతం కావడంపై ఇస్రోకు జగన్ అభినందనలు
- ఇది దేశ స్వావలంబనను బలోపేతం చేసే విజయమని వ్యాఖ్య
- ఇస్రో శాస్త్రవేత్తల కృషి, మేధస్సు దేశానికి గర్వకారణమని ప్రశంస

ఎల్‌నినో ఎఫెక్ట్.. తాగునీటి కోసం రూ.120 కోట్లు..

మంత్రి సీతక్క కీలక నిర్ణయం

- ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు
- నాలుగు జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయానికి రూ.120 కోట్లు
- ఇతర జిల్లాలకు ఒక్కోటి రూ.కోటి చొప్పున నిధులు
- బోరుబావులు, ట్యాంకర్లతో నీటి సరఫరాకు ఏర్పాట్లు
- స్థానిక నీటి వనరులను అందుబాటులో ఉంచాలని ఆదేశం

హైదరాబాద్: ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ప్రత్యామ్నాయ మిగతా 2 లో

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

కాంగ్రెస్ హయాంలో పటేల్‌కు దక్కాల్సిన గౌరవం దక్కలేదు.. అమిత్ షా తీవ్ర ఆరోపణలు

ఢిల్లీ: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌కు దక్కాల్సిన గౌరవం కాంగ్రెస్ పాలనలో లభించలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఆయనను పక్కనపెట్టి, ప్రజల జ్ఞాపకాల నుంచి చెరిపేసేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రయత్నించిందని ఆరోపించారు. పటేల్ 151వ జయంతి సందర్భంగా శనివారం ఢిల్లీలో నిర్వహించిన 'ఏక్తా రన్' కార్యక్రమంలో అమిత్ షా మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సర్దార్ పటేల్ స్మారకంగా ప్రపంచంలోనే ఎత్తైన విగ్రహమైన 'స్టాచ్యూ ఆఫ్ యూనిటీ'ని నిర్మించారని షా గుర్తుచేశారు. ఈ స్మారక నిర్మాణం ద్వారా పటేల్ సేవలు, ఆయన వ్యక్తిత్వాన్ని దేశవ్యాప్తంగా ప్రజలకు పరిచయం చేశారని పేర్కొన్నారు. దేశ సమైక్యతకు పటేల్ చేసిన కృషిని అమిత్ షా ప్రస్తావించారు. కేవలం 1,218 రోజుల్లోనే ఆయన అవిభాజ్య భారతదేశ నిర్మాణానికి పునాది వేశారని అన్నారు. పలువురు నాయకులు కలిసి జీవితకాలంలో సాధించలేని పనులను పటేల్ తక్కువ సమయంలోనే పూర్తి చేశారని వ్యాఖ్యానించారు. దేశాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చేందుకు ప్రజలంతా సహకరించాలని షా పిలుపునిచ్చారు. 2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను పూర్తిగా డ్రగ్స్ రహిత దేశంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. 'నషా ముక్త్ భారత్' సాధనతోనే 'వికసిత్ భారత్' లక్ష్యం దిశగా ముందడుగు వేయగలమని అన్నారు. ఈ ఏడాది మార్చి 31 నాటికి నక్సలిజం నిర్మూలన దిశగా దేశం పురోగతి సాధించిందని పేర్కొన్నారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పటేల్ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు షా చెప్పారు. ఆర్టికల్ 370 రద్దుతో జమ్మూకశ్మీర్ పూర్తిస్థాయిలో భారత్‌లో విలీనమైందని, నక్సలిజం నిర్మూలనకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుందని వివరించారు.

ఇస్రో ప్రయోగం సక్సెస్.. శాస్త్రవేత్తలకు ప్రధాని మోదీ అభినందనలు

ఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఖాతాలో మరో అద్భుత విజయం చేరింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో ఉన్న సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ ద్వారా ఎన్‌వీఎస్-03 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజినీర్ల బృందాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. "జీఎస్ఎల్వీ-ఎఫ్18 ద్వారా ఎన్‌వీఎస్-03 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజినీర్లకు నా అభినందనలు. మన స్వదేశీ నావిగేషన్ వ్యవస్థ 'నావిక్'ను బలోపేతం చేయడంలో ఈ ప్రయోగం ఒక ముఖ్యమైన మైలురాయి" అని ఆయన పేర్కొన్నారు. అత్యాధునిక సామర్థ్యాలతో కూడిన ఈ ఉపగ్రహం, కీలక సాంకేతికతల్లో దేశ ఆత్మనిర్భరత సాధించేందుకు మరింత దోహదపడుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన నావిగేషన్ సేవలు అందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. మన అంతరిక్ష శాస్త్రవేత్తల అంకితభావం, నైపుణ్యం దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నాయని మోదీ కొనియాడారు. 'నావిగేషన్ విత్ ఇండియన్ కాన్స్టలేషన్' (నావిక్) అనేది భారత్ సొంతంగా అభివృద్ధి చేసుకున్న ప్రాంతీయ నావిగేషన్ వ్యవస్థ. అమెరికాకు చెందిన జీపీఎస్ తరహాలోనే ఇది పనిచేస్తుంది. దేశ భద్రత, రవాణా, విపత్తు నిర్వహణ, పౌర సేవలు వంటి అనేక రంగాల్లో కచ్చితమైన పొజిషనింగ్, టైమింగ్ సేవలను అందించడం దీని లక్ష్యం. ప్రస్తుతం ప్రయోగించిన ఎన్‌వీఎస్-03, నావిక్ కోసం రూపొందించిన రెండో తరం ఉపగ్రహాల్లో ఒకటి. ఇది నావిక్ వ్యవస్థకు మరింత శక్తిని అందించి, దాని సేవలను మరింత విస్తృతం చేయనుంది. ఈ ఉపగ్రహాల్లో స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన అటామిక్ క్లాక్ ఉండటం విశేషం. ఈ విజయంతో అంతరిక్ష రంగంలో స్వావలంబన దిశగా భారత్ మరో కీలక ముందడుగు వేసినట్లయింది.

ఉన్మాది దాడిలో గాయపడిన విద్యార్థిని బెంగళూరు తరలింపు.. గ్రీన్ చానల్ ఏర్పాటుకు లోకేశ్ చొరవ

అమరావతి: అనంతపురం జిల్లా రాప్తాడులోని జడ్పీ హైస్కూల్‌లో ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన పదో తరగతి విద్యార్థినిని మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించారు. రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక చొరవతో ఈ ఏర్పాట్లు చకచకా జరిగాయి. బాలికను బెంగళూరులోని ప్రఖ్యాత మణిపాల్ ఆస్పత్రిలో చేర్పించి, అత్యుత్తమ వైద్యం అందించాలని మంత్రి ఆదేశించారు. విషయం తెలిసిన వెంటనే స్పందించిన మంత్రి లోకేశ్, విద్యార్థినిని బెంగళూరు తరలించడానికి ముందే మణిపాల్ ఆసుపత్రి ఉన్నతస్థాయి వైద్యులతో ఫోన్‌లో మాట్లాడారు. బాలిక ఆరోగ్య పరిస్థితిని వివరించి, సాధ్యమైనంత ఉత్తమమైన చికిత్స అందించాలని వారిని కోరారు. అంతేకాకుండా, అంబులెన్స్ వేగంగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా ఆసుపత్రికి చేరుకునేందుకు వీలుగా గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయాలని కర్ణాటక ప్రభుత్వంతో మంత్రి లోకేశ్ నేరుగా సంప్రదింపులు జరిపారు. దాడి ఘటన తెలిసిన క్షణం నుంచే మంత్రి లోకేశ్.. పోలీసు, విద్య, జిల్లా అధికార యంత్రాంగాలను అప్రమత్తం చేశారు. ప్రతిక్షణం అధికారులతో మాట్లాడుతూ పరిస్థితిని సమీక్షించారు. బాధితురాలికి మెరుగైన వైద్య సహాయం అందించడంలో ఏమాత్రం జాప్యం జరగకుండా అన్ని యంత్రాంగాలు, వైద్యులతో సమన్వయం చేసుకుంటూ బెంగళూరు తరలింపు ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ప్రభుత్వ బ్యాంకును ప్రైవేటుకు అప్పగిస్తారా? ఐడీబీఐ డీల్‌పై కేటీఆర్ ఫైర్

హైదరాబాద్: ఐడీబీఐ బ్యాంకు ప్రైవేటీకరణ ప్రతిపాదనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులు జాతి సంపదని, వాటి విలువను ఉద్దేశపూర్వకంగా తక్కువ చేసి అమ్మజూపడంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పలు కీలక ప్రశ్నలు సంధించారు. "ఐడీబీఐ బ్యాంకు విలువను తక్కువగా అంచనా వేస్తున్నారనే నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. రిజర్వ్ ధర కంటే తక్కువకు బిడ్లు వచ్చినప్పుడు నిబంధనలు, మదింపు పద్ధతులను ఎందుకు మార్చారు? ఐడీబీఐ ఉద్యోగులు లేవనెత్తుతున్న ఆందోళనలను ఎందుకు పట్టించుకోవడం లేదు?" అని కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రధాన నగరాల్లో బ్యాంకుకు అత్యంత విలువైన భూములు, స్థిరాస్తులు ఉన్నాయని, వాటి విలువను సరిగ్గా లెక్కించారా? లేదా? అని నిలదీశారు. "ప్రతిష్ఠాత్మకమైన ప్రభుత్వ రంగ బ్యాంకును ప్రైవేటుపరం చేసే ముందు కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు స్పష్టమైన సమాధానాలు చెప్పాలి. ఇంత తొందర ఎందుకు?" అని ఆయన అన్నారు.

స్టార్‌లింక్ నియంత్రణ మస్క్ చేతుల్లో ఉండకూడదు.. నోబెల్ గ్రహీత కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: ప్రపంచ కుబేరుడు, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ చేతుల్లో ఉన్న స్టార్‌లింక్ నియంత్రణను ఆయన నుంచి తప్పించాలని నోబెల్ బహుమతి గ్రహీత, ప్రముఖ ఆర్థికవేత్త పాల్ క్రుగ్‌మన్ అభిప్రాయపడ్డారు. ఓ ప్రైవేటు వ్యక్తి నిర్ణయాలు ఓ దేశ భద్రతపై ప్రభావం చూపే స్థాయిలో ఉండకూడదని స్పష్టం చేశారు. స్టార్‌లింక్ ఇప్పుడు కేవలం ఇంటర్నెట్ సేవ మాత్రమే కాదని, యుద్ధంలో కీలకమైన సైనిక సాంకేతిక వ్యవస్థగా మారిందని పేర్కొన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో స్టార్‌లింక్ సేవల ప్రాధాన్యంపై వాల్‌స్ట్రీట్ జర్నల్ ప్రచురించిన కథనం నేపథ్యంలో క్రుగ్‌మన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ సైన్యం స్టార్‌లింక్ సేవలను ఎప్పుడు? ఎలా? ఉపయోగించాలనే విషయంలో మస్క్ తీసుకునే నిర్ణయాలు యుద్ధంపై నేరుగా ప్రభావం చూపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి కీలక నిర్ణయాలు వ్యాపారవేత్తల చేతుల్లో కాకుండా ప్రభుత్వాల పరిధిలో ఉండాలని పేర్కొన్నారు. 2022లో రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేసిన తర్వాత అక్కడి కమ్యూనికేషన్ వ్యవస్థలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆ సమయంలో స్టార్‌లింక్ ద్వారా ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యుత్ కేంద్రాలకు ఇంటర్నెట్ సదుపాయం అందింది. ఆ తర్వాత ఉక్రెయిన్ సైన్యం డ్రోన్ల నిర్వహణకు, యుద్ధరంగంలో సమాచార మార్పిడికి ఈ వ్యవస్థను ఉపయోగించడం ప్రారంభించింది. దీంతో స్టార్‌లింక్ ఉక్రెయిన్ రక్షణలో కీలక పాత్ర పోషిస్తోంది. అయితే, స్టార్‌లింక్‌ను ప్రమాదకర దాడుల కోసం ఉపయోగించడానికి అనుమతి లేదని మస్క్ వాదిస్తున్నారు. ఉక్రెయిన్ సైన్యం సేవా నిబంధనలను ఉల్లంఘించి దాడులకు ఉపయోగిస్తోందని ఆరోపించారు. పౌర అవసరాల కోసం అందించే స్టార్‌లింక్, సైనిక అవసరాల కోసం రూపొందించిన స్టార్‌షీల్డ్ వేర్వేరు సేవలని కూడా ఆయన స్పష్టం చేశారు. స్టార్‌షీల్డ్ వినియోగంపై అమెరికా ప్రభుత్వానిదే నియంత్రణ అని పేర్కొన్నారు. ఉక్రెయిన్ సైన్యం స్టార్‌లింక్‌పై అధికంగా ఆధారపడటం ఆ దేశానికి బలంతో పాటు బలహీనతగా కూడా మారిందని క్రుగ్‌మన్ అభిప్రాయపడ్డారు. జాతీయ భద్రతకు కీలకమైన వ్యవస్థపై నిర్ణయాధికారం ఒక్క వ్యక్తి చేతుల్లో ఉండటం సరికాదని, ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని సూచించారు.

రాప్తాడు ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి.. కఠిన చర్యలకు ఆదేశం



అమరావతి: అనంతపురం జిల్లా రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన అమానుష దాడి పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. తరగతి గదిలోనే ఓ ఉన్మాది రంపంతో బాలికపై దాడికి పాల్పడటం అత్యంత దారుణమని అన్నారు. ఈ ఘటన తెలిసిన వెంటనే ఆయన అధికారులతో మాట్లాడారు. దాడిలో తీవ్రంగా గాయపడిన విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని, ఆమెకు అందుతున్న చికిత్స వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించారు. ఈ అమానుష ఘటనకు పాల్పడిన నిందితుడిని తక్షణమే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, నిందితుడికి చట్టపరంగా కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ముంపు లెక్కలు తప్పని, పరిహారం ఇవ్వలేదని ఆక్షేపించారు..

న్యూఢిల్లీ: గోదావరి జలాల గరిష్ఠ వినియోగం లక్ష్యంగా చేపట్టిన తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మాణ విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తీవ్రంగా తప్పుపట్టారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. బరాజ్ నిర్మాణంతో మహారాష్ట్ర ప్రాంతంలో ముంపునకు గురయ్యే భూముల లెక్కలు తప్పని, పరిహారం విషయంలో నిబద్ధతతో వ్యవహరించలేదని ఆక్షేపించారని తెలిపారు. 'గత ప్రభుత్వం 148 మీటర్ల ఎత్తులో బరాజ్ నిర్మాణానికి చేసుకున్న ఒప్పందం విషయంలో ఉల్లంఘనలున్నాయి. తెలంగాణ సర్వే చేసి నిర్మాణానికి అవసరం ఉంటుందని తెలిపిన భూసేకరణ, తదనంతరం మా పరిశీలనలో పెరిగింది. ముంపునకు గురయ్యే భూమికి ఇస్తామని చెప్పిన పరిహారాన్ని గత ప్రభుత్వం చెల్లించలేదు. పరిహారం విషయంలో నిబద్ధతతో వ్యవహరించలేదు. ఒప్పందాల అమలు విషయంలో తెలంగాణ ట్రాక్ రికార్డు అంత బాగాలేదు అని ఫడ్నవీస్ నాతో అన్నారు..' అని ముఖ్యమంత్రి వివరించారు. శుక్రవారం ఢిల్లీలో ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి, కృష్ణా నదీ జలాల వినియోగం విషయంలో తీసుకుంటున్న చర్యలు, ఇటీవల మహారాష్ట్ర ముఖ్యమంత్రితో జరిపిన చర్చల సారాంశాన్ని వివరించారు.

'తుమ్మిడిహెట్టి బరాజ్‌ని 152 మీటర్ల ఎత్తుతో చేపడితే తెలంగాణకు ఒనగూరే ప్రయోజనాలను ఫడ్నవీస్‌కు వివరించా. 148 మీటర్ల ఎత్తుపై గతంలో చేసుకున్న ఒప్పందాలను పునఃపరిశీలించేందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. గోదావరి నీటి వినియోగానికి సానుకూలత తెలిపారు. అయితే 152 మీటర్ల ఎత్తులో ఉండే ముంపు, నీటి లభ్యత అంశాలపై తామే స్వయంగా సర్వే నిర్వహిస్తామని అన్నారు.

గత ప్రభుత్వం సమర్పించిన భూ సర్వే వివరాలు తప్పులతడకగా ఉన్నందున భూముల ముంపుపై మేమే సొంతంగా సర్వే నిర్వహిస్తామని, తెలంగాణ చెబుతున్న అంశాలపై నిజ నిర్ధారణ నివేదికలు తామే తయారు చేస్తామని, పరిహారం లెక్కలు తామే తేలుస్తామని ఫడ్నవీస్ చెప్పారు. తుమ్మిడిహెట్టి నిర్మాణం చేయాలన్న ఉద్దేశమే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేదు. అందుకే పదేళ్లు గాలికొదిలేశారు. మేము మాత్రం తుమ్మిడిహెట్టి నిర్మాణానికి నిబద్ధతతో ఉన్నాం. మహారాష్ట్రతో అంగీకారం కుదిరాక గోదావరి నీటిని నేరుగా ఎల్లంపల్లికి తరలించాలా? లేక సుందిళ్ళ నుంచి ఎల్లంపల్లికి తరలించాలా? అనేది నిర్ణయిస్తాం..' అని సీఎం చెప్పారు. 'కాళేశ్వరం బరాజ్‌ల పునరుద్ధరణ విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి వివక్ష లేదు. ప్రభుత్వ సంపదతో నిర్మించిన బరాజ్‌లను పునరుద్ధరించాల్సిందే. దీనికి మార్గాలు అన్వేషిస్తున్నాం. మేడిగడ్డ సహా మిగతా రెండు బరాజ్‌లు కూడా ప్రమాదకర స్థితిలో ఉన్నాయి. వీటిలో నీటిని నిల్వ చేసే పరిస్థితి లేదు. నిర్మాణం పూర్తయిన ప్రాజెక్టులు అయితే వాటి నిర్వహణ, మరమ్మతుల బాధ్యత కేంద్ర డ్యామ్ సేఫ్టీ అథారిటీ చూసుకుంటుంది. కానీ ఇవి ఇంకా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులే. దీంతో వాటి పునరుద్ధరణ బాధ్యత రాష్ట్రానిదే. అయితే కేంద్ర ఏజెన్సీల సూచనల మేరకు పునరుద్ధరణ విషయంలో ముందుకు వెళతాం. సాంకేతిక నిపుణులు ఇచ్చే సలహాలనే అనుసరిస్తాం.

మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తిపోయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కృత్రిమ కరువును సృష్టిస్తోందని కేటీఆర్, హరీశ్‌రావు ఆరోపిస్తున్నారు. కానీ మేడిగడ్డ బరాజ్‌లో కనీస నీటి నిల్వ ఉంటేనే నీటిని ఎత్తిపోయడానికి సాధ్యమవుతుంది. నీటి ప్రవాహం నుంచి నీళ్లను ఎలా ఎత్తిపోస్తాం? ఒకవేళ మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తిపోసినా అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల్లో నీటిని నిల్వ చేసే పరిస్థితి లేదు. అక్కడి నుంచి నీళ్లు మళ్లీ వెనక్కి వెళ్లాల్సిందే..' అని రేవంత్ ధ్వజమెత్తారు. 'గోదావరి జలాలను ఏపీ ప్రభుత్వం మళ్లించుకుంటోందని, దీనికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమన్న చందంగా కేటీఆర్, హరీశ్ వ్యాఖ్యానిస్తున్నారు. మెడ మీద తలకాయ ఉన్న ఏ రాజకీయ నేతైనా తన సొంత రాష్ట్ర ప్రయోజనాలను పక్కన బెట్టి, పొరుగు రాష్ట్ర ప్రయోజనాలను కాపాడతారా? భద్రాచలం దిగువన లభ్యతగా ఉండే గోదావరి జలాలను మళ్లించుకునేలా పోలవరం--బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆరే. అసెంబ్లీ సాక్షిగా భద్రాచలం దిగువన ఉన్న మిగులు నీటిని వాడుకోమని ఉచిత సలహా చంద్రబాబుకు ఇచ్చింది కేసీఆరే..' అని సీఎం ఆరోపించారు. (అందుకు సంబంధించిన వీడియోను చూపించారు) 'కృష్ణా పరీవాహక ప్రాంతాలకు నీళ్లిచ్చే ప్రాజెక్టులను పదేళ్ల హయాంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా పండబెట్టింది. కల్వకుర్తి, ఎస్ఎల్‌బీసీ, పాలమూరు--రంగారెడ్డి సహా ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలేదు. జూరాల నుంచి నీటిని తీసుకునేలా చేపట్టిన కొడంగల్ ఎత్తిపోతలను రద్దు చేశారు. భూసేకరణకు డబ్బులివ్వకుండా కమీషన్లు వచ్చే పనులను చేశారు. ఓ పక్క రోజుకు 11 టీఎంసీల నీటిని తరలించుకునేలా ఏపీ ప్రాజెక్టులకు అనుమతులిచ్చి, తెలంగాణ ప్రాంతానికి కేసీఆర్ తీరని అన్యాయం చేశారు. నదీ జలాల విషయంలో నాకు రాష్ట్ర ప్రయోజనాలు తప్ప, మిగతా ఏ ప్రయోజనాలూ లేవు. ఎవరి ప్రయోజనాలూ కాపాడాల్సిన అవసరం లేదు..' అని ముఖ్యమంత్రి అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై రేవంత్‌రెడ్డి స్పష్టత ఇచ్చారు. డిసెంబర్9 లోగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు అన్ని చర్యలూ తీసుకుంటామన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలపకుండా జర్నలిస్టులకు వేరుగా భూమిని గుర్తించి, లే అవుట్‌లను సిద్ధం చేయాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఆదేశించారు. కొంగర కలాన్, ఫ్యూచర్ సిటీలో ఎక్కడ భూమి కేటాయించాలన్న దానిపై జర్నలిస్టులతో చర్చించాలని మంత్రికి సూచించారు.

స్థానిక ఎన్నికల్లో చంద్రబాబు దుర్మార్గాలు చేస్తున్నారు

అమరావతి: నేడు మున్సిపల్ ఎన్నికలు జరగనున్న వేళ ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ వాతావరణం వేడెక్కింది. అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఈ క్రమంలో, స్థానిక సంస్థల ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని అధికార కూటమి దుర్మార్గాలకు పాల్పడుతోందని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర ఆరోపణలు చేశారు. మచిలీపట్నంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ... తప్పుడు మార్గాల్లో ఏకగ్రీవాలు సాధించి, కూటమి బలంగా ఉందని చూపించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. "రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది. చంద్రబాబే అన్నీ గెలిచారని బిల్డప్ ఇచ్చుకోవడం కోసమే ఈ దుర్మార్గాలు చేస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు" అని పేర్ని నాని మండిపడ్డారు. బీసీ కుల గణన చేపట్టకుండా, ఓట్లు తక్కువగా ఉన్నాయని చూపిస్తూ రిజర్వేషన్లలో అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. పలు మండలాల్లో దళితులకు ఎంపీపీ సీట్లు రిజర్వ్ చేయలేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల టీడీపీ, వైసీపీ శ్రేణుల మధ్య ఘర్షణలు జరుగుతున్న నేపథ్యంలో పేర్ని నాని వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని వైసీపీ నేతలు అధికార పార్టీపై ఆరోపణలు చేస్తున్నారు. మరోవైపు, వైసీపీ నేతలే హింసను ప్రేరేపిస్తున్నారని టీడీపీ ఎదురుదాడి చేస్తోంది. ఇదిలా ఉండగా, మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఐదో టీ20కి దినేశ్ కార్తీక్ కొత్త ప్లాన్.. సంజూ, వైభవ్ ఇద్దరికీ చోటు!

ఢిల్లీ: న్యూజిలాండ్‌తో ఐదో టీ20లో యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీకి అవకాశం కల్పించేందుకు సంజూ శాంసన్‌ను పక్కన పెట్టాల్సిన అవసరం లేదని భారత మాజీ వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్ సూచించాడు. వైభవ్‌ను ఆడించాలనుకుంటే అభిషేక్ శర్మకు విశ్రాంతినివ్వాలని అభిప్రాయపడ్డాడు. సిరీస్‌ను భారత్ ఇప్పటికే కైవసం చేసుకున్న నేపథ్యంలో ఆటగాళ్లకు విశ్రాంతినిస్తూ జట్టులో మార్పులు చేయవచ్చని పేర్కొన్నాడు. క్రిక్‌బజ్‌తో మాట్లాడుతూ కార్తీక్ ఈ సూచన చేశాడు. "వైభవ్ ఆడాలని అందరూ కోరుకుంటున్నారు. అతడికి అవకాశం ఇవ్వాలంటే అభిషేక్‌కు విశ్రాంతి ఇవ్వాలి. వైభవ్ గురించి చర్చ వచ్చిన ప్రతిసారీ సంజూనే ఎందుకు తప్పించాలి? అభిషేక్‌కు కూడా విశ్రాంతి ఇవ్వొచ్చు. ఇక్కడ కీలకమైన విషయం విశ్రాంతి మాత్రమే" అని కార్తీక్ అన్నాడు. బౌలింగ్ విభాగంలోనూ మార్పులు చేయాలని కార్తీక్ సూచించాడు. అక్షర్ పటేల్‌ను కొనసాగిస్తూ అర్ష్‌దీప్ సింగ్‌కు విశ్రాంతినివ్వవచ్చని చెప్పాడు. అతడి స్థానంలో మయాంక్ యాదవ్, ప్రిన్స్ యాదవ్‌లకు అవకాశం కల్పించవచ్చని అభిప్రాయపడ్డాడు. ఈ సిరీస్‌లో అర్ష్‌దీప్ అద్భుతంగా బౌలింగ్ చేశారని, పరిస్థితులను బట్టి అదనపు స్పిన్నర్‌ను పరీక్షించవచ్చని పేర్కొన్నాడు. గాయంతో ఇషాన్ కిషన్ రెండు, మూడో టీ20లకు దూరం కావడంతో వైభవ్‌కు జట్టులో చోటు దక్కింది. మూడో మ్యాచ్‌లో 19 బంతుల్లో 45 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. ఇషాన్ కోలుకుని తిరిగి రావడంతో నాలుగో టీ20లో వైభవ్‌కు అవకాశం దక్కలేదు. ఐదో టీ20 నవంబర్ 1న హామిల్టన్‌లో జరగనుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 3-1తో ఆధిక్యంలో ఉంది.

ఏపీలో భారీ నుంచి అతి భారీ వర్షాలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు మరో తుపాను ముప్పు పొంచి ఉంది. ఆగ్నేయ బంగాళాఖాతం, దాని పరిసరాల్లోని అండమాన్ సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారింది. ఇది నేడు (ఆదివారం) సాయంత్రానికి తుపానుగా రూపాంతరం చెందే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతున్న ఈ వాయుగుండం, సోమవారం (నవంబర్ 2) సాయంత్రం నాటికి పశ్చిమమధ్య బంగాళాఖాతంలో ఆంధ్రప్రదేశ్ తీరానికి సమీపంలోకి చేరుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా సోమ, మంగళవారాల్లో సెంట్రల్ ఆంధ్రా, రాయలసీమ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు, కొన్నిచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) ప్రజలను అప్రమత్తం చేసింది. తుపాను ప్రభావంతో తీరం వెంబడి గంటకు 45 నుంచి 65 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని, సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని తెలిపింది. అందువల్ల మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ సముద్రంలో వేటకు వెళ్లరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని ఏపీఎస్‌డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు. అధికార యంత్రాంగం అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటోందని, ప్రజలు కూడా ప్రభుత్వ సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

విద్యార్థినిపై దాడి అమానుషం.. నిందితుడిని వదలొద్దు: పవన్ కల్యాణ్

అనంతపురం: అనంతపురం జిల్లా రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన దాడి ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. తరగతి గదిలోకి చొరబడి ఓ ఉన్మాది విద్యార్థినిపై దాడికి పాల్పడటాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, ఇలాంటి అమానుష ఘటనలకు సమాజంలో చోటు లేదని స్పష్టం చేశారు. ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే పవన్ కల్యాణ్.. అనంతపురం జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిందితుడిని తక్షణమే అరెస్టు చేసి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితి గురించి ఆయన ఆరా తీశారు. దాడిలో గాయపడిన విద్యార్థినికి సాధ్యమైనంత మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. అదే ఘటనలో గాయపడిన మరో విద్యార్థినికి కూడా మెరుగైన చికిత్స అందేలా చూడాలని సూచించారు. బాధితురాలి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. ఈ దారుణ ఘటనపై తక్షణమే స్పందించి, కఠినమైన చర్యలకు ఉపక్రమించాలని ఆయన అధికారులకు స్పష్టం చేశారు.

ఇస్రో శాస్త్రవేత్తలకు జగన్ అభినందనలు

అమరావతి: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ ను విజయవంతంగా ప్రయోగించి ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్షలో ప్రవేశపెట్టింది. ఇస్రో ప్రయోగం విజయవంతం కావడంపై వైసీపీ అధినేత జగన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజినీర్లకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఎక్స్ వేదికగా జగన్ స్పందిస్తూ... "ఎన్‌వీఎస్-03 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజినీర్లకు హృదయపూర్వక అభినందనలు. స్వదేశీ నావిగేషన్ వ్యవస్థ 'నావిక్' బలోపేతంలో ఈ ప్రయోగం కీలక మైలురాయి. అత్యాధునిక అంతరిక్ష సాంకేతికతలో దేశ స్వావలంబనను మరింత బలోపేతం చేసే విజయం ఇది" అని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు కీలక సేవలు అందించడంలో ఈ ఉపగ్రహం ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని జగన్ అభిప్రాయపడ్డారు. "ఇస్రో శాస్త్రవేత్తల అంకితభావం, మేధస్సు, నిరంతర కృషి దేశానికే గర్వకారణం" అని ఆయన ప్రశంసించారు. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ ను ప్రయోగించారు. ఎన్‌వీఎస్-03 ఉపగ్రహంతో భారతదేశ నావిగేషన్ వ్యవస్థ మరింత పటిష్ఠం కానుంది.

ఏపీ వ్యాప్తంగా ప్రారంభమైన ఎన్నికల సామగ్రి పంపిణీ.. నేడు పోలింగ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. నేడు జరగనున్న పోలింగ్ కోసం ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా నియమించిన పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పంపిణీ కేంద్రాలకు చేరుకుని బ్యాలెట్ బాక్సులు, ఇతర సామగ్రిని అందుకుంటున్నారు. రాష్ట్రంలోని 13 నగరపాలక సంస్థలు, 87 పురపాలక, నగర పంచాయతీలతో సహా మొత్తం 100 పట్టణ స్థానిక సంస్థల్లో నేడు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. మొత్తం 6,669 మంది అభ్యర్థులు బరిలో నిలవగా, 4,372 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చూసేందుకు 36,351 మంది పోలీసు సిబ్బందితో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇందులో 671 కేంద్రాలను అత్యంత సమస్యాత్మకమైనవిగా, 1,233 కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించి అదనపు భద్రతను కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. "ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించాలని లేదా ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయాలని చూసినా కఠిన చర్యలు తీసుకుంటాం. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి క్షేత్రస్థాయిలో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నాం" అని ఆయన స్పష్టం చేశారు. నవంబర్ 2న అవసరమైన చోట రీ-పోలింగ్ నిర్వహించి, నవంబర్ 3న ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నారు.

ఎల్‌నినో ఎఫెక్ట్.. తాగునీటి కోసం రూ.120 కోట్లు.. మంత్రి సీతక్క కీలక నిర్ణయం

హైదరాబాద్: ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ప్రత్యామ్నాయ తాగునీటి ఏర్పాట్ల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేసింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయ తాగునీటి అవసరాల కోసం రూ.120 కోట్లు కేటాయించినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఇతర జిల్లాల్లో తక్షణ అవసరాల కోసం ఒక్కో జిల్లాకు రూ.కోటి చొప్పున నిధులు ఆమోదించినట్లు తెలిపారు. రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై శనివారం ఉదయం మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటి ఎద్దడి ఎదురయ్యే ప్రాంతాల్లో స్థానిక నీటి వనరులను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట బోరుబావులను అద్దెకు తీసుకోవడంతో పాటు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు రవాణా ఏర్పాట్లు చేయాలని సూచించారు. చేతిపంపులు, సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ నీటి సరఫరా పథకాలు, బావులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ సరఫరాకు అంతరాయం ఏర్పడే గ్రామాలు, భూగర్భ జలాలు అడుగంటిన ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. నీటి పొదుపు, ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇటీవల హైదరాబాద్, మేడ్చల్, ఖమ్మం, యాదాద్రి తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని సీతక్క సూచించారు. తాగునీటి వనరుల వద్ద ఉన్న ఇంకుడు గుంతలు, మ్యాజిక్ పిట్లలోకి నీరు చేరేలా చూడాలని, నిర్మాణంలో ఉన్న పనులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

తెలంగాణకు ఐదు రోజుల వర్ష సూచన.. పలు జిల్లాలకు ఎల్లో వార్నింగ్

హైదరాబాద్: అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో రానున్న ఐదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. నేటి నుంచి నవంబర్ 4వ తేదీ వరకు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో వార్నింగ్ జారీ చేసింది. వాతావరణ శాఖ నివేదిక ప్రకారం, అల్పపీడనం వాయుగుండంగా బలపడి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదులుతోంది. దీని ప్రభావంతో ఈరోజు సాయంత్రం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలతో పాటు యాదాద్రి భువనగిరి, సిద్దిపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. రేపు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు పడతాయని అంచనా వేసింది. ముఖ్యంగా నవంబర్ 2, 3 తేదీల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. నవంబర్ 2న ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల్లో, నవంబర్ 3న నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడతాయని పేర్కొంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు మెరుపుల సమయంలో సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందాలని అధికారులు సూచించారు.

దమ్ముంటే చర్చకు రండి.. ఇండియా కూటమికి అమిత్ షా సవాల్

ఢిల్లీ: ఓటర్ల జాబితా వివాదంపై పార్లమెంటులో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చిద్దామని, దమ్ముంటే రావాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై ఇండియా కూటమి 'పబ్లిక్ ఇంపీచ్‌మెంట్' (ప్రజా అభిశంసన) కార్యక్రమం నిర్వహించ తలపెట్టిన తరుణంలో షా ఈ వ్యాఖ్యలు చేశారు. లక్నోలో జరిగిన ఉత్తరప్రదేశ్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో అమిత్ షా మాట్లాడారు. "రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్‌లకు నేను ఇక్కడి నుంచే సవాల్ విసురుతున్నా. ఈ అంశంపై పార్లమెంటులో చర్చకు బీజేపీ పూర్తి సిద్ధంగా ఉంది. దాచుకోవడానికి మాకేమీ లేదు" అని షా స్పష్టం చేశారు. పార్లమెంటును సజావుగా నడవనీయకుండా రచ్చ చేస్తూ, వీధుల్లో నిరసనలు చేయడానికి ప్రతిపక్షాలు ఇష్టపడుతున్నాయని ఆయన విమర్శించారు. హరియాణా, మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాల్లో బీజేపీ గెలిచిన తర్వాత, ఓటమిని తట్టుకోలేక ప్రతిపక్షాలు అంపైర్‌పైనే ఆరోపణలు చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. మరోవైపు, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై ప్రతీకాత్మక 'ప్రజా అభిశంసన' కార్యక్రమాన్ని ఇండియా కూటమి ఈరోజు (శనివారం) నిర్వహిస్తోంది. వాస్తవానికి శుక్రవారం జరగాల్సి ఉన్నా, ఢిల్లీలో వర్షం కారణంగా ఇది శనివారానికి వాయిదా పడింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో జరగనున్న ఈ కార్యక్రమానికి లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ అధ్యక్షత వహించనున్నారు. ఖర్గే అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టనుండగా, రాహుల్ గాంధీ ముగింపు ప్రసంగం చేస్తారు.

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా నుంచి సుమారు 13 కోట్ల పేర్లను తొలగించారని ప్రతిపక్షాలు తీవ్రంగా ఆరోపిస్తున్నాయి. ఇది 'ఓట్ల దొంగతనమే' అని విమర్శిస్తూ, సీఈసీ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. గతంలో సీఈసీపై అధికారికంగా ఇచ్చిన అభిశంసన నోటీసులను పార్లమెంట్ ఉభయ సభల స్పీకర్లు తిరస్కరించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ కూడా స్పందిస్తూ, ప్రతిపక్షాలు తప్పుడు సమాచారంతో దేశంలో అరాచకాన్ని సృష్టిస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల కమిషన్ స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థ అని, ఎన్నికల సంస్కరణలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్రం చెబుతోంది. ఈ నిరసనల్లో భాగంగా నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో 'చలో ఢిల్లీ' పేరుతో భారీ ర్యాలీ నిర్వహించాలని ఇండియా కూటమి నిర్ణయించింది.

దుబాయ్ పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న జాలిగం రాకేష్‌కు ఘన స్వాగతం

బిజీడిమెట్ల డిపో ఆర్టీసీ కార్మికుల ఆత్మీయ పలకరింపు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 31 (లోకల్ గైడ్ ప్రతినిధి) : దుబాయ్ పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన టీ జి ఎస్ ఆర్ టి సి జీడిమెట్ల డిపో గౌరవ అధ్యక్షుడు జాలిగం రాకేష్‌కు డిపో ఆర్టీసీ కార్మికులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిపోకు చెందిన పలువురు ఆర్టీసీ కార్మికులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్మికులు జాలిగం రాకేష్‌పై తమకున్న అభిమానాన్ని, గౌరవాన్ని వ్యక్తం చేస్తూ ఆత్మీయంగా పలకరించారు. కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడమే తన ప్రధాన లక్ష్యమని జాలిగం రాకేష్ పేర్కొంటున్నారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా వారి వెన్నంటే ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాస్ కుటుంబానికి అండగా నిలిచిన టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ దుర్గం శేఖర్

అదిలాబాద్ జిల్లా లోకల్ గైడ్ అక్టోబర్ 31 : ఆదిలాబాద్: గత నాలుగు నెలలుగా కాలుకు సెప్టిక్ అయి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆదిలాబాద్ పట్టణంలోని సరస్వతి నగర్‌కు చెందిన చెర్లవార్ శ్రీనివాస్‌ను టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ దుర్గం శేఖర్ పరామర్శించారు. ఆదిలాబాద్ పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి లింగంపల్లి నర్సింలు ఈ విషయాన్ని దుర్గం శేఖర్ దృష్టికి తీసుకురావడంతో, ఆయన వెంటనే స్పందించి శ్రీనివాస్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా తన తల్లి దుర్గం చిన్నుబయి జ్ఞాపకార్థంగా కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయం అందజేసి, ఎలాంటి సహాయం అవసరమైనా తన దృష్టికి తీసుకురావాలని భరోసా కల్పించారు. అంతేకాకుండా, శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితి మరియు కుటుంబ ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా తగిన సహాయం అందేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియా ఉ కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ మేకల జితేందర్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి లింగంపల్లి నర్సింలు, నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు దేగం వేణు, నయన్ వాంఖడే, ఆడే రఘు తదితరులు పాల్గొన్నారు.

భూమి.. భుక్తి.. విముక్తి కోసం అమరులైన వీరులకు విప్లవ జోహార్లు!

నవంబర్ 1 నుంచి 9 వరకు గ్రామగ్రామాన అమరవీరుల వర్ధంతి సభలు నిర్వహించాలి.. సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు భూక్య శివ నాయక్ పిలుపుకారేపల్లి, అక్టోబర్ 31 (లోకల్ గైడ్ న్యూస్): భూమి, భుక్తి, దేశ విముక్తి కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా పోరాటాలను బలోపేతం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా నాయకుడు భూక్య శివ నాయక్ పిలుపునిచ్చారు. నవంబర్ 1 నుంచి 9 వరకు గ్రామగ్రామాన అమరవీరుల వర్ధంతి సభలు నిర్వహించాలని కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కారేపల్లి మండలం శాంతినగర్ గ్రామంలో అమరవీరుల వర్ధంతి సభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివ నాయక్ మాట్లాడుతూ.. ప్రజల విముక్తి, సమాజ మార్పు కోసం పోరాడి అమరులైన విప్లవ యోధులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. తెలంగాణ విప్లవోద్యమ చరిత్రలో నవంబర్ నెలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. విప్లవోద్యమంలో కీలక పాత్ర పోషించి ప్రాణత్యాగం చేసిన కామ్రేడ్ నీలం రామచంద్రయ్య, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, కోట్ల రామనరసయ్య తదితర అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. వారి పోరాట స్ఫూర్తితో పీడిత, తాడిత ప్రజల హక్కుల సాధనకు కృషి చేయాలని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను దెబ్బతీస్తూ 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యలను వ్యతిరేకించాలని, నిరుద్యోగం, పేదరికం, రైతాంగ సంక్షోభం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే విధానాలను ప్రతిఘటించాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. అమరవీరుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నవంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహించే వర్ధంతి సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ, ప్రజాసంఘాల నాయకులు చంద్రయ్య, హరిబాబు, కిరణ్, ప్రసాద్, రవి, నాగమణి, మంజుల, శారద, సరస్వతి, రాధ, గురువమ్మ, సారంగి తదితరులు పాల్గొన్నారు.

ఏకత్వానికి ప్రతిరూపమే జాతీయ ఐక్యతా దినోత్సవం

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : దేశంలోని ప్రజలందరి ఏకత్వానికి ప్రతిరూపమే జాతీయ ఐక్యత దినోత్సవం అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కార్యాలయాల భవనంలో కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య, వి రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో హాజరై వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ సమగ్రత, ఐక్యత, సమైక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, జాతీయ ఐక్యతా స్ఫూర్తిని పెంపొందిస్తు దేశ సమగ్రతను పరిరక్షించేందుకు నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదే లక్ష్యం!

సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు పిలుపు

భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్‌తో కలిసి ఇంటింటి ప్రచారం.. రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి గెలుపునకు కృషి

కారేపల్లి, అక్టోబర్ 31 (లోకల్ గైడ్ న్యూస్): అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు పిలుపునిచ్చారు. శనివారం భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్‌తో కలిసి గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తోటకూరి రాంబాబు మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు గడువు సమీపిస్తున్నందున అర్హులైన పట్టభద్రులందరూ వెంటనే తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఓటరు నమోదుపై ఇంటింటి అవగాహన

భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ మాట్లాడుతూ, గ్రామంలోని అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. తోటకూరి రాంబాబుతో కలిసి ఇంటింటికీ వెళ్లి పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరించారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డికి మద్దతు తెలిపి, తొలి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని తోటకూరి రాంబాబు కోరారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గుగులోత్ భీముడు నాయక్, మండల పార్టీ సమన్వయకర్త వాంకుడోత్ గాంధీ, ఐఎన్‌టీయూసీ నాయకుడు లావు డ్యాఈర్య, బీఎల్‌ఏ గుగులోత్ ప్రసాద్, వాంకుడోత్ రాంబాబు, కోఆర్డినేటర్ దారావత్ యేసు, దాస్య, బన్సీ, సామ్య తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సేవించే,సరఫరా యువకులకు సీపీ కౌన్సెలింగ్...

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం అర్ధరాత్రి మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్డెర కాలనీ,వికాస్ నగర్ ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి తనిఖీలు నిర్వహించారు.గతంలో గంజాయి సేవించడం,సరఫరా చేయడం లాంటి నేరాలకు పాల్పడి కేసులు నమోదైన యువకుల ఇళ్లకు సిపి స్వయంగా వెళ్లి పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా యువకులకు కౌన్సెలింగ్ నిర్వహించి,గంజాయి వినియోగం వల్ల కలిగే ఆరోగ్య,కుటుంబ,సామాజిక దుష్పరిణామాలను వివరించారు.యువత గంజాయి,ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,ఇతరులను కూడా వాటి వినియోగానికి ప్రోత్సహించవద్దని సూచించారు.సీపీ మాట్లాడుతు గంజాయి సేవించడం వల్ల మొదట నష్టపోయేది వారేనని,వారి ఆరోగ్యంతో పాటు కుటుంబ గౌరవం,భవిష్యత్తు కూడా దెబ్బతింటాయని తెలిపారు.కొద్దిపాటి డబ్బు కోసం గంజాయిని సరఫరా చేస్తు ఇతర యువత జీవితాలను నాశనం చేయడం సరికాదన్నారు.ఇతర ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకొచ్చి యువతకు సరఫరా చేసే వ్యక్తులను గుర్తించి,వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మొదటిసారి గంజాయి వినియోగానికి పాల్పడిన యువకుల్లో మార్పు తీసుకురావడానికి పోలీస్ శాఖ తరపున కౌన్సెలింగ్ నిర్వహించడంతో పాటు,అవసరమైన వారికి డీఅడిక్షన్ సహాయం అందిస్తామని తెలిపారు.అయితే యువతను గంజాయి వ్యసనానికి ప్రోత్సహించే,సరఫరా చేసే వ్యక్తులపై ఎట్టి పరిస్థితుల్లోను కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గంజాయి మత్తులో రోడ్లపై గొడవలు చేయడం,అసభ్యంగా ప్రవర్తించడం వల్ల ప్రజల్లో భయాందోళనలు ఏర్పడతాయని,ముఖ్యంగా చిన్నారులపై ప్రతికూల ప్రభావం పడుతుందని సీపీ పేర్కొన్నారు.యువకులు తమ ప్రవర్తనను మార్చుకుని కుటుంబ సభ్యులకు,సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.యువతకు మంచి భవిష్యత్తు కల్పించేందుకు పోలీస్ శాఖ సహకరిస్తుందని సీపీ తెలిపారు.ఉపాధి,నైపుణ్య శిక్షణ,డీ అడిక్షన్ వంటి అవసరాల్లో తగిన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.గంజాయి వినియోగం,సరఫరాపై నిరంతర నిఘా కొనసాగించాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు,సిబ్బందికి సీపీ సూచించారు.మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా గంజాయి సరఫరా మూలాలను గుర్తించి అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఎ భాస్కర్,ఏసీపీ ఆర్ ప్రకాష్,పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్,మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ,పట్టణ ఎస్సైలు ఆది మధుసూదన్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'ది ఫర్గాటెన్ ఫెయిర్ -- హాలోవీన్ 2026'

సృజనాత్మక వేషధారణలు, భయానక ఇతివృత్తాలతో ఆకట్టుకున్న గీతం విద్యార్థులు

పఠాన్ చేరు, అక్టోబర్ 31 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లో డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ఆధ్వర్యంలో శనివారం 'ది ఫర్గాటెన్ ఫెయిర్- హాలోవీన్ 2026' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా, సందడిగా నిర్వహించారు. విద్యార్థులలో సృజనాత్మకతను ప్రోత్సహించడంతో పాటు, వినోదం, పరస్పర పరిచయాలు, స్నేహభావాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ వేడుకను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. భయానక ఇతివృత్తాలు, ఆకట్టుకునే అలంకరణలు, విభిన్నమైన వేషధారణలు, ఉత్సాహభరితమైన కార్యకలాపాలతో విశ్వవిద్యాలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, హాలోవీన్ స్ఫూర్తిని ప్రతిబింబించే వినూత్న దుస్తులు, ప్రత్యేకమైన మేకప్, విభిన్న పాత్రల రూపాలలో తమ ప్రతిభను చాటుకున్నారు. తమ ఊహాశక్తికి పదును పెట్టి రూపొందించిన వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ వినోద కార్యక్రమాలు, సృజనాత్మక కార్యకలాపాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపాయి. రోజువారీ విద్యాభ్యాసానికి భిన్నంగా విద్యార్థులు తమ అభిరుచులను, ప్రతిభను స్వేచ్ఛగా వ్యక్తీకరించేందుకు ఈ వేడుక చక్కని వేదికగా నిలిచింది. అంతేకాకుండా వివిధ విభాగాల విద్యార్థులు ఒకరితో మరొకరు మమేకమవుతూ, స్నేహపూర్వక వాతావరణంలో ఆనందంగా గడిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన విశ్వవిద్యాలయ యాజమాన్యం, డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్‌ను విద్యార్థులు అభినందించారు. ఇలాంటి వినూత్నమైన, సృజనాత్మకమైన కార్యక్రమాలు విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహదపడతాయని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్వాడీల సమస్యలపై సమరశంఖం!

నవంబర్ 2న కలెక్టరేట్ ఎదుట మహాధర్నా..

హామీలను అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షురాలు ఝాన్సీరాణి డిమాండ్



కారేపల్లి, అక్టోబర్ 31 (లోకల్ గైడ్ న్యూస్): అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు సీహెచ్. ఝాన్సీరాణి డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోరుతూ నవంబర్ 2న జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం కామేపల్లి సీడీపీఓ కె. ఉమకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీరాణి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో అంగన్వాడీలకు నెలకు రూ.18 వేల కనీస వేతనం ఇస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయలేదని విమర్శించారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పీఎఫ్, ఆరోగ్య కార్డులు, రూ.25 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. పెండింగ్ వేతనాలు, టీఏ, డీఏలు, ఇంటి అద్దెలు, గ్యాస్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. హెల్పర్లకు కనీస వేతనం రూ.10 వేలు ఇవ్వాలని, పదవీ విరమణ ప్రయోజనాలను రూ.10 లక్షలకు పెంచాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలకు తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న గ్రేడ్-2 సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 2న నిర్వహించే మహాధర్నాలో టీచర్లు, హెల్పర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఝాన్సీరాణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు ఆదిలక్ష్మి, బసవమ్మ, వి. జ్యోతి, హెచ్. కమల, బి. చంద్రకళ, ఇ. బేబీ, జి. ఝాన్సీ, యం. లక్ష్మి, భాగ్యమ్మ, కె. శిరోమణి, యు. కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

పటేల్, ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

-విద్యార్థులకు విద్యా సామగ్రి, పండ్ల పంపిణీ..జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ

చందానగర్, అక్టోబర్ 31 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి (జాతీయ ఐక్యతా దినోత్సవం), భారతరత్న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చందానగర్‌లోని డఫ్ అండ్ డమ్ (వినికిడి, మాటల లోపం ఉన్న పిల్లల) పాఠశాలలో నివాళుల కార్యక్రమం నిర్వహించారు. అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఇరువురి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, ఎరేజర్లు, షార్పనర్లు, బిస్కెట్లు, పండ్లు, పాప్‌కార్న్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామస్వామి యాదవ్ మాట్లాడుతూ..సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, దేశ తొలి ఉప ప్రధానిగా, కేంద్ర హోంమంత్రిగా విశేష సేవలందించారని, 500కు పైగా సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయన జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఇందిరాగాంధీ దేశ తొలి మహిళా ప్రధానిగా, బ్యాంకుల జాతీయీకరణ, రాజభరణాల రద్దు, గరీబీ హటావో వంటి కార్యక్రమాల ద్వారా దేశానికి సేవలందించారని కొనియాడారు. వారి జీవితాలను ఆదర్శంగా తీసుకుని యువత సమాజంలోని సమస్యలపై ధైర్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం జాతీయ సమైక్యత, సమగ్రతను కాపాడేందుకు కృషి చేస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, జనార్ధన్, వాణి, సాంబశివరావు, పాలం శ్రీను, పాఠశాల ప్రిన్సిపాల్ మెర్సీ, ఉపాధ్యాయురాలు శోభ, తదితరులు పాల్గొన్నారు.

సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవం

- సైబరాబాద్ అడ్మిన్ డీసీపీ..అన్నపూర్ణ

సైబరాబాద్, అక్టోబర్ 31 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకుని సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని (రాష్ట్రీయ ఏక్తా దివస్) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. సైబరాబాద్ అడ్మిన్ డిసిపి అన్నపూర్ణ పోలీసు అధికారులు, సిబ్బందితో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అడ్మిన్ డిసిపి అన్నపూర్ణ మాట్లాడుతూ..భారత స్వాతంత్ర్య పోరాటంలో దేశ సమగ్రతను కాపాడటంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన అమూల్యమైన సేవలను కొనియాడారు. దేశంలోని 562 సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో పటేల్ కీలక పాత్ర పోషించారని, తద్వారా ఐక్యమైన, బలమైన భారతదేశ నిర్మాణానికి పునాది వేశారని పేర్కొన్నారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆదర్శ నాయకత్వం, అంకితభావం, జాతీయ ఐక్యత, సమగ్రత పట్ల ఆయన చూపిన నిబద్ధత తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని జాయింట్ సీపీ తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది తమ విధుల నిర్వహణలో ఐక్యత, సమగ్రత, దేశ సేవ అనే విలువలకు కట్టుబడి పనిచేయాలని, జాతీయ సమైక్యత, సామరస్యాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, సూపరింటెండెంట్లు, మల్లికార్జున్, యజ్దానీ, హనుమా, రమాదేవి, సూపరింటెండెంట్లు, ఎస్టేట్‌ఆఫీసర్ ఆర్‌ఐ హిమాకర్, అడ్మిన్ ఆర్‌ఐ రామారావు, వెల్ఫేర్ ఆర్‌ఐ నాగరాజుతో పాటు ఇతర పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

అంబర్‌పేటలో మల్కాజిగిరి పోలీసుల వీక్లీ పరేడ్

పరేడ్‌ను సమీక్షించిన స్పెషల్ బ్రాంచ్ డీసీపీ

మేడ్చల్ జిల్లా లోకల్ గైడ్ ప్రతినిధి, అక్టోబర్ 31: మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో శనివారం అంబర్‌పేటలోని సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో వారాంతపు పోలీసు పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి స్పెషల్ బ్రాంచ్ డీసీపీ పరేడ్ రివ్యూ అధికారిగా హాజరై పోలీసు సిబ్బంది పరేడ్‌ను సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, పరేడ్ నిర్వహణ, బృంద సమన్వయం, అప్రమత్తత తదితర అంశాలను పరిశీలించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన, నిబద్ధత ఎంతో ముఖ్యమని, ప్రజల భద్రతకు నిరంతరం సంసిద్ధంగా ఉండేలా సిబ్బంది తమ సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలని పోలీసు శాఖ పేర్కొంది. ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడంతోపాటు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండేలా ఇలాంటి వారాంతపు పరేడ్‌లు దోహదపడతాయని అధికారులు తెలిపారు.

నిజాంపేట్ సర్కిల్‌లో పార్కుల అభివృద్ధి పనులపై కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన

-నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేయాలి.. అధికారులకు ఆదేశాలు

సైబరాబాద్, అక్టోబర్ 31 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని పార్కుల అభివృద్ధి పనులను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్, నిజాంపేట్ డిప్యూటీ కమిషనర్‌తో పాటు ఇతర మున్సిపల్ అధికారులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస నగర్ కాలనీ పార్కును సందర్శించిన కమిషనర్, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. పార్కులో పచ్చదనం పెంపు, ల్యాండ్‌స్కేపింగ్, వాకింగ్ పాత్‌వేల నిర్మాణం, పారిశుద్ధ్యం, సందర్శకులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. అనంతరం శ్రీ రామకుంట పార్కును సందర్శించి అక్కడ చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. మొక్కల పెంపకం, పచ్చదనం పరిరక్షణ, ల్యాండ్‌స్కేపింగ్, వాకింగ్ ట్రాక్‌లు, పారిశుద్ధ్య నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్, హార్టికల్చర్ అధికారులకు సూచించారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పార్కులను సుందరంగా అభివృద్ధి చేయడంతో పాటు నిరంతరం పరిశుభ్రంగా నిర్వహించాలని కమిషనర్ పేర్కొన్నారు. అభివృద్ధి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

ప్రజల కష్టాల్లో అండగా.. సేవా మార్గంలో మనీషా లక్ష్మి మదన్ లాల్ !

బాధితుల పరామర్శే లక్ష్యంగా బీఆర్ఎస్ నాయకురాలి పర్యటన..

ఆపదలో ఉన్నవారికి భరోసా

కారేపల్లి, అక్టోబర్ 31 (లోకల్ గైడ్ న్యూస్): ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని చాటుతున్నారు వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోత్ మనీషా లక్ష్మి మదన్ లాల్. రాజకీయాలు పదవుల కోసం మాత్రమే కాకుండా ప్రజలకు సేవ చేయడానికి, వారి కష్టాల్లో తోడుగా నిలవడానికి వేదిక కావాలనే సందేశాన్ని తన పరామర్శల ద్వారా చాటుకున్నారు. సింగరేణి మండలంలో పలు కుటుంబాలను పరామర్శించి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ముందుగా భాగ్యనగర్ గ్రామానికి చెందిన తన అభిమాని భూక్యా మధు కాలు ఫ్రాక్చర్ అయిన విషయం తెలుసుకున్న మనీషా లక్ష్మి మదన్ లాల్ ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కారేపల్లికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు సోమందుల నాగరాజు గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని ఆయన నివాసానికి వెళ్లారు. నాగరాజును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రాజకీయాలకు అతీతంగా మానవీయ సంబంధాలకు ప్రాధాన్యం ఇస్తూ.. ప్రజలతో మమేకమవడం, వారి సమస్యలను తెలుసుకోవడం, అవసరమైన సమయంలో పలకరించి మనోధైర్యాన్ని నింపడం ప్రజా నాయకత్వానికి నిదర్శనమని ఈ పర్యటన ద్వారా మనీషా లక్ష్మి మదన్ లాల్ చాటిచెప్పారు. ప్రజల మధ్య ఉంటూ వారి బాధలను తన బాధలుగా భావించి స్పందించే నాయకత్వానికే ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వంగడోత్ జగన్, సీనియర్ నాయకులు డోంకేనా రవి, జూంకి, కిల్లారి వెంకటేశ్వర్లు, పెద్రిని, మాజీ సర్పంచ్‌లు మోహన్, బన్సీలాల్, మూతి కోటేశ్వరరావు, కృష్ణ, సర్పంచ్‌లు శంకర్, లాలు, మణికొండ నాగేశ్వరరావు, యువజన నాయకులు జడల కళ్యాణ్, రామారావు, హరీష్, సంపత్, మురళి, వంశీ, కారేపల్లి 10వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ సర్దార్ తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశంలో పాల్గొన్న మిరియాల ప్రీతమ్

కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

శేరిలింగంపల్లి, అక్టోబర్ 31 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మిరియాల ప్రీతమ్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి ఆది శ్రీనివాస్, రంగారెడ్డి డీసీసీ చైర్మన్ చిగిరింత పారిజాత నరసింహ రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలు, ఎన్నికల నిర్వహణ, ఓటర్లను చైతన్యపరచడం, పార్టీ శ్రేణుల సమన్వయం వంటి అంశాలపై సమీక్షించినట్లు తెలిపారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా పనిచేయాల్సిన అవసరంపై చర్చించినట్లు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, పార్టీ బలోపేతానికి నాయకులు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేయాలని సమావేశంలో సూచించినట్లు తెలిపారు. ఓటర్లకు ఎన్నికల ప్రాధాన్యతను వివరించడంతో పాటు, అర్హులైన ఓటర్లతో నిరంతరం సంప్రదింపులు జరపాలని నాయకులు అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నాయకత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి యువతతో పాటు అన్ని వర్గాల నాయకులు సమిష్టిగా కృషి చేయాలని మిరియాల ప్రీతమ్ పేర్కొన్నారు. పార్టీ అధిష్ఠానం సూచనలకు అనుగుణంగా ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన తెలిపారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలి...

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవంబర్ 30న తుది ఎస్ఐఆర్ ఓటరు జాబితా ప్రచురణ

ఖమ్మం జిల్లాలో 1,75,275 మంది ఓటర్ల విచారణ పూర్తి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇప్పటి వరకు 73,898 దరఖాస్తుల స్వీకరణ

సర్ 2026 , పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదుపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, అక్టోబర్ -31: లోకల్ గైడ్:పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ 2026 షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం సవరించిందని కలెక్టర్ తెలిపారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం నోటీసుల పరిష్కారం, విచారణలు, అభ్యంతరాల పరిశీలన ప్రక్రియను నవంబర్ 26వ తేదీలోగా పూర్తి చేయాలని, నవంబర్ 30వ తేదీన తుది ఎస్ఐఆర్ ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 1,75,841 నోటీసులు జారీ చేయగా, వాటిలో 1,75,629 నోటీసులను ఓటర్లకు అందజేశామని కలెక్టర్ వివరించారు. మొత్తం 1,75,275 మంది ఓటర్ల విచారణ పూర్తయిందని, వీరిలో 1,74,838 మందిని తుది జాబితాలో అర్హులైన ఓటర్లుగా చేర్చేందుకు క్లియరెన్స్ ఇచ్చినట్లు తెలిపారు. వివిధ కారణాల వల్ల 1,006 మంది ఓటర్లు అర్హులు కాదని గుర్తించినట్లు పేర్కొన్నారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8 లకు సంబంధించి మొత్తం 3,080 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామని తెలిపారు. వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేందుకు అర్హులైన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. గత 2024 ఎన్నికల సమయంలో ఖమ్మం జిల్లా నుంచి మొత్తం 83,879 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారని, ప్రస్తుత నమోదు ప్రక్రియలో ఇప్పటివరకు 73,898 దరఖాస్తులు అందాయని కలెక్టర్ తెలిపారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి నమోదును మరింత పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి అర్హుడైన పట్టభద్రుడు ఓటరుగా నమోదు కావాలంటే తాజాగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. 2023 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. 25 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల పట్టభద్రులను గుర్తించి, ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నారని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా తమ పరిధిలోని అర్హులైన పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరించి, గడువు లోగా దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితా ముసాయిదాను నవంబర్ 25, 2026న ప్రచురించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముసాయిదా జాబితాపై డిసెంబర్ 10, 2026 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు సమర్పించవచ్చని పేర్కొన్నారు. డిసెంబర్ 25, 2026లోగా వాటిని పరిష్కరించి, డిసెంబర్ 30, 2026న తుది పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పీ. శ్రీజ, ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బెల్లం వేణుగోపాల్, బీజేపీ పార్టీ ప్రతినిధి వి. రాజేష్, బిఆర్ఎస్వి ప్రతినిధి ఎల్. సురేష్ బాబు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టీఆర్ కృష్ణప్రసాద్, బీఎస్పీ పార్టీ ప్రతినిధి వేల్పుల రాజయ్య, ఐఎన్ సి పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సురక్షిత్ బచ్పన్ అభియాన్'లో భాగంగా పాఠశాలల్లో న్యాయ అవగాహన శిబిరాలు ఖమ్మం,

ఖమ్మం, లోకల్ గైడ్: బాలల హక్కుల పరిరక్షణ, బాలలపై లైంగిక నేరాల నివారణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ , తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ 'సురక్షిత్ బచ్పన్ అభియాన్'లిలో భాగంగా జిల్లాలోని పలు పాఠశాలల్లో న్యాయ అవగాహన శిబిరాలు నిర్వహించింది. 2026 అక్టోబర్ 26 నుంచి 31 వరకు నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఖమ్మం యూనిట్‌కు చెందిన న్యాయాధికారులు పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం, 2012 (పోక్సో చట్టం)పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సివిల్ జడ్జి శ్రీమతి కె. జ్యోతిర్మయి, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బి. రజిని, మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీ ఎ. ప్రవీణ్, నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బి. నాగలక్ష్మి వివిధ పాఠశాలల్లో న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి పి. దేవి మనస కూడా ఈ కార్యక్రమంలో భాగంగా బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోక్సో చట్టంలోని ముఖ్యమైన నిబంధనలు, బాలల హక్కులు, వ్యక్తిగత భద్రత, లైంగిక వేధింపులను గుర్తించడం, వాటి నుంచి రక్షణ పొందేందుకు అందుబాటులో ఉన్న చట్టపరమైన మార్గాల గురించి వివరించారు. ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. సామాజిక మాధ్యమాలు, ఇంటర్నెట్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని కూడా విద్యార్థులకు వివరించారు. శ్రీమతి పి. దేవి మనస మాట్లాడుతూ, బాలలపై నేరాలను నిరోధించడంలో చట్టాలపై అవగాహన కీలకమని, ప్రతి బాలుడు, బాలిక తమ హక్కులను తెలుసుకుని సురక్షిత వాతావరణంలో విద్యను అభ్యసించేలా చూడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బాలల రక్షణకు సంబంధించిన సమస్యలు ఎదురైనప్పుడు న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి అవసరమైన న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. 'సురక్షిత్ బచ్పన్ అభియాన్' ద్వారా పాఠశాల స్థాయిలోనే బాలలకు చట్టపరమైన అవగాహన కల్పిస్తూ, బాలలపై నేరాల నివారణకు అవసరమైన చైతన్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రజల భద్రతకు భరోసా..నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యమే ధ్యేయం: పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం: లోకల్ గైడ్ : "ప్రజల భద్రతకు భరోసా.. నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యమే ధ్యేయంగా కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమన్ని నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఇటీవల కాలంలో టేకులపల్లి లోని కేసీఆర్ టవర్ ప్రాంతంలో కొంతమంది గంజాయి సేవిస్తున్నారని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో ఖమ్మం డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సిఏఆర్ ఫోర్స్, టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్, సెంట్రల్ క్రైమ్ స్టేషన్, ఈగల్ ఫోర్స్, క్లూస్ టీమ్, మొత్తం 286 మంది పోలీస్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేయడంతో పాటు కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 52 బ్లాక్ లలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పద వ్యక్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సరైన ధ్రువపత్రాలు లేని 62 ద్విచక్ర వాహనాలు,5 ఆటోలు స్వాధీనం చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. అదేవిదంగా 105 మంది వేలిముద్రలు తీసుకొని పరిశీలించడం జరిగింది. గంజాయి అమ్ముతున్న ఇద్దరిని, గంజాయి సేవిస్తున్న 12 మంది, 50 గ్రాముల పొడి గంజాయి,ముగ్గురు చోరి నిందితులను, ఇద్దరు అనుమానితులు గుర్తించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ.. నేరరహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పోలీస్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఈ ప్రాతంలో స్థానిక ప్రజలు కోరుకున్నట్లు పోలీస్ పెట్రోలింగ్ మరింత ముమ్మరం చేస్తామని, బెల్ట్ షాపులపై ఎక్సైజ్ శాఖ మాట్లాడి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రధానంగా యువత చెడు అలవాట్లకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దు సూచించారు. మీ కుటుంబం కోసం.. మీ పిల్లల భవిష్యత్తు కోసం.. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, నేటి మీ అప్రమత్తతే.. రేపటి మీ పిల్లల భద్రమైన భవిష్యత్తన్నారు. గంజాయి విక్రయదారుల సమాచారాన్ని పోలీసులకు తెలియజేసి గంజాయి రహిత సమాజ నిర్మాణంలో పోలీసులకు సహకరిస్తూ..యువత భవిష్యత్తును కాపాడటంలో భాగస్వాములు కావాలన్నారు. అదేవిదంగా స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాల వల్ల అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు స్థానికులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అసాంఘిక కార్యకలాపాలపై, నేరస్తుల కదలికపై నిరతరం నిఘా ఉంటుందన్నారు. స్దానికంగా ఏలాంటి గొడవలకు పోకుండా ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో వుండాలని సూచించారు. అక్రమ సంపాదనకు అలవాటు పడి మోసాలకు పాల్పడుతున్న మాయగాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. అలాగే ఆన్లైన్ సైబర్ నేరగాళ్ల నుండి అప్రమత్తంగా వుండాలని, మీ బ్యాంక్ ఖాతా వివరాల కోసం వచ్చే కాల్స్, ఈమెయిల్స్ కు స్పందించవద్దని సూచించారు. ముఖ్యంగా అపరిచితుల పట్ల అప్రమత్తంగా వుండాలని, ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తునట్లయితె స్థానిక పోలీసులకు కాని డయల్ 112కు సమాచారం ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా ఇంటిని అద్దెకు ఇచ్చేటప్పుడు వారి చిరునామా, ఆధార్ కార్డులు చూసిన తరువాతనే ఇంటిని అద్దెకు ఇవ్వాలని స్థానికులకు వివరించారు. ఇలాంటి అకస్మిక తనిఖీ ద్వారా నేరస్థులను గుర్తించడంతో పాటు నేరాలను నియంత్రించేందుకు దోహదపడుతుందన్నారు. నేరాల నియంత్రణ కోరకు నిరంతరం పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు , బ్లూకోల్ట్స్ సిబ్బంది ఆయా ప్రాంతల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకోవడంతో పాటు పాత నేరస్థుల సమాచారాన్ని సేకరించడం చేస్తారని తెలిపారు. స్థానిక ప్రజలకు ఎలాంటి అభద్రత భావం లేకుండా ఇలాంటి ఆకస్మికంగా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం,ఏసీపీలు రమణమూర్తి, ఎస్బీ ఏసీపీ మహేష్, సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణిందర్, సిసియస్ ఏసీపీ సర్వర్, సిఐలు సాదిక్ పాషా, చిట్టిబాబు, కరుణాకర్, శివప్రసాద్, నాగరాజు, ఆర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి

కొనుడు లేదు కొబ్బరికాయల కే పరిమితమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలు: కృష్ణారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ అక్టోబర్ 31 (లోకల్ గైడ్) : చౌటుప్పల మండలం మందోల్ల గూడెం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యం లో వడ్ల మార్కెట్ యార్డ్ ను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురవడం తో వడ్ల కుప్పల్లో కి నీరు చేరడం తో వడ్లు పూర్తిగా తడిసినాయని దాని వలన రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వము నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారని కొబ్బరికాయలు కొట్టడం తప్ప కొనుగోలు చేయడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండే శ్రీశైలం, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి ఇట్టబోయిన శేఖర్, లక్ష్మారెడ్డి, చప్పిడి సరిత శ్రీనివాస్ రెడ్డి, గ్రామ నాయకులు బుర్రి లింగారెడ్డి ,వల్లూరి ఐలయ్య, యాట కొండల్, బోరెం నర్సిరెడ్డి, గంగాదేవి పద్మ, గంగాదేవి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జాతీయ ఐక్యతా దినోత్సవం (ఏక్తా దివస్)

ఖమ్మం: లోకల్ గైడ్:సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 31న ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయం, పోలీస్ హెడ్ క్వాటర్స్ లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ సమైక్యత, సమగ్రత, భద్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. లిఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు రామానుజం, కుమారస్వామి, ఏసీపీలు సాంబరాజు నర్సింహారావు, ఏవో కళావతి, ఆర్ఐ కామరాజు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు హేమనాథ్, మినిస్ట్రీయల్ స్టాఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

25 శాతం అడ్వాన్స్‌తో నచ్చిన బంగారు ఆభరణాల బుకింగ్

బంగారం కొనుగోలుపై ఉచిత వెండి.. ధర తగ్గితే తక్కువ ధరకే బంగారం అందించే శుభం స్వర్ణ సురక్ష

శేరిలింగంపల్లి, అక్టోబర్ 31 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): బంగారు ఆభరణాల కొనుగోలుదారులకు మరిన్ని ప్రయోజనాలు అందించేందుకు శు భం స్వర్ణ సురక్ష ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. ఈ ఆఫర్‌లో భాగంగా వినియోగదారులు తమకు నచ్చిన బంగారు ఆభరణాలను కేవలం 25 శాతం అడ్వాన్స్ చెల్లించి బుక్ చేసుకోవచ్చు. బుకింగ్ సమయంలో ఉన్న బంగారం ధర లేదా ఆభరణాలు డెలివరీ తీసుకునే సమయంలో ఉన్న ధర.. ఈ రెండింటిలో ఏది తక్కువగా ఉంటే ఆ ధరనే వర్తింపజేస్తారు. అంతేకాకుండా కొనుగోలు చేసిన బంగారం బరువుకు సమానమైన ఉచిత వెండిని అందిస్తున్నారు. వెండి ఆభరణాల కొనుగోలుపై ప్రతి రూ.10 వేల విలువైన కొనుగోలుకు రెండు వెండి నాణేలను ఉచితంగా అందించనున్నట్లు సంస్థ వెల్లడించింది. "నేటి బంగారం, వెండి ధరలు" 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం గ్రాము ధర రూ.13,749, 22 క్యారెట్ల బంగారం గ్రాము ధర రూ.12,659, వెండి గ్రాము ధర రూ.184.40గా ప్రకటించారు. మరిన్ని వివరాలకు 040-23033820, 7569304604, 9390100584, 9100600600 నంబర్లలో సంప్రదించవచ్చు. వినియోగదారులు సంస్థను సందర్శించి ఈ ప్రత్యేక ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు. నిబంధనలు వర్తిస్తాయి.

వంగూరి వాచకం- నవరత్నాలు

1. అన్నిటికీ అప్పిచ్చునది
క్రెడిట్ కార్డు
ఎన్నిటినో ఇప్పిచ్చునది
ఆధార్ కార్డు.

2.పట్టణాల ముందు
పల్లెసీమ
గండు చీమ ముందు
ఎర్ర చీమ.

3.వాట్సాప్ లో
శుభోదయాల ప్రబోధాలు
సెల్ ఫోన్ లో
చార్జింగ్ కు ప్రమాదాలు.

4.యుద్ధంలో రంకెలేశారు
ఆపై కొట్టారెన్నో పొంకాలు
అన్నెం పున్నెం ఎరుగని
మనపై పడుతున్నాయి
సుంకాలు.

5.పిల్లల కోసం
తల్లిదండ్రులు
పిల్లలకు దోషం
తల్లిదండ్రులు.

6. నడకకు
దుమ్మా
పడకకు
పోమ్మా.

7.ఆశలు
పూసిన పూలు
ఈర్షలు
రాలిన పూలు.

8.రూపాయి
అయిపాయ
డాలర్ ముందు
పాపాయి.

9. పదుగురితో పంచుకోని
ఆనందం
ఎడారిలో వెదజల్లిన
సుమగంధం.

వంగూరి గంగిరెడ్డి
షాద్ నగర్
9652286270

విద్వేషాలకు వ్యతిరేకంగా 'బియాండ్ ది డివైడ్'

హైదరాబాద్‌లో మూడు రోజుల సామరస్య ప్రదర్శన ప్రారంభం

ప్రారంభోత్సవంలో మత, సామాజిక, రాజకీయ రంగాల ప్రముఖులు.. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో సందర్శకుల సందడి

హైదరాబాద్ అక్టోబర్ 31 (లోకల్ గైడ్ ప్రతినిధి) : మత సామరస్యం, సామాజిక ఐక్యత, పరస్పర అవగాహనను పెంపొందించడమే లక్ష్యంగా జమాతె ఇస్లామీ హింద్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'బియాండ్ ది డివైడ్ -- కౌంటరింగ్ హేట్, బిల్డింగ్ హార్మనీ' ప్రదర్శన శుక్రవారం సాయంత్రం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ప్రారంభమైంది. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, మత పెద్దలు, సామాజిక కార్యకర్తల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి ప్రదర్శనను ప్రారంభించారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, అటవీ శాఖ ప్రధాన సంరక్షణాధికారి డాక్టర్ ప్రియాంక వర్గీస్, అమూమత్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఖలేదా పర్వీన్, భారతీయ సర్వధర్మ సంసద్ జాతీయ కన్వీనర్ గోస్వామి సుశీల్ జీ మహారాజ్, జమాతె ఇస్లామీ హింద్ తెలంగాణ అధ్యక్షుడు మహమ్మద్ అజరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవానికి పెద్ద సంఖ్యలో ప్రజలు, మహిళలు, యువత హాజరయ్యారు.

అపోహల తొలగింపునకు వేదిక

సమాజంలో మతం, కులం, భాష ఆధారంగా పెరుగుతున్న అపోహలు, అపార్థాలు, విద్వేష భావాలకు అడ్డుకట్ట వేసి పరస్పర అవగాహన పెంపొందించాలన్న ఉద్దేశంతో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. వివిధ మతాల బోధనలు, మానవీయ విలువలు, మహిళల హక్కులు, ఇస్లామిక్ కుటుంబ వ్యవస్థ, సామాజిక బాధ్యతలు తదితర అంశాలను ప్రత్యేక విభాగాల ద్వారా వివరించే ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా ముస్లిం సమాజం, ఇస్లాం, మహిళల హక్కులపై సమాజంలో నెలకొన్న అపోహలను వాస్తవాలు, చారిత్రక ఆధారాలు, మత బోధనలతో విశ్లేషించేలా ప్రత్యేక గ్యాలరీలను రూపొందించారు. భిన్న మతాలు, సంస్కృతులకు చెందిన ప్రజలు ఒకరినొకరు అర్థం చేసుకోవడం, అభిప్రాయాలను గౌరవించడం, సంభాషణ ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడం వంటి అంశాలకు ప్రాధాన్యమిచ్చారు.

మూడు రోజులపాటు నిర్వహణ

'విద్వేషాలను ఎదుర్కొందాం.. సామరస్యాన్ని నిర్మిద్దాం' అనే నినాదంతో అక్టోబరు 30 నుంచి నవంబరు 1 వరకు మూడు రోజులపాటు ఈ ఎక్స్‌పో కొనసాగనుంది. ప్రదర్శనతోపాటు సమకాలీన సామాజిక అంశాలపై ప్రత్యేక సెమినార్లు, చర్చా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. వివిధ రంగాల ప్రముఖులు, మత పెద్దలు, మేధావులు ఈ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.విద్వేష ప్రచారాలకు బదులుగా వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, అపోహల స్థానంలో అవగాహనను పెంపొందించడం, భిన్నత్వంలో ఏకత్వాన్ని బలోపేతం చేయడం ఈ ప్రదర్శన ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు

హెచ్‌సీయూలో ఘనంగా 'బియాండ్ ఫ్రాంటియర్స్' పుస్తకావిష్కరణ

భారతీయ ప్రాంతీయ సాహిత్యాల మధ్య అంతరాలను చెరిపివేసే పరిశోధనాత్మక గ్రంథం: వక్తలు



శేరిలింగంపల్లి, అక్టోబర్ 31(లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)లోని తులనాత్మక సాహిత్య అధ్యయన కేంద్రంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న జె.భీమయ్య సంపాదకత్వంలో వెలువడిన 'బియాండ్ ఫ్రాంటియర్స్: ఇంటర్‌డిసిప్లినరీ రీడింగ్స్ ఇన్ ఇండియన్ రీజినల్ లిటరేచర్' (సరిహద్దులకు ఆవల: భారతీయ ప్రాంతీయ సాహిత్యంపై అంతరశాస్త్రీయ అధ్యయనాలు) పుస్తకావిష్కరణ కార్యక్రమం శు క్రవారం (అక్టోబర్ 30) మధ్యాహ్నం ఆన్‌లైన్ వేదికగా ఘనంగా నిర్వహించారు. గతంలో హెచ్‌సీయూ తులనాత్మక సాహిత్య అధ్యయన కేంద్రం నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో సమర్పించిన పరిశోధనా పత్రాలను ప్రొఫెసర్ జె.భీమయ్య సంపాదకత్వంలో సంకలనంగా రూపొందించి ఈ గ్రంథాన్ని ప్రచురించారు. ఈ కార్యక్రమానికి విద్యావేత్తలు, పరిశోధకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మైసూరు విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం మాజీ అధిపతి ప్రొఫెసర్ ఎ.ఎస్.దాసన్ ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ గ్రంథంలోని పరిశోధనా పత్రాలు ఎంతో విశిష్టమైనవని కొనియాడారు. ఇవి కేవలం అంతరశాస్త్రీయ అధ్యయనాలకే పరిమితం కాకుండా, మానవ అనుభవాల సాధారణ పరిధిని దాటి వినూత్నమైన అంశాలను ఆవిష్కరిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న పశ్చిమ బెంగాల్‌లోని బుర్ద్వాన్ విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం ప్రొఫెసర్ నందిని భట్టాచార్య మాట్లాడుతూ.. ప్రాంతీయ, జాతీయ సరిహద్దులను అధిగమించి వివిధ మాతృభాషల్లో వెలువడిన గొప్ప సాహిత్య సంపదను ఈ గ్రంథం పరిచయం చేస్తోందని అభిప్రాయపడ్డారు. ఇతర వక్తలు మాట్లాడుతూ.. భారతీయ ప్రాంతీయ సాహిత్యాల మధ్య ఉన్న అంతరాలను తొలగించి, విభిన్న అధ్యయన రంగాలను అనుసంధానించడంలో ఇటువంటి గ్రంథాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రాంతీయ సాహిత్యాల ప్రత్యేకతలను సమకాలీన దృక్పథంతో అర్థం చేసుకోవడానికి ఈ పుస్తకం మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం ప్రొఫెసర్ టి. విజయ్ కుమార్, బుర్ద్వాన్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ నందిని భట్టాచార్య ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. హెచ్‌సీయూ తెలుగు విభాగం మాజీ అధిపతి ప్రొఫెసర్ దార్ల వెంకటేశ్వరరావు, తులనాత్మక సాహిత్య అధ్యయన కేంద్రం అధిపతి ప్రొఫెసర్ వంశీకృష్ణ రెడ్డి గౌరవ అతిథులుగా హాజరై అభినందనలు తెలిపారు. బంగ్లాదేశ్‌లోని జాషోర్ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం సహాయ ఆచార్యులు, పరిశోధక విద్యార్థి తన్మయ్ మజుందార్ కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించగా, పరిశోధక విద్యార్థి ఆర్. లాల్‌హ్రియాట్పుయి వందన సమర్పణ చేసి కార్యక్రమానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

చర్ల కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

ఇందిరా గాంధీ ఆశయాల సాధనకు కృషి చేస్తాం
పీసీసీ జనరల్ సెక్రటరీ నల్లపు దుర్గాప్రసాద్

చర్ల, లోకల్ గైడ్ న్యూస్ : చర్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీసీసీ జనరల్ సెక్రటరీ నల్లపు దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళి మాట్లాడుతూ దేశ సమగ్రత, సమైక్యత, అభివృద్ధి కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రధానిగా ఆమె తీసుకున్న కీలక నిర్ణయాలు భారతదేశ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయని అన్నారు. దేశ ఐక్యత, ప్రజల సంక్షేమం కోసం ఆమె చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు విజయ్ నాయుడు మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలు, ఆమె చూపిన నాయకత్వ పటిమ ఎప్పటికీ మరువలేనివని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మడకం పద్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేపూడి భాస్కర్ రావు, పుగాకు సతీబాబు, నూపా కృష్ణ, సీనిగిరి సుధాకర్, ముప్పిడి రమేష్, మేడి రమేష్, కారం సుధాకర్, ఎనూటి గిరిబాబు, భాస్కర్, స్వరూప, మహిళా కాంగ్రెస్, ఎస్సీ సెల్ నాయకురాళ్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై బీజేపీ మండల అధ్యక్షుడు నూప రమేష్ పిలుపు

చర్ల, లోకల్ న్యూస్ : రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజాస్వామ్య ప్రక్రియపై అవగాహన పెంపొందించడంతో పాటు, అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని చర్ల మండల బీజేపీ అధ్యక్షుడు నూప రమేష్ పిలుపునిచ్చారు. డిగ్రీ పూర్తి చేసిన ప్రతి విద్యార్థి, ఉద్యోగి ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రజాస్వామ్యంలో కీలకమైన బాధ్యతని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థ అభివృద్ధి, నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం, పట్టభద్రుల హక్కుల పరిరక్షణలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రాధాన్యత కలిగి ఉంటాయని తెలిపారు. చర్ల మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు ముందుకు రావాలని, డిగ్రీ పూర్తి చేసిన యువత తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. ఓటు నమోదు కేవలం ఒక ప్రక్రియ మాత్రమే కాదని, ప్రజాస్వామ్య వ్యవస్థలో బాధ్యతాయుత పౌరులుగా భాగస్వాములు కావడానికి లభించిన అవకాశమని నూప రమేష్ పేర్కొన్నారు.

మత్తు పదార్థాలకు బానిసైతే బంగారు భవిష్యత్తు బలి!

యువతకు ఎక్సైజ్ సీఐ పి.లింగా గౌడ్ హెచ్చరిక.. మంచి మార్గంలో నడవాలని పిలుపు

కారేపల్లి, అక్టోబర్ 31 (లోకల్ గైడ్ న్యూస్): క్షణిక ఆనందం కోసం మత్తు పదార్థాలకు అలవాటుపడి బంగారు భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకోవద్దని కారేపల్లి ఎక్సైజ్ సీఐ పి.లింగా గౌడ్ యువతకు హితవు పలికారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణతో జీవితంలో ఎదగాలని పిలుపునిచ్చారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో పయనించినప్పుడే వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ శ్రేయస్సు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం సింగరేణి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ పి.లింగా గౌడ్ విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్పరిణామాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ జీవితంలో అత్యంత కీలకమైందని, ఈ సమయంలో అలవర్చుకునే మంచి లక్షణాలే భవిష్యత్తుకు పునాది వేస్తాయని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా చదువు, కుటుంబ జీవితం, వ్యక్తిగత ఎదుగుదలపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. చెడు స్నేహాలకు, వ్యసనాలకు దూరంగా ఉంటూ తమ లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. యువతే దేశ భవిష్యత్తు.. వారి బంగారు జీవితాలను మత్తు పదార్థాలకు బలి కానివ్వకూడదు అని సీఐ పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా విద్యార్థులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని కోరారు. ఇతరుల ప్రలోభాలకు లోనుకాకుండా సరైన నిర్ణయాలు తీసుకోవాలని, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై తమ స్నేహితులు, తోటి యువతకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. విద్య, క్రమశిక్షణ, సత్ప్రవర్తన విజయానికి బలమైన పునాదులని, యువత చెడు మార్గాలను విడిచిపెట్టి మంచి మార్గంలో నడిచినప్పుడే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని లింగా గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎన్.విజయకుమారి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.సురేష్, అధ్యాపకులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

మియాపూర్ సర్కిల్లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

-డిజిటల్ అరెస్ట్, ఓటీపీ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ

శేరిలింగంపల్లి, అక్టోబర్ 31 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, సందేశాలు, ఆన్‌లైన్ లింకుల పట్ల జాగ్రత్త వహించాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ సూచించారు. చందనగర్ లోని పీజేఆర్ స్టేడియంలో సాయంత్రం వాకింగ్‌కు వచ్చే వారిని ఉద్దేశించి సుమారు 60 మందితో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా డిజిటల్ అరెస్ట్ స్కామ్స్, ఓటీపీ మోసాలు, గుర్తుతెలియని మొబైల్ యాప్‌లు, మోసపూరిత వీడియో కాల్స్ తదితర సైబర్ నేరాల గురించి వివరించారు. సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతులలో ప్రజలను మోసం చేస్తున్నారని, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకు వివరాలు, ఓటీపీలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించకూడదని, తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవద్దని తెలిపారు. అలాగే, పోలీసుల పేరుతో బెదిరిస్తూ డబ్బులు వసూలు చేసే డిజిటల్ అరెస్ట్ మోసాలను నమ్మవద్దని సూచించారు. ఏదైనా అనుమానాస్పద కాల్ లేదా ఆన్‌లైన్ మోసం ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డిసి శ్రీనివాస్, సీఎంసీ డివిజన్ అధికారులు, చందనగర్ సిఐ శ్రీధర్ కుమార్, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొని ప్రజలకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు.

నేడు అయ్యప్ప గురుస్వాములకు సన్మా నోత్సవంఅఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపక అధ్య క్షుడు కాకర్ల భీమయ్య

నారాయణపేట అక్టోబర్ 31: మక్తల్ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాల యం లో నారాయ ణపేట జిల్లాలో ఎవరైతే 25 సంవ త్సరాలు మాలధారణ పూర్తి చేసుకున్న అయ్యప్ప గురు స్వాములకు సన్మా నోత్సవం నిర్వహిస్తున్నట్లు అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థా పక అధ్యక్షుడు కాకర్ల భీమ య్య తెలిపారు. అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవ స్థాపక అధ్యక్షులు శ్రీ రాజు దేశ్పాండే గురుస్వామి సన్మానోత్సవం నిర్వహిం చాలని సంకల్పించారనీ తెలిపారు.ఆదివారం ఉదయం నారాయణపేట జిల్లాలో అయ్యప్ప స్వామి భక్తులు25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న గురుస్మాములు మక్తల్ అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగే సమ్మానోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు

ఘనంగా సర్దార్ పటేల్ జయంతి వేడుకలు

నారాయణపేట అక్టోబర్ 31: నారాయణపేట మండలం జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లో శనివారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతిలి సందర్భంగా లిజాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు విజయ అధ్య క్షత వహించారు. ముందు గా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు విజయ మాట్లాడుతూ "సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ ఉక్కు మని . దేశంలోని సంస్థానాలను విలీనం చేసి భారతదేశ సమగ్రతకు పాటుపడిన మహనీయుడు అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం విద్యార్థులం దరూ జాతీయ సమైక్యత ను కాపాడుతూ, ఐక్యతతో ముందుకు సాగాలనీ సూచించారు. నేడు దేశ మంతా రాష్ట్రీయ ఏకతా దివస్ గా జరుపుకుంటు న్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, భాను ప్రకాష్ లక్ష్మణ్ నరసింహ ప్రతాప్ నిర్మల శశిరేఖ శ్రీదేవి విద్యార్థులు, పాల్గొన్నారు.

నేడు పేటలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మేధావుల సదస్సు

బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్

నారాయణపేట అక్టోబర్ 31: ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఈ నెల 1వ తేదీ ఆదివారం నాడు ఉదయం 11 గంటలకు నారాయణ పేట జిల్లా కేంద్రంలోనీ మెట్రో ఫంక్షన్ హాల్ లో మేధా వుల సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేధావుల సమావేశాని కి ముఖ్య అతిథిగా పాలమూరు పార్లమెంట్ సభ్యులు డి కే అరుణ పాల్గొంటారని తెలిపారు.ఈ సమాజం లోని డాక్టర్లు న్యాయవ దులు లెక్చరర్లు టీచర్లు కుల సంఘాల నాయకులు వ్యాపార వర్తకులు ఇతరే తర మేధావి వర్గాల అందరి కీ ఇదే మా ఆహ్వానం పలుకుతున్నట్లు తెలిపారు. దేశ విచ్చిత్తికి ప్రజాస్వామ్య అపహస్యానికి వివిధ రకా ల పేర్లతో విదేశీ నిధులతో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకోబడిన వ్యవస్థలను కూల్చి వేయడానికి సిద్ధ మవుతున్న వేళ మేధావు లు కదలివచ్చి మేధావుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మేధావుల సమావేశాన్ని జయప్రదం చేయాలనీ కోరారు.

పటేల్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకో వాలి: జిల్లా ఎస్పీ జి. వినీత్

నారాయణపేట అక్టోబర్ 31 :సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎస్పి వినీత్ అన్నారు. జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా సర్దార్ వల్లభా య్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం అనంతరం దేశవ్యాప్తంగా విడివిడిగా ఉన్న సుమారు 560 సంస్థానాలను ఏకీకృతం చేసి, బలమైన ఐక్య భారతదేశ నిర్మాణానికి పునాది వేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి సేవలు, కృషి చిరస్మర ణీయమని పేర్కొన్నారు. దేశ సమగ్రత, ఐక్యత కోసం ఆయన చూపిన చొరవ, దూరదృష్టి, నాయకత్వ లక్షణాలు నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలిపారు.దేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 31వ తేదీన జాతీయ సమైక్యత దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని దేశ ఐక్యత, సమగ్రత పరిరక్షణ కు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు క్రమశిక్షణ, సత్ప్రవర్తన, నైతిక విలువలను అలవర్చుకుని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో మెలుగుతూ జాతీయ సమైక్యతా భావాన్నిపెంపొందించుకోవాలని, దేశ సమగ్రతను కాపాడటంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఎస్పీ కోరారు.అనంతరం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గారూ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది జాతీయ సమైక్యత దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు అంకితభా వంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.డి. రియాజ్ ఉల్ హక్,డి సి ఆర్ బీ డీఎస్పీ ఎ. మహేష్, ఆర్ఎస్ఐలు శివశంకర్, శిరీష, శివయ్య, డీపీఓ సిబ్బంది, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

డిజిటల్ మోసాలు.. బాధ్యత ఎవరిది?

సంపాదకీయం । వనం రామకృష్ణ

దేశంలో డిజిటల్ లావాదేవీలు విస్తరిస్తున్న కొద్దీ సైబర్ నేరాలూ అదే స్థాయిలో పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. నగదు రహిత ఆర్థిక వ్యవస్థ దిశగా ప్రజలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాలు, వారి డిజిటల్ లావాదేవీల భద్రతకు తగిన భరోసా కల్పించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా ఇటీవల వెలుగులోకి వస్తున్న 'డిజిటల్ అరెస్ట్' మోసాలు ప్రజల ఆర్థిక భద్రతను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. పోలీసులమని, సీబీఐ అధికారులమని, ఇతర దర్యాప్తు సంస్థల ప్రతినిధులమని పరిచయం చేసుకుంటూ అమాయకులను భయభ్రాంతులకు గురిచేసి లక్షలాది, కోట్లాది రూపాయలు కాజేస్తున్న ఘటనలు కలవరపెడుతున్నాయి. వాస్తవానికి భారత చట్టాల్లో డిజిటల్ అరెస్ట్ అనే విధానమే లేదు. అయినప్పటికీ నేరగాళ్లు అధికారిక దర్యాప్తు సంస్థల పేర్లు, నకిలీ గుర్తింపు కార్డులు, అరెస్ట్ వారెంట్లు, పోలీసు దుస్తులు, వీడియో కాల్స్‌ను ఉపయోగించి ప్రజలను మోసగిస్తున్నారు. గంటల తరబడి వీడియో కాల్‌లో ఉంచి, కుటుంబ సభ్యులతో మాట్లాడనీయకుండా నిర్బంధ వాతావరణాన్ని సృష్టించి, విచారణ పేరుతో బ్యాంకు ఖాతాల్లోని సొమ్మును తమ ఖాతాలకు బదిలీ చేయించుకుంటున్నారు. చదువుకున్నవారు, ఉద్యోగ విరమణ చేసినవారు, వ్యాపారవేత్తలు సైతం ఈ మోసాల బారిన పడుతుండటం సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ తరహా నేరాల వెనుక వ్యక్తిగత మోసగాళ్లే కాకుండా వ్యవస్థీకృత నేర ముఠాలు పనిచేస్తున్నాయి. ఇతరుల పేర్లతో తెరిచిన బ్యాంకు ఖాతాలు, నకిలీ సిమ్ కార్డులు, అంతర్జాతీయ ఫోన్ కాల్స్, డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలను వినియోగించుకుంటూ దోచుకున్న సొమ్మును అనేక ఖాతాల ద్వారా మళ్లిస్తున్నారు. ఫలితంగా నేరగాళ్లను గుర్తించడం, నగదును నిలిపివేయడం, బాధితులకు తిరిగి అందించడం దర్యాప్తు సంస్థలకు సవాలుగా మారుతోంది. కేంద్ర ప్రభుత్వ గణాంకాలు సైతం ఈ ముప్పు తీవ్రతను వెల్లడిస్తున్నాయి. 2025లో డిజిటల్ అరెస్ట్ మోసాలకు సంబంధించి వేల సంఖ్యలో ఫిర్యాదులు నమోదవడం, వందల కోట్ల రూపాయల మేర ఆర్థిక నష్టం వాటిల్లడం ఆందోళనకరం. 2026లోనూ ఈ తరహా నేరాలు కొనసాగుతుండటం నివారణ చర్యలు మరింత పటిష్ఠం కావాల్సిన అవసరాన్ని సూచిస్తోంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు జోక్యం ప్రాధాన్యం సంతరించుకుంది. డిజిటల్ అరెస్ట్ మోసాలపై విచారణ సందర్భంగా ప్రజల సొమ్ముకు భద్రత కల్పించడంలో బ్యాంకుల బాధ్యతను అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది. ఖాతాదారుల లావాదేవీలను పర్యవేక్షించే వ్యవస్థలు ఉన్నప్పటికీ, అనుమానాస్పదంగా భారీ మొత్తాలు బదిలీ అవుతున్నప్పుడు సంబంధిత బ్యాంకులు ఎందుకు అప్రమత్తం కావడం లేదన్న అంశాన్ని లేవనెత్తింది. బ్యాంకుల నిర్లక్ష్యం లేదా సిబ్బంది కుమ్మక్కు కారణంగా మోసాలు జరిగితే బాధితులకు పరిహారం చెల్లించే బాధ్యతను ఎందుకు నిర్ణయించకూడదన్న చర్చను ముందుకు తెచ్చింది. ఇది కేవలం ఒక న్యాయపరమైన ప్రశ్న మాత్రమే కాదు.. దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రజల విశ్వాసానికి సంబంధించిన అంశం కూడా. బ్యాంకులు ఖాతాదారుల నుంచి డిపాజిట్లు స్వీకరించడమే కాకుండా వారి సొమ్ముకు భద్రత కల్పించే బాధ్యతను కూడా నిర్వర్తించాలి. ఒక ఖాతా నుంచి సాధారణ లావాదేవీలకు భిన్నంగా భారీ మొత్తంలో డబ్బు బదిలీ అవుతున్నప్పుడు అనుమానాస్పద లావాదేవీలను గుర్తించే సాంకేతిక వ్యవస్థలు సమర్థంగా పనిచేయాలి. నేరగాళ్లు ఉపయోగించే మ్యూల్ ఖాతాలను గుర్తించి, వాటి ద్వారా నగదు మళ్లింపును అడ్డుకోవాలి. రిజర్వ్ బ్యాంకు ఇప్పటికే బ్యాంకింగ్ వ్యవస్థలో అనుమానాస్పద ఖాతాలను గుర్తించేందుకు కృత్రిమ మేధ ఆధారిత పరిష్కారాలను ప్రోత్సహిస్తోంది. అయినప్పటికీ అవి క్షేత్రస్థాయిలో ఎంత సమర్థంగా అమలవుతున్నాయన్నదే అసలు ప్రశ్న. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు అందితే నిధులను నిలిపివేసేలా బ్యాంకులు, పోలీసు విభాగాల మధ్య సమన్వయం ఉండాలి. బ్యాంకుల లోపం నిర్ధారణ అయిన సందర్భాల్లో బాధితులకు న్యాయమైన పరిహారం అందించే స్పష్టమైన విధానం రూపొందించాలి. అయితే ప్రతి డిజిటల్ మోసానికీ బ్యాంకులనే బాధ్యులుగా చేయడం కూడా సమంజసం కాదు. కొన్నిసార్లు బాధితులే మోసగాళ్ల బెదిరింపులకు భయపడి తమంతట తామే డబ్బును బదిలీ చేస్తుంటారు. మరికొన్ని సందర్భాల్లో వ్యక్తిగత బ్యాంకు వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్‌లను తెలియజేస్తుంటారు. అందువల్ల ప్రతి ఘటనలో నేరం ఎలా జరిగింది, బ్యాంకు లేదా ఇతర సంస్థల వైఫల్యం ఎంతవరకు ఉంది, బాధితుడి పాత్ర ఏమిటి అనే అంశాలను సమగ్రంగా పరిశీలించి బాధ్యతను నిర్ణయించాలి. పరిహారం విషయంలోనూ ఒకే విధమైన ప్రమాణం కాకుండా నష్టం, నిర్లక్ష్యం, భద్రతా వైఫల్యాల ఆధారంగా నిర్ణయం తీసుకోవాలి. అదే సమయంలో బాధితుడి అవగాహన లోపాన్ని ఆసరాగా చేసుకుని సంస్థలు తమ బాధ్యత నుంచి తప్పించుకోకుండా చూడాలి. ఈ మోసాల నివారణలో టెలికాం సంస్థల పాత్రనూ విస్మరించలేం. నకిలీ గుర్తింపు పత్రాలతో సిమ్ కార్డులు పొందడం, ఇతరుల పేర్లతో ఫోన్ కనెక్షన్లు వినియోగించడం, అంతర్జాతీయ కాల్స్‌ను స్థానిక నంబర్లుగా చూపించడం వంటి అక్రమాలను అరికట్టాలి. సిమ్ కార్డుల జారీ సమయంలో కేవైసీ ధ్రువీకరణను కఠినతరం చేయాలి. వాట్సాప్ వంటి డిజిటల్ వేదికలు నకిలీ ఖాతాలు, మోసపూరిత కాల్స్‌ను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలి. అనుమానాస్పద నంబర్లపై వినియోగదారులకు హెచ్చరికలు అందించే వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, బ్యాంకులు, టెలికాం సంస్థలు, దర్యాప్తు విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే ఈ నేరాలకు అడ్డుకట్ట వేయగలుగుతాం. ప్రజల్లో అవగాహన పెంచడం కూడా అంతే ముఖ్యం. పోలీసులమని, దర్యాప్తు సంస్థల అధికారులమని ఫోన్ చేసినంత మాత్రాన ఎవరినీ నమ్మకూడదు. చట్టబద్ధంగా వీడియో కాల్ ద్వారా ఎవరినీ అరెస్ట్ చేయలేరు. విచారణ పేరుతో వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు డబ్బు బదిలీ చేయాలని ఏ ప్రభుత్వ సంస్థా కోరదు. ఇలాంటి కాల్స్ వచ్చినప్పుడు భయపడకుండా కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వాలి. మోసానికి గురైన వెంటనే 1930 జాతీయ సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు ఛ౧ఛవతీ-ఛతీఱఎవ.స్రశీఙ.ఱఅ ద్వారా వివరాలు నమోదు చేయాలి. తొలి గంటల్లోనే ఫిర్యాదు చేయడం ద్వారా డబ్బును నిలిపివేసే అవకాశాలు మెరుగుపడతాయి. డిజిటల్ విప్లవం దేశ ఆర్థిక ప్రగతికి దోహదపడాలే తప్ప ప్రజల జీవితకాల సంపాదనను దోచుకునే సాధనంగా మారకూడదు. నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం, వాటికి అనుగుణంగా భద్రతా వ్యవస్థలను కూడా బలోపేతం చేయాలి. బ్యాంకులు లాభాలకే పరిమితం కాకుండా ఖాతాదారుల ప్రయోజనాలకు ప్రాధాన్యమివ్వాలి. టెలికాం, డిజిటల్ వేదికలు తమ సేవల దుర్వినియోగాన్ని అరికట్టాలి. మోసగాళ్లకు కఠిన శిక్షలు విధించడంతో పాటు బాధితులకు కోల్పోయిన సొమ్మును తిరిగి అందించే వ్యవస్థ ఉండాలి. డిజిటల్ ఇండియా విజయానికి సాంకేతిక అభివృద్ధి ఒక్కటే సరిపోదు. ప్రజల డబ్బుకు భద్రత, వారి హక్కులకు రక్షణ, నేరాలపై సత్వర న్యాయం కూడా అంతే అవసరం. డిజిటల్ లావాదేవీల్లో సౌలభ్యం ఎంత ముఖ్యమో.. ప్రజల సొమ్ముకు భద్రత కల్పించడం అంతకంటే ముఖ్యం.

వనం రామకృష్ణ,
మేడ్చల్ జిల్లా లోకల్ గైడ్ ప్రతినిధి.

నేటి నుండే క్రిష్ణా రైల్వే స్టేషన్ నుంచి వందే భారత్ రైలు సేవలు

బిజెపిజిల్లాప్రధాన కార్య దర్శి జి.బలరాం రెడ్డి.

నారాయణపేట అక్టోబర్ 31:నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లోని క్రిష్ణా రైల్వే స్టేషన్ నుండి ఈ నెల 1 నుంచి మరో ప్రత్యే కతను సంతరించుకొని వందే భారత్ రైలు సేవలను అందించనున్నట్లు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి బలరాం రెడ్డి పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలోనే తొలి వందే భారత్ స్లీపర్ ట్రైన్ బెంగళూరు నుంచి క్రిష్ణా మీదుగా ముంబైకి తన సేవలను అందించేందుకు రంగం సిద్ధమైనట్లు ఆయన తెలిపారు. దీంతో ఈ ప్రాంత ప్రజలకు అత్యాధు నిక సదుపాయాలతో కూడిన మెరుగైన రైలు రవా ణా సౌకర్యం అందుబాటు లోకి రానున్నట్లు ఆయన తెలిపారు. వందే భారత్ రైలు సేవలు క్రిష్ణా రైల్వే స్టేషన్ లో ప్రారంభం అయ్యేందుకు విశేష కృషి చేసిన స్థానిక ఎంపీ డీకే అరుణమ్మతో పాటు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు ఈ సందర్భంగా మక్తల్ ప్రాంత ప్రజల తర పున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిరోజు రాత్రి 7:40 నిమి షాలకు వందే భారత్ రైలు క్రిష్ణా రైల్వే స్టేషన్ కు చేరుకు ని 7: 50 నిమిషాలకు బయలుదేరుతుందని ఆయన తెలిపారు. మక్తల్ ప్రాంత ప్రజలు ఈ సదుపా యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ కు బిజెపి ఘన నివాళి



నారాయణపేట అక్టోబర్ 31: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భం గా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ఆజాద్ నగర్ చౌరస్తాలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి బిజెపి నాయకులు ఘనం గా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు బి. కొండయ్య మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు స్వాతంత్ర్య సమరయోధుడిగా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడారని, బార్డోలీ సత్యాగ్రహంలో రైతుల హక్కుల కోసం పోరాడి ప్రజల నాయకుడిగా గుర్తింపు పొందారని తెలిపారు.స్వాతంత్ర్యం అనంతరం భారతదేశ తొలి ఉప ప్రధానిగా, హోం మంత్రిగా బాధ్యతలు నిర్వహించి 560కి పైగా సంస్థానాలను భారతదే శంలో విలీనం చేసి దేశ ఐక్యతకు విశేష కృషి చేశారని పేర్కొన్నారు.మరీ ముఖ్యంగా హైదరాబాద్ సంస్థానం దేశంలో విలీనం కావడం శ్రీ.సర్దార్ వల్లభ భాయ్ పటేల్ సాహసోపేత నిర్ణయం,కృషి వల్లే సాధ్యమైందని ఆయన సేవలను కొనియాడారు.ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. పరిపాలనా దక్షత, దృఢమైన నాయకత్వం, దేశ సమగ్రత కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని కొండయ్య కొనియాడా రు.ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు కర్ని స్వామి,రాజశే ఖర్ రెడ్డి మున్సిపల్ కౌన్సిల ర్ , చిన్న క్రిష్ణయ్య, చంద్రశేఖర్, సూర్య ఆంజనేయులు, టైలర్ నరేందర్ జనరల్ సెక్రటరీ, బ్యాటరీ రాజు, మహేష్ సాగర్, ఆంజనేయులు, తప్ప కృష్ణ మున్సిపల్ కౌన్సిలర్, పీకే నరసింహ మున్సిపల్ కౌన్సిలర్, విద్యాసాగర్, తప్ప అశోక్, కల్లూరి ఆంజనేయులు, పాల ప్రవీణ్, చంద్రపూర్ లారెన్స్, రవి తదితరులు పాల్గొన్నారు.

కొర్టా--చనాకా ప్రాజెక్టుపై సమగ్ర విజిలెన్స్ విచారణ జరిపించాలి

నాసిరకం పనులతో కాలువలు కూలిపోతున్నాయి.. ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం

-- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్

అదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 31 : ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ శని వారం కొర్టా--చనాకా ప్రాజెక్టును సందర్శించి, ప్రాజెక్టు నిర్మాణ పనులను, కాలువల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన కొర్టా--చనాకా ప్రాజెక్టు కాలువలు నాసిరకం పనుల కారణంగా దెబ్బతింటూ, కూలిపోతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని అన్నారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం, పనుల పర్యవేక్షణలో నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ ఖజానాకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులకు సంబంధించిన ఒప్పందాలు, టెండర్లు, అంచనాలు, నిధుల విడుదల, పనుల అమలు తదితర అంశాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అప్పటి ప్రభుత్వంలో ఈ పనుల కేటాయింపు, అమలు, పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల పాత్రను సైతం విచారణ పరిధిలోకి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ ఖజానాకు జరిగిన నష్టాన్ని అధికారికంగా అంచనా వేసి, బాధ్యులైన కాంట్రాక్టర్లు, అధికారులు, ఇతరుల నుంచి నష్టపరిహారాన్ని రికవరీ చేయాలని స్పష్టం చేశారు. సుమారు రూ.1,500 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా 50 వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యం ఉన్నప్పటికీ, కాలువల నిర్మాణం అసంపూర్తిగా ఉండటం, నిర్మించిన పనులు సైతం దెబ్బతినడం వల్ల రైతులకు ఆశించిన ప్రయోజనం అందడం లేదన్నారు. రైతుల ప్రయోజనాలు, ప్రజాధన పరిరక్షణ దృష్ట్యా ముఖ్యమంత్రి ఈ వ్యవహారంపై తక్షణమే స్పందించి ఉన్నతస్థాయి విజిలెన్స్ విచారణకు ఆదేశించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. విచారణలో తప్పులు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

రామారావు హత్య కేసుపై సీపీఎం సమరశంఖం!

అసలు నిందితులను అరెస్టు చేయాలి.

. సీపీని సస్పెండ్ చేయాలి: కొండబోయిన నాగేశ్వరరావు

కారేపల్లి, అక్టోబర్ 31 (లోకల్ గైడ్ న్యూస్): సీపీఎం రాష్ట్ర సీనియర్ నాయకులు, పాతర్లపాడు మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్య కేసులో అసలు నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని సీపీఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఏడాది గడుస్తున్నా కేసులో న్యాయం జరగకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దర్యాప్తును పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఖమ్మం పోలీస్ కమిషనర్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని కోరారు. శనివారం కారేపల్లి మండల కేంద్రంలో సామినేని రామారావు ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని కె. నరేంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు తలారి దేవప్రకాష్ పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సామినేని రామారావు హత్య జరిగి ఏడాది గడుస్తున్నా అసలు నిందితులను గుర్తించి అరెస్టు చేయడంలో పోలీస్ శాఖ విఫలమైందని విమర్శించారు. హత్యకు సంబంధించి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పలు ఆరోపణలు చేస్తున్నప్పటికీ, వారి వాంగ్మూలాలు, అందుబాటులో ఉన్న ఆధారాల ఆధారంగా సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో జాప్యం జరుగుతోందని అన్నారు. అసలు నిందితులను పక్కనపెట్టి కేసును మరో దిశకు మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అనుకూలంగా ఖమ్మం సీపీ వ్యవహరిస్తున్నారంటూ విమర్శించారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టి హత్య వెనుక ఉన్న వాస్తవాలను వెలికితీయాలని డిమాండ్ చేశారు. సామినేని రామారావు హత్య కేసులో న్యాయం జరిగే వరకు సీపీఎం పార్టీ వెనక్కి తగ్గబోదని, బాధ్యులను అరెస్టు చేసే వరకు ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రామారావు కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు హత్య కేసులోని వాస్తవాలను ప్రజల ముందు ఉంచాల్సిన బాధ్యత పోలీస్ శాఖపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముక్క సీతారాములు, కొండబోయిన ఉమావతి, అన్నారు కృష్ణ, కర్కపల్లి రాయమల్లు, మేకల రమేష్, శ్రీరాములు, శంకర్, అనూష తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

మియాపూర్ ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

అర్హులైన నిరుపేదలకు ఒక్కొక్కరికి 60 గజాల చొప్పున ఇంటి స్థలాలు

కేటాయించాలి ఏఐటీయూసీ.. వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ కొండలయ్య

శేరిలింగంపల్లి, అక్టోబర్ 31 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్‌లోని సర్వే నంబర్లు 100, 101కు సంబంధించిన భూములను ప్రభుత్వ భూములుగా గుర్తిస్తూ సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన నేపథ్యంలో, సుమారు 550 ఎకరాల 39 గుంటల భూమిని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని పేద ప్రజల సంక్షేమానికి వినియోగించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శేరిలింగంపల్లి ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. కొండలయ్య శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో వేలాది మంది నిరుపేదలు సొంత ఇళ్లు లేక అద్దె ఇళ్లలో నివసిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎన్నో సంవత్సరాలుగా ఇంటి స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ భూములు పేదల అవసరాలకు ఉపయోగపడాలని, అర్హులైన నిరుపేద కుటుంబాలను గుర్తించి ఒక్కొక్కరికి 60 గజాల చొప్పున ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు. ఒకవేళ స్థలాల పంపిణీ సాధ్యం కాకపోతే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించి ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో పేదలకు ఇచ్చిన ఇళ్ల హామీలను ప్రభుత్వం అమలు చేయాలని, ప్రభుత్వ భూములను పరిరక్షిస్తూనే పేదలకు న్యాయంగా దక్కాల్సిన ఇంటి స్థలాలు, గృహ నిర్మాణ ప్రక్రియను ఆలస్యం చేయకుండా చేపట్టాలని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేల ఎకరాల ప్రభుత్వ భూములను విక్రయించారని కొండలయ్య ఆరోపించారు. ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా ప్రభుత్వ భూములను అమ్మేందుకు ప్రయత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పేదలకు భూములు కేటాయించకుండా విక్రయించే ప్రయత్నం చేస్తే భారత కమ్యూనిస్టు పార్టీ మద్దతుతో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పేద ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

సత్తుపల్లి, అక్టోబర్ 31: లోకల్ గైడ్: సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన పున్నమినేని సత్యనారాయణ -- సూర్యావతి దంపతుల కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుక శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై నూతన వధూవరులు సంపత్ -- దుర్గ అంజలిలను ఆశీర్వదించారు. నూతన దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహనా కమల్ పాషా, వార్డు కౌన్సిలర్లు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పటేల్ కు ఏ బి వి పి ఘన నివాళి

నారాయణపేట అక్టోబర్ 31: తొలి ఉప ప్రధాని , హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు శనివారం నారాయణపేట లో ఏ బి బి పి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కన్వీనర్ సతీష్ , ఏ బి బి పి నాయకులు సర్దార్ వల్లభాయ్ పటేల్ గారికి పూలమాలలు వేసి ఘనం గా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పటేల్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివకుమార్, పూర్వ రాష్ట్ర కార్యదర్శి, తరుణ్, అజయ్, అభీ,రవి, సాయి మొదలగు ఏబీపీ కార్యకర్తలు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

కృష్ణ మండలంలో 4 వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కొనుగోలు కేంద్రాల్లో నే విక్రయించి రైతులు లబ్ది పొందాలి

తహశీల్దార్ శ్రీనివాస్

నారాయణపేట అక్టోబర్ 31: రైతులు వరి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయిం చి లబ్ది పొందాలని తహశీ ల్దార్ శ్రీనివాస్ సూచించా రు.మంత్రి శ్రీహరి ఆదేశాల మేరకు క్రిష్ణ మండలం లోని గూడెబా ల్లూరు, ముడుమా ల్, ముర హరి దొడ్డి, హిందూపూర్ గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యం లో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగింద న్నారు. ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ కు 2461 రూపా యలు,సాధారణ రకానికి 2441 రూపాయలు అదే విధంగా ఏడు సన్న రకాల ధాన్యానికి 500 రూపాయ లు బోనస్ నిర్ణయించడం జరిగిందన్నారు.ఈ కార్య క్రమంలో రెవిన్యూ ఇన్స్ క్టర్ శ్రీశైలం, అగ్రికల్చర్ ఆఫీసర్ సుదర్శన్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్య దర్శి ఆనంద్ గౌడ్, ఉపాధ్య క్షులు సకిరప్ప, కృష్ణ మండల కాంగ్రెస్ అధ్యక్షు లు విజయ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, జి పి ఓ లు, పంచాయతి సెక్రటరీలు, ఏపీఎం వనిత కుమారి, సీసీ బస్వరాజ్, వివో ఏలు, గ్రామ సంఘ ఓబీలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ని చిత్తుగా ఓడించాలి : బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి

నారాయణపేట అక్టోబర్ 31: రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను చిత్తుగా ఓడించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అమరచింత పట్టణ కేంద్రంలో బీజేపీ టౌన్ అధ్యక్షురాలు డాక్టర్ మంగా లావణ్య అంజన్ అధ్యక్ష తన జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఎన్రోల్ మెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మక్తల్ నియోజకవర్గ ఎ మ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ డాక్టర్ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క పట్టభద్రులని ఆన్లైన్ ద్వారా ఓటుహక్కు కల్పించాలని, మక్తల్ నియోజకవర్గంలోని ఏడు మండలాలనుండి 10,000 మందికి పైగా ఎన్రోల్మెంట్ చేసే విదంగా ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త కృషి చేయాలనీ పిలుపుని చ్చారు. హామీలను గాలికొ దిలేసి, ప్రజాపాలన అంటూ కలబొల్లి మాటలు మాట్లా డుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పైన మండిపడ్డారు. ఈవీఎంల ద్వారా కాకుండ బ్యాలట్ పేపర్ ద్వారా ఎన్ని కలు నిర్వహిస్తే విజయం మాదేనని విర్రవీగిన కాంగ్రెస్ పార్టీ మొన్న జరిగిన ఎమ్మె ల్సీ ఎన్నికల్లో బొక్క బోర్లా పడిందని ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ పార్టీ దుందుడుకు తనానికి విద్యావంతులు, ఉపాధ్యాయులు గట్టి బుద్ధి చెప్పారని, ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీల ను, పథకాలను అమలు చేయలేకపోతే త్వరలో తెలంగాణలో జరిగే 2 ఎమ్మెల్సీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి ఖాయమని అన్నారు .యావత్ ప్రపం చం ప్రదానమంత్రి నరేంద్ర మోదీని ఆదర్శంగా తీసుకుంటుంటే,ఈ ప్రాంత కాంగ్రెస్ బడా ఓటు చోరీ అని ఈవియం ద్వారా ఎన్ని కలు వద్దు అని చెప్ప డం ,అట రాక గజ్జులు బరు వు అన్నట్లు ఉందని అన్నా రు, కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతన్నల ఉసురు తగిలి రాబోయే ఎన్నికల లో కొట్టు కు పోవడం కాయమని అన్నారు . ఆత్మకూర్ పట్టణంలోని కోర్ట్ ఆవర ణలో బార్ అసోసియేషన్ సభ్యులను కలిసి ఎన్రోల్మెంట్ చేసుకోవలి సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సంగ్ పరివార్ జిల్లా నాయకులు లక్ష్మినారాయణ ,ఎ మ్మెల్సీ ఎన్నికల సహా ఇంచార్జ్ జిందే జ్యోతి శ్రీనివాస్ , చేనేత కార్మిక సంగం అధ్యక్షులు తిరుమల్ రఘురామ్ , ఉపాధ్యక్షులు ఒగ్గు వెంకటేష్ ,బీజేపీ రాష్ట్రనాయకులు నరాల నారాయణ , మరాటి అశోక్ ,కౌన్సిలర్లు వేద విష్ణు , పారుపల్లి ఉసన్న , మాజీ అధ్యక్షులు విజయ్ యాదవ్ ,నర్వ మండల బీజేపీ అధ్యక్షులు అజిత్ సింహ రెడ్డి , ప్రధాన కార్యదర్శి విజయ్ రామ్ ,బీజేవైఎం జిల్లా కార్యదర్ది సాయి ,మండల ఉపాధ్యక్షులు భీంసేన్, వెంకటేశ్వర్లు ,ఆత్మకూర్ పట్టణ మరియు రూరల్ అధ్యక్షులు మండ్ల సురేష్ , అశోక్ భూపాల్ , జిల్లా నాయకులు ఆనంద్ బాలరాజు తది తరులు పాల్గొన్నారు.

నవంబర్ 6 తర్వాత కూడా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అవకాశం...

అదనపు సీఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి

అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు అయ్యేలా విస్తృత ప్రచారం నిర్వహించాలి

ఫారం-18 దరఖాస్తుల స్వీకరణ, పరిశీలనను వేగవంతం చేయాలి

దరఖాస్తుదారుల విద్యార్హత, నివాస స్థితిని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలి

ఈసారి ఖమ్మం జిల్లాలో 1.5 లక్షలకు పైగా పట్టభద్రుల ఓటర్ల నమోదే లక్ష్యం

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

ఖమ్మం, అక్టోబర్ -31: లోకల్ గైడ్ : నవంబర్ 6 తర్వాత కూడా వరంగల్-- నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అవకాశం ఉందని అదనపు సీఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం ఖమ్మం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్ తో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై అదనపు సీఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు సీఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియలో మంచి పురోగతి సాధించారని అధికారులను అభినందించారు. అయితే నవంబర్ 6 చివరి తేదీగా భావించి రాజకీయ పార్టీల నుంచి తరచూ ఫిర్యాదులు వస్తున్నాయని, మరోవైపు అందిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ కూడా వేగవంతం కావాల్సి ఉందని అన్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఖమ్మం జిల్లాలో పట్టభద్రుల ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా ఫారం-18 దరఖాస్తుల స్వీకరణతో పాటు వాటి పరిశీలనను వేగవంతం చేయాలని సూచించారు. 2023 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారు ఓటరు నమోదుకు అర్హులని, అదే తేదీన డిగ్రీ పరీక్షల ఫలితాలు ప్రకటించబడిన వారు కూడా అర్హులేనని తెలిపారు. ఒరిజినల్ డిగ్రీ సర్టిఫికెట్ అందుబాటులో లేని సందర్భాల్లో సంబంధిత విద్యాసంస్థ అధిపతి ధృవీకరించిన సర్టిఫికెట్‌ను కూడా పరిశీలనకు స్వీకరించవచ్చని తెలిపారు. విద్యార్హత ధృవీకరణతో పాటు దరఖాస్తుదారుల సాధారణ నివాస స్థితిని క్షేత్ర స్థాయిలో తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్-2026 ప్రక్రియను అధికారులు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) సమర్థవంతంగా నిర్వహించిన తీరును అభినందించారు. అదే స్ఫూర్తితో ప్రస్తుతం బీఎల్ఓలందరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై దృష్టి సారించి, క్షేత్రస్థాం యిలో నివాస ధృవీకరణను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు నవంబర్ 6తో ముగిసిపోదని, ఆ తేదీ తర్వాత కూడా ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ అనంతరం డిసెంబర్ 10, 2026 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల రూపంలో దరఖాస్తులు సమర్పించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ వరకు కూడా ఫారం-18 దరఖాస్తులు సమర్పించవచ్చని, నిబంధనల ప్రకారం వాటిని స్వీకరించడం జరుగుతుందని వివరించారు. ఈ విషయాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు, పట్టభద్రులకు, క్షేత్రస్థాయి ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని సూచించారు.బీఎల్ఓల ప్రధాన బాధ్యత దరఖాస్తుదారుల నివాస స్థితిని క్షేత్రస్థాయిలో ధృవీకరించడమేనని తెలిపారు. ఒకే ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో ఆన్‌లైన్ దరఖాస్తులు రావడం, ఒకే ఐడీ ద్వారా వందల సంఖ్యలో దరఖాస్తులు సమర్పించడం వంటి సందర్భాల్లో ప్రత్యేక అప్రమత్తత అవసరమని పేర్కొన్నారు. ఒకే ఐడీ ద్వారా పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చినప్పుడు వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, వాస్తవాలను ధృవీకరించిన తర్వాతే ఆమోదించాలని సూచించారు. అనుమానాస్పద దరఖాస్తుల విషయంలో క్షేత్రస్థాయి విచారణ చేపడుతూనే, అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు కావచ్చనే సానుకూల సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.ఫారం-18 దరఖాస్తుల పరిశీలన అనంతరం పోలింగ్ కేంద్రాల కేటాయింపును కూడా అత్యంత జాగ్రత్తగా ప్రణాళిక రూపొందించి చేపట్టాలని సూచించారు. ఓటర్లకు సౌకర్యంగా ఉండేలా పోలింగ్ కేంద్రం ఉండే విధంగా ప్రతిపాదనలు రూపొందించాలని, అవసరమైన జంబో బ్యాలెట్ బాక్సులను ముందుగానే గుర్తించాలని తెలిపారు.ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరుగా నమోదు కావడం చట్టరీత్యా నేరమని, డబుల్ ఓటు నమోదు చేసుకునే వారిపై శిక్షార్హమైన చర్యలు ఉంటాయనే విషయాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని సూచించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వరంగల్-- నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేందుకు అర్హులైన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు.2024 ఎన్నికల సమయంలో ఖమ్మం జిల్లా నుంచి మొత్తం 83,879 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారని, ప్రస్తుత నమోదు ప్రక్రియలో ఇప్పటివరకు 73,898 దరఖాస్తులు అందాయని కలెక్టర్ తెలిపారు. ఈసారి జిల్లాలో 1.5 లక్షలకు పైగా పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ, వారి సూచనలు, సలహాలను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రతి అర్హుడైన పట్టభద్రుడు ప్రస్తుత ప్రక్రియలో తప్పని సరిగా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు.2023 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. ముఖ్యంగా 25 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల పట్టభద్రులను గుర్తించి, వారికి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటరు నమోదుకు సంబంధించి సందేహాలను నివృత్తి చేసేందుకు కాల్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.నవంబర్ 6 తర్వాత కూడా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అవకాశం ఉందనే సమాచారాన్ని క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి నివాస స్థితిని ధృవీకరించే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల కేటాయింపును కూడా ఓటర్లకు సౌకర్యవంతంగా ఉండేలా ముందస్తు ప్రణాళికతో చేపట్టాలని తెలిపారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఫారం-18 దరఖాస్తుల విచారణ బాధ్యతలను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (ఆర్ఐలు), సీనియర్ అసిస్టెంట్ కేడర్ సిబ్బందికి అప్పగించినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో అందిన ఫారం-18 దరఖాస్తులను ప్రతిరోజూ డౌన్‌లోడ్ చేసుకొని పరిశీలించాలని అధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు.క్షేత్రస్థాయి అధికారులు బూత్ స్థాయి అధికారుల సహకారంతో దరఖాస్తుదారుల ఒరిజినల్ సర్టిఫికెట్లను, వారు సంబంధిత ప్రాంతంలో సాధారణ నివాసితులుగా ఉన్నారా లేదా అనే అంశాన్ని పరిశీలించి విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుతం దరఖాస్తుల కేటాయింపు కోసం 118 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నవంబర్ 6, 2026 వరకు అందే దరఖాస్తుల ఆధారంగా పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ప్రతిపాదనలను నవంబర్ 10, 2026లోగా సమర్పించనున్నట్లు పేర్కొన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితా ముసాయిదాను నవంబర్ 25, 2026న ప్రచురించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముసాయిదా జాబితాపై డిసెంబర్ 10, 2026 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు సమర్పించవచ్చని పేర్కొన్నారు. అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను డిసెంబర్ 25, 2026లోగా పరిష్కరించి, డిసెంబర్ 30, 2026న తుది పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్ డీ. వేణుగోపాల్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, కొత్తగూడెం ఆర్డీవో మధు, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి పట్టణంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .

సత్తుపల్లి : లోకల్ గైడ్:పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సదుపాయాలు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహనా కమల్ పాషా, వార్డు కౌన్సిలర్లు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిరలో ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

మధిరఅక్టోబర్ 31, ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిరలో ప్రిన్సిపాల్ జి.శంకర్ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవం మరియు భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. దేశంలోని సంస్థానాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి భారతదేశ ఐక్యత, సమగ్రతకు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. దేశ సమైక్యతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని ప్రిన్సిపాల్ జి. శంకర్ పేర్కొన్నారు. అనంతరం భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ ప్రధానిగా ఆమె అందించిన సేవలను, దేశ అభివృద్ధికి చేసిన కృషిని స్మరించుకున్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంలో ఆమె చూపిన నాయకత్వాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి.శంకర్ గారు మాట్లాడుతూ, విద్యార్థులు జాతీయ సమైక్యతా భావాన్ని అలవర్చుకొని, కులమతాలు, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఐకమత్యంతో జీవించాలని సూచించారు. దేశ అభివృద్ధికి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ బితౌరియా, కృష్ణ, సాంబయ్య, విక్రమ్ గురవయ్యఅధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని జాతీయ ఐక్యత ప్రాముఖ్యతను తెలుసుకున్నారు.

ఇందిరా గాంధీ 42వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

సత్తుపల్లి, అక్టోబర్ 31 లోకల్ గైడ్: భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారి 42వ వర్ధంతిని పురస్కరించుకుని సత్తుపల్లి పట్టణంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న ఇందిరా గాంధీ గారి విగ్రహానికి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలను, దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆమె చేసిన కృషిని స్మరించుకున్నారు. దేశ అభివృద్ధి కోసం ఆమె తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు, ప్రజాసేవ పట్ల ఆమెకు ఉన్న నిబద్ధత నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహనా కమల్ పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, వార్డు కౌన్సిలర్లు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని ఇందిరా గాంధీ గారికి ఘనంగా నివాళులర్పించారు.

పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఘనంగా వీడ్కోలు

-ప్రజలకు, పోలీస్ శాఖకు అందించిన సేవలు ప్రశంసనీయం

-సైబరాబాద్ సీపీ డాక్టర్..ఎం రమేష్

సైబరాబాద్, అక్టోబర్ 31 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో శనివారం కమిషనరేట్ కార్యాలయంలోని ఆడిటోరియంలో పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీస్ అధికారులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..పదవీ విరమణ పొందిన అధికారులు తమ సుదీర్ఘ సేవా కాలంలో ప్రజలకు, పోలీస్ శాఖకు అందించిన విశిష్ట సేవలు అభినందనీయమని కొనియాడారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజాసేవ, నేర నియంత్రణతో పాటు పోలీస్ శాఖ అభివృద్ధికి వారు చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. వారి సేవాభావానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని, తమ అనుభవాన్ని సమాజ శ్రేయస్సు కోసం వినియోగించుకోవాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన వారిలో బాలానగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ-1889 మహమ్మద్ హాజీ మియా, రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ-883 జె.రవీందర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ (అడ్మిన్) టి.అన్నపూర్ణ, స్పెషల్ బ్రాంచ్ డీసీపీ వై.వి.ఎస్.సుధీంద్ర, కార్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ పి. సంజీవ, జేఏఓ (బడ్జెట్) బి.నర్సింహారావు, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమాకర్, కో-ఆపరేటివ్ సొసైటీ ఇన్‌చార్జి ఎస్ఐ జి.మల్లేశం, సైబరాబాద్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.శ్రీనివాస్, జి. గోపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జె.మల్లేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కె. శ్రీనివాస్, కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ పి.అశోక్, అలాగే పలువురు డీసీపీలు, ఏసీపీలు, పోలీస్ అధికారులు, అసోసియేషన్ సభ్యులు, కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణే లక్ష్యం.. సంక్షేమమే ధ్యేయం!

నవంబర్ నెల సారపాకలో టీజేఎంయూ ద్వితీయ మహాసభలు

మహాసభలకు ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులు అధిక సంఖ్యలో తరలిరావాలి

టీజేఎంయూ పినపాక నియోజకవర్గ అధ్యక్షులు కొర్స రవి

పినపాక : లోకల్ గైడ్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం కలమెత్తి పోరాడే జర్నలిస్టులు నేడు తమ హక్కులు, వృత్తి భద్రత, సంక్షేమం కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ (టీజేఎంయూ) పినపాక నియోజకవర్గ అధ్యక్షులు కొర్స రవి ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నవంబర్ నెలలో పినపాక నియోజకవర్గం, బూర్గంపాడు మండలం సారపాకలో యూనియన్ ద్వితీయ మహాసభలను ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. టీజేఎంయూ తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ (ఎన్ యూ జే ఐ-- నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా) అనుబంధంగా కొనసాగుతోందని తెలిపారు. యూనియన్ ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షులు ఇనపనూరి ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ యాదవ్, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి. ఉదయ్ రాఘవేంద్రతో పాటు జిల్లా కమిటీ సభ్యులు మహాసభలకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొర్స రవి మాట్లాడుతూ.. సమాజ హితం కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టులకు నేడు వృత్తి భద్రత, ఆరోగ్య రక్షణ, సంక్షేమ సదుపాయాలు కరువయ్యాయని అన్నారు. సొంత ఇళ్లు లేక అనేకమంది పాత్రికేయులు అద్దె ఇళ్లలో జీవనం సాగిస్తున్నారని, వార్తా సేకరణలో భాగంగా విధులు నిర్వహించే జర్నలిస్టులపై బెదిరింపులు, అక్రమ కేసులు నమోదవడం ఆందోళనకరమన్నారు. జర్నలిస్టుల హక్కుల సాధనకు ఐక్య పోరాటమే మార్గమని స్పష్టం చేశారు. రాజకీయ, వ్యక్తిగత భేదాలను పక్కనపెట్టి వర్కింగ్ జర్నలిస్టులంతా ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, హక్కుల సాధనకు మహాసభలను వేదికగా మలుచుకోవాలని తెలిపారు. పినపాక నియోజకవర్గ పరిధిలోని పినపాక, బూర్గంపాడు, అశ్వాపురం, మణుగూరు, కరకగూడెం, గుండాల మండలాలకు చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులందరూ ఆహ్వానితులేనని పేర్కొన్నారు. జర్నలిస్టు మిత్రులు అధిక సంఖ్యలో తరలివచ్చి టీజేఎంయూ ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలని కొర్స రవి కోరారు.

ప్రజాసేవే లక్ష్యం.. ప్రాణదానమే మహాదానం!

జిల్లా ఎస్పీ డా. శబరీష్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి రమేష్ నాయక్.

లోకల్ గైడ్ అక్టోబర్ 31.మహబూబాబాద్ : పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో రక్తదాన శిబిరం – పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు జ్యోతి రమేష్ నాయక్. ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏబీ ఫంక్షన్ హాల్ లో పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆపదలో ఉన్న రోగులకు సకాలంలో రక్తం అందించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఆరోగ్యంగా ఉన్నవారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం భారత ఐక్యతకు ప్రతీక, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ సమగ్రత, ఐక్యత కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలు వార్డుల కౌన్సిలర్లు, డీఎస్పీ తిరుపతి, పట్టణ సీఐ లు రఘుపతి రెడ్డి, అంజలి దేవి, ఎస్సై లు ఉమా, అంజనమ్మ, రాజా, ఏఎస్ఐ లు, జిల్లా పోలీస్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు. రక్తదాన శిబిరంలో రక్తదాతను అభినందిస్తున్న ఎస్పీ డా. శబరీష్, మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి రమేష్ నాయక్ మరియు రెడ్ క్రాస్ ప్రతినిధులు.

గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా మొక్కలు నాటిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

లోకల్ గైడ్ అక్టోబర్ 31. మహబూబాబాద్ : మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ సత్యవతి రాథోడ్ తన పుట్టినరోజు సందర్భంగా రామచంద్రపురంలోని తన నివాసంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగ మొక్కలు నాటారు ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణపై యువతతో పాటు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారుబిగ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణకు విశేష కృషి చేస్తున్న మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గిరిజన విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, యూనిఫామ్‌ల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

ఐటీడీఏ పీవో బీ రాహుల్

భద్రాచలం, లోకల్ న్యూస్ : ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల పోస్ట్‌మెట్రిక్, ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్‌ల ఆన్‌లైన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదేశించారు. ప్రతి విద్యార్థికి నాలుగు జతల యూనిఫామ్‌లు అందించాలని, పాఠశాలలు, వసతి గృహాలకు సంబంధించిన అన్ని బిల్లులను పెండింగ్ లేకుండా నవంబర్ 10వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే హెచ్ఎంలు, వార్డెన్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏటీడీవోలు, హెచ్ఎంలు, వార్డెన్లతో జూమ్ సమావేశం నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సూచనల మేరకు విద్యార్థులకు సంబంధించిన ఏ అంశమూ పెండింగ్‌లో ఉండకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పాఠశాలలకు సంబంధించిన బిల్లులు, కాస్మోటిక్, డైట్ ఛార్జీల బిల్లులను అక్టోబర్ నెల వరకు క్లియర్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను నవంబర్ 4వ తేదీలోగా పరిష్కరించాలని ఆదేశించారు. విద్యార్థుల కాస్మోటిక్ ఛార్జీలు సకాలంలో వారి బ్యాంకు ఖాతాల్లో జమయ్యేలా చూడాలని, ఖాతాలు లేని విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి బ్యాంకు ఖాతాలు తెరిపించే ప్రక్రియను నవంబర్ 8వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. ప్రతి విద్యార్థికి నాలుగు జతల యూనిఫామ్‌లు అందేలా చర్యలు తీసుకోవాలని, టైలర్ల ద్వారా త్వరగా కుట్టించి పంపిణీ చేయాలని సూచించారు. యూనిఫామ్‌లు అందించిన అనంతరం సంబంధిత ఫొటోలను ఏటీడీవోలకు పంపించాలన్నారు. పోస్ట్‌మెట్రిక్, ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం విద్యార్థుల బ్యాంకు ఖాతాల వివరాలను ఈపాస్‌లో నమోదు చేయాలని, కుల ధ్రువీకరణ పత్రాల విషయంలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే సంబంధిత తహసీల్దార్లకు సర్క్యులర్ జారీ చేస్తానని తెలిపారు. ఉద్దీపకం వర్క్‌బుక్-3 నిర్వహణ సక్రమంగా జరగాలని, వారధి పుస్తకంలోని పోటీ పరీక్షలకు సంబంధించిన అంశాలను ప్రతిరోజూ రెండు పీరియడ్ల పాటు విద్యార్థులకు బోధించాలని ఆదేశించారు. డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, ఏటీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ నిర్వహించి, విద్యార్థులకు బోధన జరుగుతున్న తీరుపై ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలన్నారు. పాఠశాలలకు సరఫరా చేసే నిత్యావసర సరుకుల నాణ్యతను పరిశీలించాలని, నాణ్యత లేని సరుకులను వెంటనే వెనక్కి పంపించాలని సూచించారు. నవంబర్ 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్న జన్‌జాతీయ గౌరవ దివస్ ఉత్సవాల్లో భాగంగా ప్రతి పాఠశాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతోపాటు వ్యాసరచన, క్విజ్, మహనీయుల జీవిత చరిత్రలపై కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఫొటోలను పంపించాలని ఆదేశించారు. నవంబర్ 10వ తేదీలోగా అన్ని పెండింగ్ పనులను పూర్తి చేయాలని, సమస్యలు ఎదురైతే వెంటనే డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, ఏటీడీవోల దృష్టికి తీసుకురావాలని హెచ్ఎంలు, వార్డెన్లకు సూచించారు. నవంబర్ 15వ తేదీన అన్ని పాఠశాలల హెచ్ఎంలు, వార్డెన్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి చందన, ఇన్‌చార్జి ఏవో రామకృష్ణారెడ్డి, స్టోర్ ఇన్‌చార్జి రమణ తదితరులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన

బాలికల విద్య, భద్రత, సమాన హక్కులే సాధికారతకు పునాది

జగద్గిరిగుట్ట, అక్టోబర్ 31 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణతో పాటు బాలికా సాధికారత లక్ష్యంగా జగద్గిరిగుట్ట పాఠశాలలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులలో బాధ్యతను పెంపొందించడంతో పాటు బాలికల హక్కులు, విద్య, భద్రత, సమాన అవకాశాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్, ఉపాధ్యాయులు, మ్యాజిక్ బస్ సిబ్బంది పాల్గొన్నారు. మ్యాజిక్ బస్ ఫ్యూచర్ స్కిల్స్ ఎడ్యుకేటర్లు కె.సంధ్యా రాణి, సీఎం సయీదా బేగం కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నీటిని పొదుపుగా వినియోగించడం, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, ప్రకృతి వనరులను సంరక్షించడం, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరాన్ని వివరించారు. నీరు జీవకోటికి ఆధారమని, నీటి వృథాను అరికట్టి భావితరాలకు నీటి వనరులను అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. అలాగే, అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలికల విద్య, భద్రత, సమాన హక్కులు, ఆత్మవిశ్వాసం, స్వావలంబన, సాధికారతపై ప్రత్యేక అవగాహన కల్పించారు. బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు సమాన అవకాశాలు కల్పిస్తే వారు తమ లక్ష్యాలను సాధించి సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ప్రతి నీటి బొట్టును కాపాడుతూ, పచ్చని ప్రకృతిని పరిరక్షిస్తూ, ప్రతి బాలికకు సమాన అవకాశాలు కల్పించాలనే సందేశాన్ని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో సామాజిక బాధ్యత, పర్యావరణ స్పృహ, బాలికల పట్ల గౌరవభావం పెంపొందుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

తాళ్ల సింగారం లో ప్రారంభమైన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ అక్టోబర్ 31 (లోకల్ గైడ్) : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తాళ్ల సింగారం పి పి సి సెంటర్ ను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ మస్తాన్ బాబు యాదవ్ లు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాలు కురుస్తున్నందున రైతులు ధాన్యం తడవకుండా ఉండడానికి తార్పాలిన్ లు తెచ్చుకోవాలని ధాన్యంలో తాలు, పేడ్డ లేకుండా చూసుకోవాలని కోరారు. ప్రభుత్వం సూచించిన సన్నరకం ధాన్యం క్వింటా కు రూ. 500 బోనస్ ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్ పోలేపల్లి లక్ష్మీ ముత్తయ్య, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వైస్ చైర్మన్ శివారెడ్డి, బొబ్బిళ్ళ రాజేందర్, సూర్కంటి లక్ష్మమ్మ, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, సుర్కంటి రామిరెడ్డి, శ్రీధర్ రెడ్డి సుర్వి నరసింహ గౌడ్, చిన్నగోని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆర్టీసీ కండక్టర్ ప్రవళికకు ఎమ్మెల్యే కూనంనేని పరామర్శ

మణుగూరు : లోకల్ గైడ్ న్యూస్ : హైదరాబాద్‌లోని సాయి సంజీవని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) మణుగూరు డిపో కండక్టర్ గుడిమెట్ల ప్రవళికను భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పరామర్శించారు. ప్రవళిక ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంబంధిత వైద్యులతో మాట్లాడి ప్రవళికకు మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లారు. అనంతరం ప్రవళిక తల్లిని కలిసి ధైర్యం చెప్పారు. ప్రవళికకు మెరుగైన వైద్యం అందించే విషయంలో అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సీపీఐ, ఏఐటీయూసీ, ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ ఎల్లప్పుడూ తమ కుటుంబానికి తోడుగా ఉంటాయని హామీ ఇచ్చారు. కష్టకాలంలో కార్మికులకు అండగా నిలవడమే వామపక్షాల నిబద్ధతని, కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం సీపీఐ, ఏఐటీయూసీ నిరంతరం పోరాటం చేస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ డీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి గా: షేక్ హనీఫ్

మైనార్టీ వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తా

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి భువనగిరి అక్టోబర్ 31 (లోకల్ గైడ్): యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శిగా మోత్కూర్ మున్సిపాలిటీకి చెందిన షేక్ హనీఫ్ నియమితులయ్యారు. వారికి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ మైనార్టీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ అయాజ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన విశ్వాసానికి అనుగుణంగా నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ జిల్లాలోని మైనార్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ డీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శిగా తనను నియమించిన సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ ఇర్ఫాన్ అలీ, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, టీపీఎంసీ ఉపాధ్యక్షురాలు డా. బోయలపల్లి రేఖ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా క్రమశిక్షణతో పనిచేస్తానని పేర్కొన్నారు. జిల్లాలోని మైనార్టీ వర్గాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు సమర్థవంతంగా అందేలా కృషి చేస్తానని హనీఫ్ చెప్పారు. ముఖ్యంగా మైనార్టీ విద్యార్థులకు విద్యా అవకాశాలు, యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక స్వావలంబనతో పాటు సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. మైనార్టీ వర్గాల సమస్యలను పార్టీ నాయకత్వం, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. మోత్కూర్ మున్సిపాలిటీకి చెందిన హనీఫ్ కు జిల్లా స్థాయిలో కీలకమైన బాధ్యత దక్కడంపై కాలనీ వాసులు, గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు, హర్షం వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో అర్నబ్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఖమ్మం సర్కిల్ బృందాల యుద్ధప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు

క్షేత్రస్థాయిలో మరమ్మతు పనుల్లో నిమగ్నమైన విద్యుత్ సిబ్బంది, కాంట్రాక్టర్లు

ఖమ్మం, అక్టోబర్ 31: లోకల్ గైడ్: ఆంధ్రప్రదేశ్‌లో అర్నబ్ తుఫాను ప్రభావిత ప్రాంతాలైన వెట్లపాలెం, కొప్పిగుంట, తిమ్మాపురం, ఇనవోలు, నకరం, అమలాపురం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కోసం ఖమ్మం సర్కిల్ నుంచి పంపించిన విద్యుత్ సహాయక బృందాలు ఆయా ప్రాంతాలకు చేరుకుని క్షేత్రస్థాయిలో మరమ్మతు పనులను ప్రారంభించాయి. తుఫాను కారణంగా దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించి, స్థానిక ప్రజలకు వీలైనంత త్వరగా విద్యుత్ సరఫరా అందించేందుకు సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారు. కేవలం ఖమ్మం సర్కిల్ నుంచే 50 విద్యుత్ సహాయక బృందాల్లో 468 మంది సిబ్బంది, 36 వాహనాలతో తుఫాను ప్రభావిత ప్రాంతాలకు తరలివెళ్లి విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో పాల్గొంటున్నారు. పలువురు విద్యుత్ కాంట్రాక్టర్లు తమ సిబ్బంది, ప్రత్యేక బృందాలు, అవసరమైన యంత్ర పరికరాలతో ఈ సహాయక చర్యల్లో భాగస్వాములయ్యారు. తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న విద్యుత్ లైన్లు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి, వాటి మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతున్నారు. అవసరమైన విద్యుత్ సామగ్రిని వినియోగిస్తూ, విద్యుత్ సరఫరాను వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు సిబ్బంది కృషి చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రభావిత ప్రాంతాల్లో మరమ్మతు పనులను వేగవంతం చేస్తున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ వికాస్ రాజ్, ఐఏఎస్ గారి మార్గదర్శకత్వంలో, టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ శ్రీ వరుణ్ రెడ్డి గారి పర్యవేక్షణలో ఈ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఖమ్మం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి మాట్లాడుతూ, విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు సేవలందించడం విద్యుత్ శాఖ సిబ్బంది బాధ్యత అని, తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు ఖమ్మం సర్కిల్ సిబ్బంది, కాంట్రాక్టర్లు మరియు వారి బృందాలు అంకితభావంతో పనిచేస్తున్నాయని, ప్రజలకు త్వరితగతిన విద్యుత్ సరఫరా అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

ఇందిరాగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



లోకల్ గైడ్ (31అక్టోబర్ కామారెడ్డి టౌన్) : కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారి ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేని సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ సమగ్రత, సమైక్యత కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలను, దేశ అభివృద్ధికి ఆమె అందించిన కృషిని స్మరించుకున్నారు. దేశ ప్రజల సంక్షేమం కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు, అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మాజీ సి డి సి చైర్మన్ కారంగుల అశోక్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అజ్మత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పున్న రాజేశ్వర్, మైనారిటీ సెల్ మాజీ చైర్మన్ సిరాజుద్దీన్, అంతంపల్లి పిఎసిఎస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇసుక రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు అమ్జాద్, కాళ్ల గణేష్, లడ్డు ఇమ్రాన్, గంగాధర్, చిట్టిబాబు, గ్యార సాయిలు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి భరత్ టింకు ,కో ఆప్షన్ సభ్యులు ముబాషీర్ ,అలీబిన్ అబ్దుల్లా, ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షుడు సుఫియన్, జమీల్ నరేష్, లక్క పత్ని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ప్రభుత్వ డిగ్రీ కళాశాల పిచ్చోడాలో మానసిక ఆరోగ్య పై అవగాహన కార్యక్రమం

అదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 31 : ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇచ్చోడలో మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇచ్చోడలో ఈరోజు మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కళాశాల నోడల్ అధికారి, అసోసియేట్ ప్రొఫెసర్ డా. సరస్వతి వైస్ ప్రిన్సిపాల్ గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సామాజిక సంస్కర్త, న్యాయవాది, అట్టెం రాములు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువు, భవిష్యత్తు, వ్యక్తిగత జీవితాలకు సంబంధించిన అనేక ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారని, వాటిని సమర్థంగా అధిగమిస్తూ మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ప్రేమపూర్వకమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో పెరుగుతూ ఆత్మవిశ్వాసాన్ని అలవర్చుకోవాలని సూచించారు. జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటిని సాధించే దిశగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మానసిక ప్రశాంతతను పెంపొందించుకోవడానికి యోగా, ధ్యానం వంటి ఆరోగ్యకరమైన కార్యక్రమాలను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు. మానసిక ఆరోగ్యం మెరుగ్గా ఉన్నప్పుడే ఆలోచనల్లో స్పష్టత, పనిలో ఏకాగ్రత, జీవితంలో సానుకూల దృక్పథం పెరుగుతాయి. విద్యార్థులు ఒత్తిళ్లకు లోనుకాకుండా, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటూ, పరస్పర ప్రేమాభిమానాలతో కూడిన వాతావరణంలో తమ వ్యక్తిత్వాన్ని వికసింపజేసుకోవాలని ఆయన సూచించారు. లక్ష్యసాధనకు మానసిక ఆరోగ్యం పునాది అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో డా. మురళి, డా.మధు. ప్రభాత్ రావ్, టి.నర్సయ్య విజయ్ కుమార్, డా. సరితా రాణి, డా.రాధ, సుభాష్, మాధురి, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన అభ్యర్థులు నవంబర్ 4లోగా దరఖాస్తు చేసుకోవాలి -- పీవో రాహుల్

మణుగూరు, టేకులపల్లిలో రెండు ఉద్యోగ ఖాళీలు..

ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

అతిథి అధ్యాపకుడికి రూ.32,500, విద్యార్థి సలహాదారుకు రూ.35,400 గౌరవ వేతనం

భద్రాచలం : లోకల్ గైడ్ న్యూస్ : 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి అతిథి డిగ్రీ అధ్యాపకులు, విద్యార్థి సలహాదారు పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి అంతర్జాలం ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం ప్రాంతీయ సమన్వయ అధికారి పరిధిలోని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు చెందిన అర్హులైన అభ్యర్థులు తాత్కాలిక ప్రాతిపదికన పనిచేసేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ నియామకాల్లో భాగంగా మణుగూరులోని గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలలో ప్రజా పరిపాలన అధ్యాపక పోస్టు ఒకటి, టేకులం అతిథి డిగ్రీ అధ్యాపకుడు (ప్రజా పరిపాలన) : గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి సంబంధిత అంశంలో కనీసం 55 శాతం మార్కులతో స్నాతకోత్తర పట్టా పూర్తి చేసి ఉండాలి. సంబంధిత అంశంలో జాతీయ అర్హత పరీక్ష లేదా రాష్ట్ర అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఉండాలి లేదా పరిశోధనా పట్టా కలిగి ఉండాలి. ఎంపికైన వారికి నెలకు రూ.32,500 గౌరవ వేతనం చెల్లిస్తారు. విద్యార్థి సలహాదారు : టేకులపల్లి ఏకలవ్య ఆదర్శ పాఠశాల పోస్టుకు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి మనోవిజ్ఞాన శాస్త్రం లేదా వైద్య మనోవిజ్ఞాన శాస్త్రంలో స్నాతకోత్తర పట్టాతో పాటు, గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం లేదా సంస్థ నుంచి మార్గదర్శకత్వం, సలహా సేవల్లో ఏడాది కాలపు డిప్లొమా పూర్తి చేసి ఉండాలి. ఎంపికైన అభ్యర్థికి నెలకు రూ.35,400 గౌరవ వేతనం చెల్లిస్తారు. అభ్యర్థుల విద్యార్హతల ప్రతిభ ఆధారంగా దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన వారికి అసలు ధ్రువపత్రాల పరిశీలనతో పాటు బోధనా ప్రదర్శన, ముఖాముఖి నిర్వహిస్తారు. సంబంధిత ఎంపిక కమిటీ నిర్ణీత మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ చేపడుతుందని పీవో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఖమ్మం ప్రాంతీయ సమన్వయ అధికారి కార్యాలయ అంతర్జాల వేదిక ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు వెబ్సైట్ : https://rcokhammam.free.nf/notifications/lab/index.html దరఖాస్తులో విద్యార్హతలు, అనుభవం, ఇతర వివరాలను సక్రమంగా నమోదు చేయాలని, ధ్రువపత్రాల పరిశీలన సమయంలో అసలు పత్రాలను తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు. దరఖాస్తులకు చివరి గడువు నవంబర్ 4, 2026 సాయంత్రం 5 గంటల వరకులిలి మాత్రమేనని స్పష్టం చేశారు. నిర్ణీత విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, తప్పుడు సమాచారం లేదా నకిలీ ధ్రువపత్రాలు సమర్పిస్తే దరఖాస్తులు తిరస్కరించబడతాయని హెచ్చరించారు. ఈ నియామకాలు 2026-27 విద్యా సంవత్సరానికి తాత్కాలిక ప్రాతిపదికన మాత్రమే చేపడుతున్నట్లు తెలిపారు. ఎంపిక ప్రక్రియకు సంబంధించి ప్రాంతీయ సమన్వయ అధికారి, ఖమ్మం వారి నిర్ణయమే అంతిమమని, ఖాళీలను పెంచడం, తగ్గించడం లేదా ప్రకటనను పూర్తిగా రద్దు చేసే అధికారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి ఉంటుందని ప్రాంతీయ సమన్వయ అధికారి గురుకులం బి. అరుణకుమారి వెల్లడించారు.

గిరిజన చిన్నారులకు పోలీసుల చేయూత.. 100 మందికి దుస్తుల పంపిణీ

గిరిజన గ్రామాల అభివృద్ధికి పోలీస్ శాఖ కృషి -- డీ ఎస్ పీ అరుణ్ కుమార్

చర్ల : లోకల్ గైడ్ న్యూస్ : గిరిజన గ్రామాల ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ

అండగా ఉంటుందని భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో చర్ల మండల పరిధిలోని చెన్నాపురం, ఎర్రంపాడు గిరిజన గ్రామాల్లో కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెండు గ్రామాలకు చెందిన 100 మంది చిన్నారులకు దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో పోలీస్ శాఖ అండగా ఉంటుందని, గిరిజన గ్రామాల అభివృద్ధి, సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. చిన్నారుల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించాలని, వారికి నాణ్యమైన విద్య అందించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజు వర్మ, ఎస్సై నర్సిరెడ్డి, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్ల బాయ్ పటేల్ చిత్ర పటానికి పులమల వేసి ఘనంగా నిర్వహించచడు జిల్లా కలెక్టర్.

లోకల్ గైడ్(31అక్టోబర్ కామారెడ్డి టౌన్) : దేశ సమైక్యత,సమగ్రతల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాసిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.దేశాన్ని ఐకమత్యంగా ఉంచడంలో కృషిచేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యత దినోత్సవం గా నిర్వహించుకుంటున్నామని , దేశానికి దిశ,నిర్దేశం చేసిన ఆయన చిరస్మరణీయుడని అన్నారు. అనంతరం దేశ ఐకమత్యం,సమగ్రత,భద్రతను కాపాడటానికి స్వయంగా అంకిత మవుతానని,దేశ అంతర్గత భద్రతను పటిష్ట పరచడానికి స్వీయ తోడ్పాటు నందిస్తానని జిల్లా కలెక్టర్ అధికారులు,ఉద్యోగుల చే రాష్ట్రీయ ఏక్తా దినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు . రెవెన్యూ అదనపు కలెక్టర్ విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, డి ఆర్ ఓ పాండు, జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా భారతరత్న ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

ఎమ్మెల్యే నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి -- సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

కరకగూడెం : లోకల్ న్యూస్ : భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు, త్యాగాలను నాయకులు స్మరించుకున్నారు. దేశ అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన గొప్ప నాయకురాలని పేర్కొన్నారు. అనంతరం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆశీస్సులతో కరకగూడెం మండలం నుంచి బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియమితులైన గొగ్గలి రవి, పునెం శ్యాం కుమారిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, గౌరవం కల్పిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించే నాయకులు, కార్యకర్తలకు సముచిత అవకాశాలు కల్పించడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే నాయకత్వంలో కరకగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక సభ్యుడు నాగబండి వెంకటేశ్వర్లు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చౌలం కేశవరావు, సర్పంచులు పోలేబోయిన సుజాత, ఎర్రం పొట్టయ్య, తోలెం రమేష్, బాడిష పార్వతి, ఉపసర్పంచులు పూజారి వెంకన్న, గాంధర్ల రామనాథం, మాజీ ఉపసర్పంచ్ బాడిష లక్ష్మీనారాయణ, మండల నాయకులు షేక్ రఫీ, గొగ్గలి కృష్ణ, చందా శ్యాం, జిమ్మిడి నవీన్, గోగు సాయి, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

122 వరోజు కు చేరిన లయన్స్ క్లబ్ నిత్య 'అన్న దానం'

నారాయణపేట అక్టోబర్ 31: మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణ పేట ఆధ్వ ర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమ ములో భాగంగా శనివారం నాటికి 12 వరోజు లకు చేరింది. దేవిదాస్ కాంబ్లీ తన జన్మదినం సందర్భంగా అన్నదానం స్పాన్సర్ చేశారు.ఈ అన్నదాన కార్యక్రమాన్ని వివేకానంద మున్సిపల్ పార్క్ వద్ద ఎన్ ఎచ్ ఎం ఉద్యోగులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడు తూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో యులయన్స్ సరిత బట్టాడ్ , శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్వాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మిర్చి, క్యాప్సికం సాగుతో అధిక లాభాలు రైతుకు కలెక్టర్ ప్రశంసలు

కూరగాయల సాగుతో తక్కువ పెట్టుబడికి అధిక ఆదాయం పొందవచ్చని తెలిపిన రైతు

లోకల్ గైడ్ (31కామారెడ్డి టౌన్) : కామారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ గారు కోమిరెడ్డి అంజయ్య గారు సాగు చేస్తున్న మిర్చి మరియు క్యాప్సికం తోటలను సందర్శించి, పంటల సాగు విధానం, దిగుబడి, మార్కెటింగ్, రైతుకు వస్తున్న ఆదాయం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు కోమిరెడ్డి అంజయ్య గారు మాట్లాడుతూ, తాను గత మూడు సంవత్సరాలుగా క్యాప్సికం పంటను సాగు చేస్తున్నానని తెలిపారు. ఒక ఎకరా విస్తీర్ణంలో క్యాప్సికం సాగు చేసి సుమారు 30 టన్నుల దిగుబడిని సాధించినట్లు వెల్లడించారు. పండించిన పంటను టన్నుకు రూ.40,000 చొప్పున విక్రయించగా, మొత్తం రూ.12 లక్షల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. సాగు ఖర్చులు, ఇతర వ్యయాలు పోను సుమారు రూ.10 లక్షల వరకు నికర ఆదాయం పొందినట్లు సంతోషం వ్యక్తం చేశారు. సంప్రదాయ వరి సాగుతో పోలిస్తే కూరగాయల సాగు ద్వారా అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని, ముఖ్యంగా క్యాప్సికం వంటి ఉద్యాన పంటలను శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయడం వల్ల మంచి దిగుబడితో పాటు మెరుగైన లాభాలు పొందవచ్చని రైతు తన అనుభవాన్ని వివరించారు. గత మూడు సంవత్సరాలుగా క్యాప్సికం సాగు ద్వారా మంచి ఫలితాలు సాధిస్తున్నానని, ఇతర రైతులు కూడా పంటల మార్పిడి విధానాన్ని అనుసరిస్తూ కూరగాయల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ గారు రైతుతో మాట్లాడి, ఉద్యాన పంటల సాగులో అనుసరిస్తున్న పద్ధతులు, పంటల యాజమాన్యం, దిగుబడి వివరాలను తెలుసుకున్నారు. సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించడం ద్వారా వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవచ్చని పేర్కొన్నారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకొని, ఆధునిక సాగు పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం సాధించాలని రైతులకు సూచించారు. రైతులు తమకున్న భూమి, నీటి వనరులు, మార్కెట్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించుకోవాలని, వ్యవసాయ మరియు ఉద్యాన శాఖల అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ ముందుకు సాగాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి శ్రీమతి జ్యోతి గారు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీ మోహన్ రెడ్డి గారు, ఉద్యాన శాఖ అధికారి సుమన్ గారు, ఉద్యాన విస్తరణ అధికారి బాపురెడ్డి గారు, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

యాసంగిలో వరి వద్దు - ఉద్యాన పంటలే ముద్దు : ఉద్యాన అధికారి జినుగు మరియన్న

లోకల్ గైడ్ అక్టోబర్ 31 : మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం మండలం (ఇంటికన్నె, నారాయణపురం, కల్వల తదితర గ్రామాలు) లో రైతులకు జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న ప్రభుత్వ రాయితీలు, మరియు ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించారు. కూరగాయ పందిరి - రాయితీలు - ఎకరానికి లక్ష రూపాయల రాయితీ ఎల్ నినో వర్షాభావ పరిస్థితుల్లో బోర్లు, బావుల క్రింద కూరగాయలు, ఆయిల్ పామ్, ఉద్యాన పంటలు, పసుపు,మల్బరీ, మునగ, పండ్లు, పూలు సాగు మేలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "మిషన్ వైవిధ్యం" కార్యక్రమం సఫలీకృతమవుతోందని అన్నారు. రైతులు స్వచ్ఛందంగా పంట మార్పిడి విధానాన్ని అవలంబిస్తూ, ఆయిల్ పామ్ మరియు ఉద్యాన పంటల సాగు వైపు ముందుకు వస్తున్నారు. రాబోయే యాసంగి సీజన్లో రైతులు వరిని తగ్గించి, ఆరుతడి మరియు ఉద్యాన పంటలు సాగు చేయడం శ్రేయస్కరమని అన్నారు. యాసంగి సీజన్లో వరి వేయవద్దు..ఉద్యాన(ఆరుతడి) పంటల సాగు ముద్దు.. విద్యుత్, నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి... బిందు సేద్య, ఎత్తు మడులుమొదలైనవి , మల్చింగ్ పద్ధతులు మేలని అన్నారు. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం, వి బి జి రామ్ జి - ఉపాధి పథకం కింద కింద కూరగాయ పందిళ్లకు రాయితీ. మహబూబాద్ జిల్లాలో మేలైన యాజమాన్య పద్ధతులైన ఎత్తుమడులు, మల్చింగ్, బిందు సేద్యం, ట్రెల్లిస్, కూరగాయ పందిరి సాగు మొదలైన పద్ధతులు పాటిస్తూ రైతాంగం కూరగాయలు సాగు చేస్తున్నారన్నారు. రైతులు చాగంటి వెంకటేశ్వర్లు, శీలం వెంకటేశ్వర్లు, గుగులోతు లాకు, మొదలైన రైతులు కూరగాయ పందిళ్ల ద్వారా దొండ,బీర, సొర, తెల్ల కాకర, కంచె కాకర, బోడ కాకర, తో పాటు టమోటా, వంగ, పచ్చి మిరప, కాప్సికం, దోస, బుడం కాయ, ఆకు కూరలు, పసుపు, వేరుశెనగ, మొదలైన పంటలను సాగు చేస్తున్నారు. 22 రకాల సేంద్రియ పసుపు ను సాగు చేస్తూ ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందుతున్నారని. కేసముద్రం కూరగాయల రైతులు బీర, బుడం కాయ, కాకర సాగు చేస్తూ ఎకరానికి లక్ష రూపాయలు పైగా ఆదాయం పొందుతున్నారన్నారు. ఈ క్షేత్ర సందర్శన లో ఉద్యాన విస్తరణ అధికారి బి.రమేష్, రైతులు చాగంటి. వెంకటేశ్వర్లు, శీలం వెంకటేశ్వర్లు, యశ్వంత్, గూగులోత్ లాకు, చంద్రు, సరోజినీ, తదితర రైతులు పాల్గొన్నారు.

ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలి : జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

నారాయణపేట అక్టోబర్ 31: ప్రజలకు పారదర్శ కంగా సేవలు అందించాలని జిల్లా ఎస్పి వినీత్ అన్నారు. నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శనివారం వార్షిక తనిఖీల్లో భాగంగా నారాయణపేట సబ్ డివిజ నల్ పోలీస్ కార్యాలయాన్ని తనిఖీ చేసి, కార్యాలయం లోని రికార్డులు, రిజిస్టర్లు, పెండింగ్ ఫైళ్లు, కేసుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు పూర్తి పారదర్శకత, క్రమశిక్షణ, జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ నేరాల నియంత్ర ణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి కేసులో నిష్పక్షపా తంగా, నాణ్యతతో దర్యా ప్తు చేపట్టి నేరస్తులకు శిక్ష పడేలా పక్కా ఆధారాలు సేకరించాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశిం చారు.ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును ప్రాధాన్యతతో చేపట్టి, నిర్ణీత 60 రోజుల గడువులోపు చార్జిషీట్లు దాఖలు చేయాలని సూచించారు. ఆస్తి నేరాల నియంత్రణ, దొంగతనాల ఛేదన, రాత్రి గస్తీ, పాత నేరస్తులపై నిఘా పెంచాల ని తెలిపారు.పోలీస్ స్టేషన్ల ను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ రికార్డుల నిర్వహణ, సిబ్బంది పని తీరు, కేసుల దర్యాప్తును పర్యవేక్షించాలని సూచించా రు, ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధి తులకు న్యాయం చేయాల ని సూచించారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం తో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధ నలను కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యం గా ప్రతి పోలీస్ అధికారి అంకితభావంతో, వృత్తి నైపుణ్యంతో పనిచేయాలని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ శివ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, మల్లేష్, బాలరాజు, స్టాఫ్ తది తరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 5 కే. రన్

నారాయణపేట అక్టోబర్ 31: భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శనివారం నారాయణపేటలో 5 కే రన్ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని అదనపు ఎస్పి రియాజ్ ఉల్ హక్ ప్రారంబించారు.నేటి యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని కోరారు.ఈ సందర్భంగా కాంట్రాక్టర్ రవి కుమార్ 1,2,3 మెడల్ అందజేశా రు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి రమణ, హారికా దేవి, మహేష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొన్న ఆదిలాబాద్ జిల్లా డిసిసి చైర్మన్ నరేష్ జాదవ్

అదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 31 : ఛలో ఢిల్లీ' కా ర్యక్రమంలో భాగంగా నేడు ఫ్లైట్ లో దేశ రాజధాని ఢిల్లీకి చేరుకున్న ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆ దివాసి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు శ్రీ విక్రాంత్ బూరియా గారిని మ ర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ గారితో పాటు ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి గారు, మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ గారు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంపై జాతీయ అధ్యక్షులతో సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా జిల్లాలోని గిరిజన, ఆదివాసి ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లే దిశగా చేపట్టాల్సిన భవిష్యత్తు కార్యాచరణపై ప్రత్యేకంగా చర్చలు జరిపారు. ఆదివాసీలు, గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి, వారి హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీసీపీ శేషాద్రిని రెడ్డి

ట్రాఫిక్ నియంత్రణ, సిబ్బంది పనితీరుపై అధికారులకు పలు సూచనలు

కూకట్‌పల్లి, అక్టోబర్ 31 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ-2 శేషాద్రిని రెడ్డి, వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, నిర్వహణ, స్టేషన్ రికార్డులు, అధికారుల పనితీరు, ట్రాఫిక్ విధుల అమలు, సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. విధుల నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ ఉల్లంఘనలను నియంత్రించడంతో పాటు రహదారులపై వాహనాల రాకపోకలు సాఫీగా సాగేలా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీసీపీ ట్రాఫిక్-2 వీరన్న, కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీ గిరిప్రసాద్, కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ తిమ్మప్పతో పాటు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి

స్వయంభు శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సన్నిధిలో 41 రోజులపాటు అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానం

ఖమ్మం : లోకల్ గైడ్ : స్వయంభు శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సన్నిధిలో అయ్యప్ప మాలధారణ స్వాముల కోసం 41 రోజులపాటు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని భక్తుల సహకారంతో ప్రారంభించారు . గత పదేళ్లుగా దేవస్థానం ఆధ్వర్యంలో మాలధారణ స్వాములకు ఎంతమంది వచ్చినా అన్నప్రసాదం అందిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ అల్లిక అంజయ్య తెలిపారు . ప్రతి శనివారం స్వాములు , భక్తులు కలిపి సుమారు 3 వేల మందికి అన్నప్రసాద వితరణ చేస్తున్నట్లు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లి కొండలరావు , కోశాధికారి పల్లపు సత్యం , గౌరవ అధ్యక్షులు బొల్లి కొమరయ్య , గౌరవ సలహాదారులు పల్లెబోయిన చంద్రయ్య , దండా జ్యోతి రెడ్డి , మేకల వీరన్న , ఉపాధ్యక్షులు అల్లిక వీరబాబు , బందు వెంకటేశ్వర్లు , గుగ్గులోత్ మణికంఠ , రాచకొండ వెంకటేశ్వర్లు , పురం తిరుపతయ్య , ఐతనబోయిన వెంకటేశ్వర్లు , భువనగిరి వీరయ్య , బానోతు మల్సూర్ నాయక్ , గుగులోతు విజయ , బానోతు సూర్యం , దాచేపల్లి సంతోష్ , సరికొండ వెంకటనారాయణ , వల్లోజు రాజు , భక్తులు రెడ్డి బోయిన శ్రీనివాసరావు , దాసరి ఉమామహేశ్వరరావు , కటకం చిన్న హనుమంతరావు , రేపాకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు .

కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే: బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి యాదగిరిగుట్ట అక్టోబర్ 31 (లోకల్ గైడ్): ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదగిరి గుట్ట పార్టీ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి , పథకం ద్వారా మంజూరైన చెక్కులను శనివారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ పేద కుటుంబం కూడా తమ ఆడబిడ్డల వివాహాలను భారంగా భావించకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకం ద్వారా అండగా నిలుస్తోందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

రాళ్లగుడుపల్లి సర్పంచ్ వర్త్య మహిపాల్ అక్రమాలకు పాల్పడుతున్నాడు

గ్రామస్తుల ఆరోపణ

మోమిన్‌పేట, అక్టోబర్ 30 : రాళ్లగుడుపల్లి గ్రామ సర్పంచ్ వర్త్య మహిపాల్ అరాచకాలు గ్రామంలో రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్నాయని రాళ్లగుడుపల్లి గ్రామస్తులు ఆరోపించారు. శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రామస్తులు, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ... ఒక రైతు పొలం పనులు చేసుకుంటుండగా అడ్డుకొని ఆయనపై దౌర్జన్యం చేసి, దాడికి పాల్పడ్డారని తెలిపారు. అంతేకాకుండా, అడ్డువచ్చిన గ్రామ పెద్దలైన ఆశిరెడ్డి, లక్ష్మయ్య, గోపాల్, మేఘావత్‌లపై పోలీస్ స్టేషన్‌లో అక్రమ కేసులు బనాయించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. గ్రామ పంచాయతీ చెత్త వాహనాన్ని తమ ఇంటి వద్దే ఉంచుకుంటూ, వాటర్ ట్యాంకర్లను సైతం తమ కుటుంబీకులకు, అనుచరులకు మరియు మామూళ్లు ఇచ్చిన వారికే అందుబాటులో ఉంచుతున్నారని మండిపడ్డారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు కూడా చేయడం లేదని, గ్రామసభ నిర్వహించకుండానే సంతకాలు సేకరించి వెళ్లిపోతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చౌహాన్ నర్సింహులు, వార్డు సభ్యులు అంజయ్య, గోపాల్, గ్రామ నాయకులు సర్దార్, ఆశిరెడ్డి, లక్ష్మయ్య, జగదీష్, లక్ష్మయ్య, ప్రతాప్, పాండు, రవికుమార్, బిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి పోలీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం...

రక్తదానం ప్రాణదానంతో సమానం...

ఎసిపి వి కిరణ్ కుమార్...

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బెల్లంపల్లి పోలీసుల ఆధ్వర్యంలో ఆర్యవైశ్య భవనంలో బెల్లంపల్లి వన్ టౌన్,రూరల్ సిఐలు శ్రీనివాసరావు,హనుక్ ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎసిపి వి కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతు రక్తదానం ప్రాణదానంతో సమానం అని,ఒక్క యూనిట్ రక్తం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. పోలీస్ అమరవీరులు దేశం కోసం ప్రాణాలు అర్పిస్తే,మనం రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడటం వారికి నిజమైన నివాళి అని,రక్తదానం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది అని,అంతేకాకుండా రక్త ప్రసరణ మెరుగవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఆరోగ్యవంతుడు 3నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు అని దీనివల్ల ఎలాంటి నష్టం ఉండదని,అత్యవసర సమయంలో రోడ్డు ప్రమాదాల్లో,ఆపరేషన్ల సమయంలో రక్తం కొరత తీర్చడానికి యువత ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా మొత్తం 90యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్,వన్ ఎస్ఐలు తిరుపతి,రామకృష్ణ,15వ వార్డు కౌన్సిలర్ చింతల వసంత,తలసేమియా సికిల్ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాస్,పోలీస్ సిబ్బంది చురుకుగా పాల్గొని రక్తదానం చేశారు.

నవంబర్ 3న నిర్మల్‌లో బీజేపీ మహా పాదయాత్ర..

ఉన్నతాధికారులతో ఏర్పాట్ల స్థల పరిశీలన

ఏర్పాట్లు వేగవంతం చేయాలి...

బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

అదిలాబాద్ లోకల్ 31 అక్టోబర్ లినిర్మల్: ఎస్ఐఆర్ పై కాంగ్రెస్, ఇండీ కూటమి చేస్తున్న దుష్ప్రచారానికి వ్యతిరేకంగా నవంబర్ 3న నిర్మల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా పాదయాత్రకు సంబంధించి ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ గారు హాజరుకానున్న నేపథ్యంలో, హెలిప్యాడ్ ఏర్పాట్ల కోసం బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పాదయాత్రకు సంబంధించిన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ఇతర సౌకర్యాలపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. కార్య క్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు అయ్యన్నగారి భూమయ్య, తక్కల రమణారెడ్డి, జమాల్, మార గంగారెడ్డి, సాదం అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, కరీపే విలాస్, కౌన్సిలర్లు గంజి రాజు, శ్రీరామోజీ నరేష్, జింక సురేందర్, సూరజ్ నాయక్, బీజేపీ నాయకులు కందుల హరీష్, భరత్, వెంకటేష్, ప్రమోద్, ఉదయ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు. దేశ ఐక్యత, జాతీయ సమగ్రతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులతో కలిసి ఘనంగా ఉన్ననివాళులర్పించారు.

అనంతరం కలెక్టర్ జాతీయ ఐక్యత ప్రతిజ్ఞను అధికారులతో చేయించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్.రాజేశ్వర్, డిఆర్ఓ స్రవంతి, ఏవో వర్ణ, జిల్లా అధికారులు మనోహర్, సునీత కుమారి, కలిం, రామరావు, కలెక్టరేట్ వివిధ విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది, న్యాయవాదులు, పాల్గొన్నారు.

జాతీయ ఐక్యత అవార్డులు ప్రదానం

విజయభాస్కర్ రెడ్డి, కర్రోళ్ల చంద్రయ్య, సయ్యద్ అబ్దుల్ ముతకబీర్‌లకు సత్కారం

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 31 (లోకల్ గైడ్ ప్రతినిధి) : దేశ సమగ్రత, ఐక్యత, శాంతి, సామరస్యాలను పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ బండ ప్రకాష్ పిలుపునిచ్చారు. వివిధ భాషలు, మతాలు, సంస్కృతులకు చెందిన ప్రజల మధ్య ఐక్యతను బలోపేతం చేయడమే జాతీయ ఐక్యత దినోత్సవ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ శాసనమండలి కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బండ ప్రకాష్ మాట్లాడుతూ, భారతదేశాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ ప్రత్యేకత అని, దేశ నిర్మాణంలో ఐక్యతకు ఎంతో ప్రాధాన్యత ఉందని అన్నారు.ప్రముఖ విద్యావేత్త, పర్యావరణవేత్త డాక్టర్ లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, జాతీయ ఐక్యత భావనను విద్యార్థి దశ నుంచే పెంపొందించాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులతో జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించాలని అన్నారు. దేశ తొలి ఉప ప్రధానమంత్రి, హోంమంత్రిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, నాయకత్వ లక్షణాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, స్వాతంత్ర్యం అనంతరం 560కి పైగా సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి జాతీయ సమగ్రతకు పునాది వేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని వివరించారు. దేశానికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా 1991లో భారత ప్రభుత్వంమరణానంతరం భారతరత్న పురస్కారాన్ని ప్రదానం చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక సేవ, విద్యా రంగాల్లో విశేష సేవలందిస్తున్న ముగ్గురికి లిజాతీయ ఐక్యత అవార్డు–-2026లి ప్రదానం చేశారు. భారత జాతీయ మానవ హక్కుల కమిటీ తెలంగాణ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్, సంఘ సేవకుడు మడిగాల విజయభాస్కర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, సంఘ సేవకుడు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, ప్రముఖ విద్యావేత్త, మౌంట్ మెర్సీ స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ అబ్దుల్ ముతకబీర్‌లను ముఖ్య అతిథి డాక్టర్ బండ ప్రకాష్ శాలువా, పూలమాల, జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో ఘనంగా సత్కరించి అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రముఖ న్యాయవాది, తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ కార్యదర్శి మహమ్మద్ అత్త షరీఫ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంబర్తి రవీంద్ర, కోఆర్డినేటర్లు మీగడ సప్న రాజేష్, హలో ఈసిస్ ధీచ్, జి. వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య తదితరులు పాల్గొన్నారు.

దర్యాప్తులో మరింత నాణ్యత ప్రమాణాలు పాటించాలి.

ప్రతి కేసులోనూ పకడ్బందీగా దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి.

సాక్ష్యాధారాల సేకరణ, చార్జిషీట్ దాఖలు, కోర్టు విచారణలో ఎలాంటి లోపాలు ఉండకూడదు.

పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం.

శిక్షణ కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 31 : నమోదైన ప్రతి కేసులో సమగ్రంగా, నాణ్యత ప్రమాణాలతో దర్యాప్తు చేపట్టి నేరస్తులకు చట్టప్రకారం శిక్షలు పడేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు. ఈరోజు పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరం నందు ఏర్పాటుచేసిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌లో నమోదయ్యే ప్రతి కేసును ప్రాధాన్యతతో తీసుకొని, నేరం జరిగిన తీరు, నిందితుల పాత్ర, సంబంధిత సాక్ష్యాధారాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ దర్యాప్తు కొనసాగించాలని తెలిపారు. నేరస్తులకు శిక్షలు పడినప్పుడే బాధితులకు సరైన న్యాయం జరగడంతో పాటు ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై మరింత నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. దర్యాప్తు ప్రారంభం నుంచి కేసు విచారణ పూర్తయ్యే వరకు ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం నమోదు చేయాలని, సంఘటనా స్థల పరిశీలన, సాక్షుల వాంగ్మూలాల సేకరణ, సాంకేతిక మరియు ఇతర ఆధారాల సేకరణలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కేసుకు సంబంధించిన ప్రతి ఆధారాన్ని చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా సేకరించి భద్రపరచాలని, నిందితుల పాత్రను నిర్ధారించే విధంగా పకడ్బందీ దర్యాప్తు చేపట్టాలని తెలిపారు. చార్జిషీట్ దాఖలు చేసే సమయంలో ఎలాంటి సాంకేతిక లేదా చట్టపరమైన లోపాలు లేకుండా పూర్తి వివరాలతో న్యాయస్థానానికి సమర్పించాలని, కోర్టు విచారణ సమయంలో సాక్షులు సక్రమంగా హాజరయ్యేలా సమన్వయం చేసుకోవాలని తెలిపారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. చిన్న చిన్న కేసులను సైతం నిర్లక్ష్యం చేయకుండా నేర స్వభావాన్ని బట్టి సమర్థవంతంగా దర్యాప్తు చేపట్టి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి, బాధితులకు అవసరమైన సహకారం అందిస్తూ, నిందితులకు చట్టప్రకారం కఠిన శిక్షలు పడేలా ఆధారాలతో కూడిన దర్యాప్తు పూర్తి చేయాలని సూచించారు. దర్యాప్తు నాణ్యతను మరింత మెరుగుపరచడం, పరిశోధనలో ఎదురయ్యే సమస్యలను అధిగమించడం, కోర్టు విచారణలో కేసులు నిలబడేలా పోలీస్ సిబ్బందికి అవసరమైన అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలోని డీఎస్పీలు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, పోలీస్ స్టేషన్ అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, పోలీస్ స్టేషన్ రైటర్లు, సహాయక రైటర్లకు నేరుగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దర్యాప్తు విధానాలు, కేసుల పరిశోధన, సాక్ష్యాధారాల ప్రాముఖ్యత, చార్జిషీట్ తయారీ, కోర్టు విచారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతరం నూతన విధానాలపై అవగాహన పెంచుకుంటూ, వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని, ప్రతి కేసులో నాణ్యతతో కూడిన దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, లీగల్ అడ్వైజర్ సురేందర్, పట్టణ సీఐలు బి. సునీల్ కుమార్, కె. నాగరాజు, రహీం పాషా, ప్రణయ్ కుమార్, ఎస్ఐ వి. విష్ణువర్ధన్, పోలీస్ అధికారులు, స్టేషన్ రైటర్లు, సహాయక రైటర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతుల పొలాలకు రక్షణ కరువు.. వాగులో ఇసుక దందా జోరు!

పగలు, రాత్రి తేడా లేకుండా ట్రాక్టర్లతో ఇసుక తరలింపు.. చెక్‌డ్యాం ధ్వంసం..

పట్టించుకోని అధికారులంటూ రైతు ఆవేదన

మిడ్జిల్ అక్టోబర్ 31(లోకల్ గైడ్): మండలంలోని వాడియాల గ్రామ పరిధిలో పోచమ్మ పంపు సమీపంలోని వాగు నుంచి పగలు, రాత్రి అనే తేడా లేకుండా యథేచ్ఛగా ఇసుక తరలిస్తున్నారని ఓ బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. తన పట్టా పొలం సమీపంలో జరుగుతున్న ఇసుక రవాణా కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, ఇప్పటికే తన పొలంలోని చెక్‌డ్యాం కొట్టుకుపోయిందని వాపోయారు. కళ్లముందే తన వ్యవసాయ భూమికి నష్టం జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని రైతు ఆరోపించారు. ఇసుక రవాణా విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, రెవెన్యూ అధికారులు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది సైతం స్పందించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇసుక ట్రాక్టర్లు నిరంతరం తిరుగుతున్నా వాటిని అడ్డుకునే వారే కరువయ్యారని ప్రశ్నించారు. ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల యజమానులకు కొందరు అధికారులతో సంబంధాలు ఉన్నాయనే అనుమానాలు ఉన్నాయని రైతు పేర్కొన్నారు. పోలీసుల కనుసన్నల్లోనే ఇసుక తరలింపు జరుగుతోందంటూ ఆరోపిస్తూ, ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించాల్సి ఉంది. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, సంబంధిత సీఐ వెంటనే స్పందించి పోచమ్మ పంపు సమీపంలో జరుగుతున్న ఇసుక రవాణాపై సమగ్ర విచారణ చేపట్టాలని రైతు కోరారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు తేలితే రవాణాను తక్షణమే నిలిపివేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా తన పట్టా పొలానికి జరిగిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, చెక్‌డ్యాం కొట్టుకుపోవడానికి గల కారణాలను గుర్తించి న్యాయం చేయాలని అధికారులను వేడుకున్నారు. మా భూములకు రక్షణ కల్పించండి.. మా కష్టానికి న్యాయం చేయండి.. ఇసుక రవాణాను అరికట్టి రైతులను ఆదుకోండి అంటూ బాధిత రైతు ఆవేదనతో విజ్ఞప్తి చేశారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం

దేశ సంపదను దోచి అదానీ అంబానీకి ముట్టజెప్పు తున్నా మోదీ జి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా

ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్యలి

లోకల్ గైడ్ న్యూస్ 31 కొందుర్గ్.. : కార్మిక హక్కులను కాలరాస్తూ బడా పెట్టుబడిదారులైన ఆదాన్ని అంబానీ బడ పారిశ్రామికవేతులకు ఉడియం చేస్తుంది కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బి కే ఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధులజంగయ్య ఆరోపించారు కొందుర్గ మండలం కేంద్రంతో నీ రామచంద్రపూర్ చౌరస్తాలో ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవానికి ముఖ్య తిధి గా విచ్చేసి జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ అట్టడుగు కార్మిక వర్గాలైన గ్రామపంచాయతీ కార్మికులు ఆశ వర్కర్అంగన్వాడీలు మధ్యాహ్న భోజన కార్మికులు తదితర రంగాలకు కనీస వేతనం లేదు పిఎఫ్ లేదు ఈఎస్ఐ లేదు ఇన్సూరెన్స్ సౌకర్యం లేదు వారితో వ్యక్తి చాకిరి చేయించుకుని అంగన్వాడీలు రిటైర్మెంట్ అయిన తర్వాత కనీస పెన్షన్ సౌకర్యాన్ని కూడా నోచుకోలేని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు 44 లేబర్ చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి అమలుపరుస్తుంది కేంద్ర ప్రభుత్వమన్నారు సంఘం పెట్టుకునే హక్కును కూడా లేకుండా చేసి ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రైవేటుపరం చేసి ఇదే అభివృద్ధి అని గొప్పలు చెప్పుకుంటున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అని దుయ్యబట్టారు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధంగా వలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా కార్మిక లోకానికి పిలుపునిచ్చారు రాజ్యాంగాన్ని రక్షించుకుందాం దేశాన్ని కాపాడుకుందాం హక్కులకై ఉద్యమిద్దమని నినదించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి భాగాల నరసింహ జిపి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు జి యాదయ్య ప్రధాన కార్యదర్శి పామిడి జంగయ్య కార్యనిర్వాహక కార్యదర్శి సి జంగయ్య కోశాధికారి ఎం శ్రీను నాయకులు గౌరవ అధ్యక్షులు

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక

38 ఏళ్ల నిష్కళంక వైద్య సేవలకు ఘన వీడ్కోలు

వైద్య రంగంలో సంధ్యారాణి సేవలు చిరస్మరణీయం

ఖమ్మం : లోకల్ గైడ్: ప్రభుత్వ వైద్య రంగంలో 38 ఏళ్ల పాటు అంకితభావంతో, నిష్కళంకంగా సేవలందించిన నర్సింగ్ సూపరింటెండెంట్ సంధ్యారాణి పదవీ విరమణ సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు . సాధారణ నర్సుగా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించి నర్సింగ్ సూపరింటెండెంట్ స్థాయికి ఎదిగిన ఆమె సేవలు ఆదర్శనీయమని వైద్యులు , అధికారులు కొనియాడారు . విధుల పట్ల అంకితభావం , క్రమశిక్షణ , బాధ్యతాయుతమైన పనితీరుతో 38 ఏళ్ల పాటు ఎలాంటి మచ్చ లేకుండా సేవలందించడం అభినందనీయమన్నారు . ఆమె సేవలు నేటి నర్సింగ్ సిబ్బందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు . ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో ఆమెతో కలిసి పనిచేసిన సహచరులు , అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై పూలమాలలు , శాలువాలతో ఘనంగా సన్మానించారు . తమ అనుబంధాన్ని , ఆమె అందించిన సహకారాన్ని గుర్తుచేసుకున్నారు . సంధ్యారాణి మాట్లాడుతూ 38 ఏళ్ల ఉద్యోగ జీవితంలో ఎదురైన అనుభవాలను పంచుకుంటూ, తన సేవలను గుర్తించి సత్కరించిన అధికారులు , సహచరులు , సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ ఎం. నరేందర్ , డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ బి. కిరణ్ , ఆర్థోపెడిక్ హెచ్ఓడీ ఎల్. కిరణ్ , పీడియాట్రిక్ హెచ్ఓడీ బి. బాబురావు , ఏ.డి. సంతోష్ , ఏ.ఓ. అవినాష్ , నందగిరి తదితరులు పాల్గొన్నారు .

మహా పాదయాత్రకు పకడ్బందీ బందోబస్తు.. పోలీసు అధికారులతో ఎమ్మెల్యే ఏలేటి సమీక్ష.

ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 31 : నవంబర్ 3న నిర్మల్‌లో బీజేపీ మహా పాదయాత్ర.. 50 వేల మందికి పైగా హాజరయ్యే అవకాశం. ఓటరు సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్, ఇండియా కూటమి చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు నిర్మల్ జిల్లా కేంద్రంలో నవంబర్ 3న బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా పాదయాత్రకు భారీగా ప్రజలు తరలిరానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కార్యక్రమానికి పశ్చిమ బెంగాల్ గెలుపు లో కీలక పాత్ర పోషించిన. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ హాజరుకానున్న నేపథ్యంలో బందోబస్తు, హెలిప్యాడ్, రూట్ మ్యాప్ తదితర అంశాలపై బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శనివారం పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల నుంచి 50 వేల మందికి పైగా పాదయాత్రలో పాల్గొనే అవకాశం ఉన్నందున జనసమీకరణకు అనుగుణంగా భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. ముఖ్య అతిథి రాక సందర్భంగా హెలిప్యాడ్ నుంచి కార్యక్రమ వేదిక వరకు రూట్ మ్యాప్, వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రతకు సంబంధించిన అంశాలపై చర్చించారు. పాదయాత్రకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. భారీ జనసందోహం నేపథ్యంలో పోలీసు శాఖ సమన్వయంతో అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుల అయ్యన్నగారి భూమయ్య, తక్కల రమణారెడ్డి, జమాల్, మార గంగారెడ్డి, సాదం అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, కరీపే విలాస్, కౌన్సిలర్లు గంజి రాజు, శ్రీరామోజీ నరేష్, జింక సురేందర్, సూరజ్ నాయక్, బీజేపీ నాయకులు కందుల హరీష్, భరత్, వెంకటేష్, ప్రమోద్, ఉదయ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసి అందజేసిన మాజీ డిసిసి అధ్యక్షురాలు సురేఖ.

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గాంధీనగర్ కు చెందిన మహిళ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.అనారోగ్యంతో బాధపడుతు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దేవి సంధ్య కు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 2లక్షల50వేల విలువైన ఎల్ఓసిని మంచిర్యాల జిల్లా డిసిసి మాజీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ శనివారం ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మంది పేదలకు సకాలంలో సరైన కార్పొరేట్ వైద్య సేవలు అందుతున్నాయని అన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకునే అర్హులైన వారికి త్వరితగతిన నిధులు మంజూరు అయ్యేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు.నియోజకవర్గంలో పేదవారికి కార్పొరేట్ వైద్యం సకాలంలో అందేలా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

ఆదిలాబాద్‌లో ఆలిండియా సర్వీసెస్ , సెంట్రల్ సివిల్ సర్వీసెస్ అధికారుల శిక్షణా పర్యటనకు ఏర్పాట్లు పూర్తి: కలెక్టర్ రాజర్షి షా

అదిలాబాద్ లోకల్ గాడు అక్టోబర్ 31 : జిల్లాలో ఆలిండియా సర్వీసెస్ , సెంట్రల్ సివిల్ సర్వీసెస్ ఆఫీసర్ ట్రైనీల క్షేత్రస్థాయి పరిశీలన, అధ్యయనానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఐటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 31 నుండి నవంబర్ 7 వరకు నిర్వహించనున్న స్పెషల్ ఫౌండేషన్ కోర్స్ -2026 లో భాగంగా జిల్లాకు విచ్చేసిన 18 మంది ఆలిండియా సర్వీసెస్ , సెంట్రల్ సివిల్ సర్వీసెస్ ట్రైనీ అధికారులతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆదిలాబాదు జిల్లాకు విచ్చేసిన సందర్భంగా అధికారులకు స్వాగతం పలికారు. ప్రత్యేక శిక్షణలో భాగంగా జిల్లాలోని అన్ని అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఒక్కో గ్రామానికి ఆరుగురు చొప్పున, మూడు బృందాలు నేరడిగొండ మండలం కుమారి, తలమడుగు మండలం సుంకిడి, తాంసి మండలం బండార్ నాగపూర్ గ్రామాలలో నవంబర్ 4 వరకు క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారని వెల్లడించారు. అనంతరం జిల్లా కేంద్రానికి చేరుకుని, నవంబర్ 5, 6 తేదీలలో ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 38వ వార్డు కైలాస్‌నగర్ లో పట్టణాభివృద్ధి కార్యక్రమాలను పరిశీలిస్తారని తెలిపారు. ఈ శిక్షణాలో జిల్లాలోని వాతావరణ పరిస్థితులు, నీటి సంరక్షణ పనులు, విద్యా, వైద్యం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై అధ్యయనం చేయనున్నారని వివరించారు. సూచించారు. అధికారుల పర్యటనను విజయవంతం చేయడానికి ఆయా శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డిఆర్డీఓ రవీందర్, ఏంసిఆర్హెచ్ఆర్డి పర్యవేక్షకులు రాజలింగు, ఆయా మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓలు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సుదీర్ఘకాలం పోలీసు శాఖకు సేవలందించి పదవీ విరమణ పొందిన ముగ్గురు సిబ్బంది

పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి

పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ బి సజన్ లాల్, హెడ్ కానిస్టేబుళ్లు జాదవ్ దత్తు, జి సుభాష్.

42 సంవత్సరంల పాటు సేవలందించి పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ జాదవ్ దత్తు

ముగ్గురు పోలీసు సిబ్బందిని కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా సత్కరించి, బహుమతులు అందజేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 31 : సుదీర్ఘకాలం పాటు పోలీసు వ్యవస్థకు విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఘనంగా సత్కరించి అభినందించారు. శనివారం పోలీస్ ముఖ్య కార్యాలయం నందు కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాలు, పూలమాలలతో సత్కరించి బహుమతులు అందజేశారు. పోలీసు శాఖలో విధులు నిర్వర్తించిన సమయంలో వారు అందించిన సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, వ్యాయామం చేస్తూ కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.

పదవీ విరమణ పొందిన సిబ్బంది వివరాలు:

1. బి. సజన్ లాల్, ఏఎస్ఐ, పీసీఆర్.

1990 సంవత్సరంలో పోలీసు వ్యవస్థలోకి కానిస్టేబుల్‌గా అడుగుపెట్టి, అంచెలంచెలుగా ఎదుగుతూ 2017 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్‌గా, 2026 సంవత్సరంలో ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు. తన సర్వీసులో దాదాపు 30 సంవత్సరాల పాటు పోలీస్ స్టేషన్లలో రైటర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ, స్టేషన్‌కు సంబంధించిన కీలకమైన పరిపాలనా విధులను సమర్థవంతంగా నిర్వహించారు. విధుల పట్ల అంకితభావం, క్రమశిక్షణతో పనిచేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన కఠిన సేవా పతకాన్ని అందజేసి గౌరవించింది. ప్రస్తుతం పీసీఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందారు.

2. జాదవ్ దత్తు, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్, ఏఆర్ హెడ్ క్వార్టర్స్.

1984 సంవత్సరంలో తెలంగాణ స్పెషల్ పోలీస్ కానిస్టేబుల్‌గా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టారు. అనంతరం ఐఎస్‌డబ్ల్యూ, ఎక్సైజ్, గ్రేహౌండ్స్ బలగాల్లో చురుకుగా విధులు నిర్వహించారు. ఆ తర్వాత ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసు బలగానికి బదిలీ అయ్యారు. 2012 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. తన సర్వీసులో ఎక్కువకాలం అధికారులకు, ప్రజాప్రతినిధులకు పర్సనల్ సెక్యూరిటీ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూ అంకితభావంతో సేవలందించి పదవీ విరమణ పొందారు.

3. జి. సుభాష్, హెడ్ కానిస్టేబుల్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్.

1989 సంవత్సరంలో కానిస్టేబుల్‌గా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి, 2016 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తూ, అధికారులకు సహకరిస్తూ తన బాధ్యతలను చురుకుగా నిర్వర్తించారు. సుదీర్ఘకాలం పాటు పోలీసు శాఖకు సేవలందించి ఈరోజు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ముగ్గురు సిబ్బంది పోలీసు శాఖకు అందించిన సేవలను ప్రత్యేకంగా అభినందిస్తూ, వారి పదవీ విరమణ జీవితం ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిసి కొండరాజు, రిజర్వు ఇన్స్పెక్టర్ డి వెంకటి, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, సభ్యులు వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 1 రైతు గర్జన సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న మాజీమంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 31 : కేటీఆర్ పాల్గొనే రైతు గర్జన సభా ఏర్పాట్ల సభ ప్రాంగణాన్ని పరిశీలించిన మాజీ మంత్రి జోగు రామన్న బాల్క సుమన్ రైతు గర్జనతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గట్టి హెచ్చరికలు! నవంబర్ 1న ఆదిలాబాద్ డైట్ మైదానంలో భారీ బహిరంగ సభ సభకు కేటీఆర్ హాజరు.. ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ ఎంపీ బాల్క సుమన్ ఆదిలాబాద్: రైతు సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గట్టి హెచ్చరికలు పంపేలా నవంబర్ 1న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ మైదానంలో నిర్వహించనున్న రైతు గర్జన సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి జోగు రామన్న పిలుపునిచ్చారు. శనివారం డైట్ మైదానంలో మాజీ ఎంపీ బాల్క సుమన్‌తో కలిసి రైతు గర్జన సభా ప్రాంగణ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చే నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ.. రైతును కేవలం ఓటు వేసే వ్యక్తిగా కాకుండా దేశానికి అన్నం పెట్టే అన్నదాతగా గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నవంబర్ 1న సాయంత్రం 5 గంటలకు జరిగే రైతు గర్జన సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతారని వెల్లడించారు. ఈ సభకు గ్రామాలు, పట్టణాల నుంచి రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, రైతుల సమస్యలకు గ్రామాలు, పట్టణాల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుండటం సంతోషకరమన్నారు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు అండగా నిలిచేలా అమలు చేసిన రైతు సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని గుర్తు చేశారు. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో రైతులకు భరోసా కల్పించామని పేర్కొన్నారు. కేవలం రెండు నెలల ఎల్‌నినో ప్రభావాన్ని సాకుగా చూపుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను కరువు రాష్ట్రంగా మార్చే పరిస్థితి తీసుకురావడం సిగ్గుచేటని విమర్శించారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలతో పాటు రైతు సంక్షేమాన్ని విస్మరించలేదని అన్నారు. అలాంటిది ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎల్‌నినో ప్రభావాన్ని సాకుగా చూపుతూ రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. రానున్న రోజుల్లో రైతులు మళ్లీ కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి రావాలని ఆశిస్తున్నారని తెలిపారు. రైతుల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న రోజుల్లో రైతు కుటుంబాల నుంచే గట్టి గుణపాఠం ఎదుర్కోవాల్సి వస్తుందని జోగు రామన్న హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డి, యాసం నర్సింగరావు, జోగు మహేందర్, కేమా శ్రీకాంత్, మార్శెట్టి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రత్యేక వాట్సాప్ గ్రీవెన్స్ సెల్

అందిన ఫిర్యాదులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 31 : ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రీవెన్స్ సెల్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. ప్రజలు తమ సమస్యలు, ప్రభుత్వ సేవల అందజేతలో జాప్యం, ఇతర ఫిర్యాదులను 9492341947 వాట్సాప్ నంబర్‌కు పంపవచ్చని తెలిపారు. ఈ నంబర్ ద్వారా అందిన ఫిర్యాదులు, వాటి పరిష్కార పురోగతిపై శనివారం కలెక్టరేట్ క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కలెక్ట ర్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖల అధికారులు ప్రాధాన్యతతో స్వీకరించి, వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. ఫిర్యాదులను కేవలం స్వీకరించడానికే పరిమితం కాకుండా, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టి, పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే ఇబ్బందులు లేకుండా, సులభమైన విధానంలో తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు వాట్సాప్ గ్రీవెన్స్ సెల్ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజల నుంచి అందిన అర్జీలపై నిర్లక్ష్యం వహించకుండా, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ బాధితులకు వేగంగా, పారదర్శకంగా పరిష్కారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఉట్నూర్ సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి స్రవంతి, ఫిర్యాదుల విభాగం పర్యవేక్షకురాలు నలంద ప్రియా, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ 2026-27 ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష

లోకల్ గైడ్(31అక్టోబర్ కామారెడ్డి టౌన్) : కామారెడ్డి జిల్లా కలెక్టర్ గారు ఖరీఫ్ 2026-27 ధాన్యం కొనుగోళ్ల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం శుభ్రపరిచే యంత్రాలు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, కొనుగోలు కేంద్రాలకు గోదాములు మరియు రైస్ మిల్లుల ట్యాగింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ధాన్యాన్ని కనీస మద్దతు ధర కంటే తక్కువకు విక్రయించే పరిస్థితి రాకుండా చూడాలని, కొనుగోళ్లను పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం --

మండల అధ్యక్షులు గౌడ్

మిడ్జిల్ అక్టోబర్ 31(లోకల్ గైడ్): భారతదేశ మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా శనివారం అంబేద్కర్ చౌరస్తాలో ఆమె చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్, సర్పంచ్ ఎడ్ల శంకర్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొహమ్మద్ గౌస్ మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ దేశ ఐక్యత, సమగ్రత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకురాలని కొనియాడారు. ధైర్యసాహసాలు, దృఢ సంకల్పం, ప్రజాసేవ పట్ల నిబద్ధతతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. బ్యాంకుల జాతీయాకరణ, పేదరిక నిర్మూలన వంటి కీలక నిర్ణయాలతో దేశ అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారని తెలిపారు.మహిళలు నాయకత్వ బాధ్యతలు చేపట్టి దేశాన్ని ముందుండి నడిపించగలరని నిరూపించిన స్ఫూర్తిప్రదాత ఇందిరాగాంధీ అని, దేశం కోసం ఆమె చేసిన సేవలు, త్యాగాలు భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవకు అంకితమవడమే మనం ఆమెకు అందించే నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి నరేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శివప్రసాద్ ,సర్పంచులు మల్లికార్జున్ రెడ్డి, ధర్మానాయక్, రాజు నాయక్, నాయకులు సాయిలు ఆజాం ఉస్మాన్ ఎండి జహీర్ కోట్ల పర్వతాలు శంకర్ నాయక్ చంద్రమౌళి గోదా కృష్ణ యాదవ్ ఏదుల శివ పసుల శివ రమేష్ రాములు కృష్ణ మధు నాయక్ లతోపాటు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రవీణ్..

బెల్లంపల్లి (లోకల్ గైడ్) :, బెల్లంపల్లి నియోజకవర్గ నాయకులు రేణికుంట్ల ప్రవీణ్ మాజి మంత్రి కెటిఆర్ ను హైదరాబాదులోని ఆయన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా నియోజకవర్గంలో బిఆర్ఎస్ కు ఉన్న పట్టు,ప్రజలలో ఉన్న సానుభూతి తదితర అంశాలపై చర్చించినట్లు సమాచారం.రాబోయే ఎన్నికలలో పకడ్బందీ వ్యూహంతో బిఆర్ఎస్ ను ముందుకు నడిపించాలని సూచించినట్లు తెలిపారు.ఆయన వెంట బెల్లంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ లు కాంపల్లి రాజం,రాజ్ కుమార్,పెద్దనపల్లి సర్పంచ్ కల్వల శరత్ కుమార్ తదితరులు ఉన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకమల్ల రాంరెడ్డి

బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా మున్సిపల్ కో-కన్వీనర్‌గా ఎం. మనోహర్ ప్రసాద్ నియామకం

పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: మనోహర్ ప్రసాద్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 31 (లోకల్ గైడ్ ప్రతినిధి) : భారతీయ జనతా పార్టీ (బీజేపీ) హైదరాబాద్ సెంట్రల్ జిల్లా మున్సిపల్ కో-కన్వీనర్‌గా ఎం. మనోహర్ ప్రసాద్ నియమితులయ్యారు. పార్టీ నాయకత్వం తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ రాష్ట్ర నాయకులు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు దీపక్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్‌లకు మనోహర్ ప్రసాద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ హైదరాబాద్ సెంట్రల్ జిల్లాలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. మున్సిపల్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు పార్టీ కార్యక్రమాల్లో కార్యకర్తలను భాగస్వాములను చేస్తానన్నారు.పార్టీ తనకు అప్పగించిన బాధ్యతను పదవిగా కాకుండా ప్రజలకు సేవ చేసే అవకాశంగా భావిస్తున్నానని, పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో అందరినీ కలుపుకొని ముందుకు సాగుతూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఎం. మనోహర్ ప్రసాద్ స్పష్టం చేశారు.

సింగరేణి కార్మికుడి ఆత్మహత్యాయత్నం వెనుక యాజమాన్య నిర్లక్ష్యం...

గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల వైఫల్యం...

బెల్లంపల్లి (లోకల్ గైడ్) : కార్మికుల నుండి చందాలు వసూలు చేసే ధ్యాస గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలకు కార్మికుల సమస్యలపై ఎందుకు లేదని విప్లవ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ప్రశ్నించారు.శనివారం వారు మాట్లాడుతు అర్ జి వన్ పరిధిలోని జీడీకే11ఇంక్లైన్ లో జనరల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న బుచ్చి బాబు అనే ఉద్యోగి తన మేనేజర్ ఎదుటే ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకునేందుకు యత్నించిన ఘటన సింగరేణి వ్యాప్తంగా కలకలం రేపిందని,అందుకు కారణమైన అధికారులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బుచ్చిబాబు చాలా కాలంగా సెలవులో ఉన్నారు.కోలుకున్న తర్వాత తిరిగి విధుల్లోకి తీసుకోవాలని యాజమాన్యాన్ని కోరినా అధికారులు నిరాకరించారని సమాచారం.దీంతో మనస్తాపానికి గురైన ఆయన నిర్ణయం తీసుకున్నారని అన్నారు.సకాలంలో తోటి కార్మికులు అడ్డుకోవడంతో స్వల్ప గాయాలతో ఆయన బయటపడ్డారని,ప్రస్తుతం సింగరేణి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు.ఈ ఘటనకు ప్రధాన కారణం కార్మికులకు అండగా ఉండాల్సిన ప్రాతినిధ్య,గుర్తింపు సంఘమే బాధ్యత వహించాలని డిమాండ్ చేసారు.ప్రమాదంలో గాయపడి,ఉపాధి కోల్పోయే పరిస్థితిలో ఉన్న కార్మికుడికి గుర్తింపు సంఘం నాయకులు అండగా నిలవలేదని,యాజమాన్యంతో మాట్లాడి,సర్వీస్ పునరుద్ధరణకు కృషి చేయాల్సిన బాధ్యతను విస్మరించారని ఆరోపించారు.కార్మికుల హక్కుల కోసం పోరాడాల్సిన సంఘం,యాజమాన్యానికి వత్తాసు పలుకుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయని,ఒక కార్మికుడు ప్రాణం తీసుకునేంతగా మనోవేదనకు గురయ్యాడంటే,వ్యవస్థలో లోపం ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతోందని,గుర్తింపు సంఘం తమ వైఫల్యాన్ని ఒప్పుకుని,బాధిత కార్మికుడికి న్యాయం జరిగేలా చూడాలని,భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో నాయకులు టి మణి రామ్ సింగ్,అంబాల మహేందర్,పోచమల్లు,గజ్జ దుర్గయ్య,మధునయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : ప్రజల సంక్షేమం,అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో కొనసాగుతున్న క్రిటికల్ కేర్ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి,23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.వైద్య రంగాన్ని బలోపేతం చేస్తు ప్రజలకు వేగవంతమైన,మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ని దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా

పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ అక్షాంష్ యాదవ్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి యాదగిరిగుట్ట అక్టోబర్ 31 (లోకల్ గైడ్): యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుక`న్న గవర్నర్ కు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా గవర్నర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని వేద పాఠశాలను సందర్శించి, అక్కడ నిర్వహించిన 26వ వేద విద్వన్మహాసభల్లో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భోజనం స్వీకరించి తిరుగు ప్రయాణమయ్యారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ శ్రీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ప్రోటోకాల్ నిబంధనలకు అనుగుణంగా పర్యటన ప్రారంభం నుంచి ముగిసే వరకు పటిష్టమైన పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు అధికారులు, సిబ్బందికి తగిన సూచనలు చేస్తూ బందోబస్తు నిర్వహించారు. పర్యటనలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు , ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీ ఎం. హనుమంతరావు , జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఐఏఎస్ , ఆలయ ఈఓ శ్రీ భవానీ శంకర్ అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ, వినోద్ కుమార్ డీఎస్పీలు శ్రీనివాస్ నాయుడు,సురేష్,ప్రసాద్ , సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తోర్మామిడిలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలి.

- యువత భవిష్యత్తుకు బంగారు బాట వేయాలి.
- పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అందని గ్రంథాలయ సౌకర్యం.
- ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపాలని యువత విజ్ఞప్తి.

లోకల్ గైడ్/బంట్వారం: మండలంలోని తోర్మామిడి గ్రామంలో ప్రభుత్వ గ్రంథాలయం ఏర్పాటు చేయాలని గ్రామ యువత కోరుతోంది. గ్రామంలో సుమారు 500 మందికి పైగా విద్యార్థులు, యువత ఉన్నప్పటికీ ప్రశాంత వాతావరణంలో చదువుకునేందుకు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు గ్రంథాలయ సౌకర్యం లేకపోవడం ఇబ్బందికరంగా మారింది. ఉన్నత విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న గ్రామీణ విద్యార్థులకు గ్రంథాలయం ఎంతో అవసరమని యువత పేర్కొంటోంది.

పేద విద్యార్థులకు ఎంతో మేలు.

ఖరీదైన పుస్తకాలు కొనలేని పేద, మధ్యతరగతి విద్యార్థులకు గ్రంథాలయం అందుబాటులో ఉంటే ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడుతున్నారు. పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు, రోజువారీ దినపత్రికలు, మ్యాగజైన్లతో పాటు కంప్యూటర్, ఇంటర్నెట్ సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి.

గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయడం ద్వారా యువతలో చదువుపై ఆసక్తి పెరగడంతో పాటు భవిష్యత్తులో ఉన్నతస్థాయి ఉద్యోగాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో విద్యకు ప్రాధాన్యం ఇస్తూ ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తోర్మామిడిలో ప్రభుత్వ గ్రంథాలయం ఏర్పాటు చేయాలని గ్రామ యువత విజ్ఞప్తి చేస్తోంది.

ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలి

గడువులోగా భూముల రీ సర్వే పూర్తి చేసేలా ప్రణాళికలు అమలు చేయాలి:

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 31 : ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఇసుక అక్రమ రవాణాపై చర్యలు, భూముల రీ సర్వే, ఇతర రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో అరికట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జరిమానాలు విధించి, వాహనాలు జప్తు చేయాలన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకూడన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు నిర్మాణాలకు కేవలం టిజిఎండిసి లేదా మన ఇసుక వాహనం యాప్ ద్వారా మాత్రమే ఇసుక పొందాలని తెలిపారు. భూముల రీ సర్వే వివరాలను మండలాల వారీగా సమీక్షించారు. జిల్లాలో 19 మండలాలకు 21 సర్వే పరికరాలు (రోవర్లు) ఉన్నాయని, స్పష్టమైన ప్రణాళికలతో గడువులోగా రీ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జిల్లాకు మరిన్ని సర్వే యంత్రాలు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. ప్రతి సర్వే సిబ్బందికి టోపీ, తాగునీరు, ఓఆర్ఎస్ పొట్లాలతో కూడిన కిట్ లను అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట మాధవ రావు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో దేవీదాస్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

50శాతం పెన్షన్ పెంపుదల కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం...

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : గత 28సంవత్సరాల నుండి పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్ కరువు భత్యంతో కూడిన 50శాతం బొగ్గు పెన్షన్ కనీస పెన్షన్15వేలు పెంచాలనే ప్రధాన డిమాండ్ తో కేంద్ర ప్రభుత్వం,కోల్ ఇండియా యజామాన్యంపై ఒత్తిడి తీసుకురావడానికి కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు.మంచిర్యాల జిల్లాలోని కాసిపేట మండల ముత్యంపల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతు జనవరిలో న్యూ ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడి,అదేవిధంగా జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.సిపిఆర్ఎంఎస్ హెల్త్ కార్డ్ కు సంబంధించి 8లక్షలకు బదులు 25లక్షల వరకు పెంచాలని,2017నుండే పెరిగిన గ్రాట్యుటీ 20లక్షలు విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాలని,సొంత గృహాలు లేని విశ్రాంత ఉద్యోగులకు 250గజాల స్థలాన్ని కేటాయించి,ఇల్లు కట్టుకోవడానికి వడ్డీ లేని రుణాలను మంజూరు చేసి,ఏరియా హాస్పిటల్ లలో విశ్రాంత ఉద్యోగులకు ఉచితంగా వైద్యం అందించాలని,గోల్డ్ అండ్ షేక్ హ్యాండ్ ఉద్యోగులకు కూడా మందులు ఇవ్వాలనే డిమాండ్ల పరిష్కారం కోసం సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ఐక్య పోరాటాలకు సిద్ధంగా ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య,గౌరవ అధ్యక్షులు రాళ్లబండి రాజన్న,ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య,గౌరవ సలహాదారుడు ఎం అంజన్న,కాసిపేట మండల నాయకులు మేడి చంద్రయ్య,చిందం బాపు,దాగం రాజలింగు,కుర్మ భీమయ్య , అనపర్తి రాజలింగు,ఎగిరే రాగం తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేయడంలో యువత ముందుండాలి...

ఏసిపి కిరణ్ కుమార్..

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలలో ఉండే వారికోసం అదేవధంగా తల సేమియా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు రక్తదానం చేయడానికి నేటి యువత ఎల్లప్పుడూ రక్తదానం చేయడానికి అందుబాటులో ఉండాలని బెల్లంపల్లి ఏసిపి వి కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు.శనివారం బెల్లంపల్లి పట్టణంలోని ఆర్యవైశ్య భవన్లో పోలీస్ అమరవీరుల దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా హాజరైన15వ వార్డు కౌన్సిలర్ తనయుడు చింతల రాణా ప్రతాప్,పలువురు యువకులను ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతు ఒక వ్యక్తి రక్తదానం చేయడం వల్ల మరో ముగ్గురికి ప్రాణదానం చేయవచ్చు అనే నినాదంతో ప్రతి ఒక్కరు రక్తదానానికి సిద్ధంగా అందుబాటులో ఉండాలని కోరారు.ముఖ్యంగా నేటి సమాజంలో సికిల్ సెల్ తల సేమియా వ్యాధులతో అనేకమంది చిన్నారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అలాంటి వారి కోసం రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పోలీస్ అమరవీరుల సమస్యల సందర్భంగా రక్తదాన శిబిరాలతో పాటు అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐలు కె శ్రీనివాసరావు,సిహెచ్ హనూక్,ఎస్ఐలు ప్రశాంత్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం ప్రసవం కోసం వెళ్ళిన మృతి.. .

వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ప్రసవ అవస్థలో మహిళా మృతి..

ప్రభుత్వ ఆసుపత్రిలో అసలు ఏంజరుగుతుందో,పేదలకు వైద్య సేవలు ఆమెడ దూరములో ఉన్నాయా....

ఎమ్మార్పీఎస్ కొందుర్గ్ మండల సీనియర్ నాయకులు ఆనేగాళ్ళ ఆనంద్ మాదిగ



లోకల్ గైడ్ న్యూస్ 31 కొందుర్గ్... : రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల తీవ్ర అలసత్వం కారణంగా నిండు గర్భిణి మృతి ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తోంది కొందుర్గ్ మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన మల్లని రమేష్ కుమార్, రాధా దంపతులు ప్రసవం కోసం షాద్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కువెళ్లగా వైద్యులు ,వెంటనే వైద్య సేవలు చేయటంలో తీవ్ర జాప్యం వహించారు,బాధితురాలి భర్త రమేష్ కుమార్ తెలిపిన సమాచారం ప్రకారం.. తొలుత వారు శుక్రవారం ఉదయం 9 గంటలకు కొందుర్గ్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లగా వారు షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. 30 వ తారీకు ఉదయం 11 గంటలకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ షాద్ నగర్ కు కూడా వెళ్లారు అక్కడికి వెళ్లిన తర్వాత వైద్య సిబ్బంది సకాలంలోస్పందించలేదని,సరైన వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించారని, సాయంత్రం 6 గంటలకు పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ పెద్ద ఆసుపత్రికి వెళ్లమని చెప్పారు అక్కడి నుండి హైదరాబాద్ లోని పెట్ల బురుజు ప్రసూతి ఆసుపత్రికి వెళ్లగా వైద్యులు ఆమెను పరీక్షించి మార్గ మధ్య లోనే తల్లి బిడ్డ ఇద్దరు మృతి చెందారని ధ్రువీకరించారు.. భర్త తెలిపారు,

అసలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదల ప్రాణాలకు భరోసా లేదా?

ప్రభుత్వ ఆసుపత్రులను నమ్ముకుని వచ్చే పేద ప్రజలకు అత్యవసర సమయాల్లో సకాలంలో వైద్యం అందకపోతే వారి ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుంది ఒక నిండు ప్రాణం, పుట్టబోయే బిడ్డ ప్రాణం కోల్పోవడం వెనుక ఏం జరిగింది? ఎవరి నిర్లక్ష్యం ఉంది? అనే ప్రశ్నలకు సమాధానం రావాల్సిన అవసరం ఎంతో ఉంది..

మా డిమాండ్లు:

1. ఈ ఘటనపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలి. 2. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న వైద్య సిబ్బంది పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. 3. బాధిత కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు తగిన ఆర్థిక సహాయం అందించాలి. 4. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీ మహిళలకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. 5. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వైద్య వ్యవస్థలో అవసరమైన మార్పులు తీసుకురావాలి.ఒక పేద కుటుంబానికి జరిగిన ఈ తీరని నష్టంపై ప్రజా సంఘాలు, దళిత సంఘాలు,ప్రజాస్వామిక సంఘాలు స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలవాలని కోరుతున్నాం.పేదవాడి ప్రాణం కూడా విలువైనదే. ప్రభుత్వ వైద్యం పేదలకు భరోసా కల్పించాలి. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నారు .

బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొందుర్గులో పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశం..

అర్హత కలిగి ప్రతి పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి..

చివరి గడువు నవంబర్ 06 తో ముగుస్తోంది.. మన హక్కుల పరిరక్షణకు ఓటు విలువైనది

లోకల్ గైడ్ న్యూస్ 31 కొందుర్గ్ : మండల కేంద్రంలోనిర జీఎం పటేల్ మినీ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ,మహబూబ్నగర్, హైదరాబాద్, పట్టబద్రుల యం ఎల్ సి ఎన్నికల సందర్భంగా షాద్ నగర్ నియోజక వర్గ పార్టి ఇంచార్జి మాజి శాసన సభ్యులు అంజయ్య యాదవ్ ఆదేశాల మేరకు కొందుర్గు మండల అన్ని గ్రామాల పట్ట బద్రులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.సమావేశం లో మండల నాయకులు అందరూ మాట్లాడుతూ అన్ని గ్రామాలలో 2023 అక్టోబర్ 31 కంటే ముందు డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులను గుర్తించి ఓటు హక్కును పూర్తి చేయాలి అని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, నిరుద్యోగులను నిర్లక్ష్యం చేసినందుకు, పట్టభద్రులు అయిన ప్రతి ఒక్కరు కూడా బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని, ప్రతి కార్యకర్త ప్రతి ఇంటింటికి వెళ్లి కొత్త ఓటర్లు గా నమో చేయాలని పేర్కొనడం జరిగింది....పాల్గొన్న బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలుగంటి శ్రీధర్ రెడ్డి, మాజి వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, మాజి జెడ్పీటీసీ తనయుడు ఎదిర రామకృష్ణ, దర్గా రామ చంద్రయ్య, రెడ్డి నర్సింలు, రాజ రామేశ్వర రెడ్డి, బంధు లాల్ వెంకట రెడ్డి,గండేటి విజయకుమార్, కుమ్మరి బాలరాజ్,గుడిసె సచిన్, గుర్ల గణేష్,కొందుర్గ్ సర్పంచ్ పోమాల ప్రభాకర్, ఉప సర్పంచ్ జ.చంద్రశేఖర్, మాజి సర్పంచ్ లు కుమ్మరి బాలరాజ్, గొల్ల శేఖర్, గోపాల్ నాయక్, బెగరి నర్సింలు, జనార్ధన్ గౌడ్,వార్డు సభ్యులు వసూరి,ముత్యాలు, సంజీవ్, శ్రీకాంత్, నవీన్, లింగం, జంగయ్య, గంట్ల రాజు, బే గర ప్రవీణ్ ,మచ్చేందర్ గౌడ్,నర్సింలు గౌడ్, బుగ్గ రాములు,పి శ్రీనివాస్, మురళీధర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, కోట కృష్ణ, మాన్యా కుమార్, అద్వకేట్ మల్లేష్, కృష్ణ, వెంకటయ్య,వెంకటేష్, డబ్బు సీను,ఎ. యాదయ్య, తదితరులు ఉన్నారు...

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\